

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 240 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, డిసెంబర్, 2, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## 'మహా' సీఎం ఎవరో..?

### తేల్చని బీజేపీ అధిష్టానం..?



- ఫడ్నవీస్ సీఎం అవుతారా..?
- లేక మరొకరిని తీసుకువచ్చి
- సీఎం కుర్చీపై కూర్చోపెడతారా..?
- నెలకొన్న ఉత్కంఠ..!
- వారం రోజుల సుదీర్ఘ నిరీక్షణ..?
- 5న ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు
- హాజరు కానున్న ప్రధాని మోడీ
- అలకపాన్పుపై శిండే..?
- కీలక ప్రకటనతో
  సవాలా.. లేక రాజీనా..?



ముంబయి: మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి చిక్కుముడులు వీడటం లేదు. ఇటీవల అమిత్ షా ఢిల్లీలో మహాయుతి నేతలతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మహారాష్ట్రలో మహాయుతి నేతల సమావేశం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. మరోవైపు, కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై ప్రతిపక్షాలు నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే అసంతృప్తితో ఉన్నట్టు శివసేన చీలకవర్గీయులు అంటున్నారు. ఢిల్లీ నుంచి వచ్చాక ఆయన సొంతూరుకు వెళ్లిపోయారు. దీంతో సీఎం ఎంపిక, శాఖల కేటాయింపుల విషయంలో కూటమి నిర్ణయంతో ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు తెలిసింది. మోడీ, అమిత్‌షా చెప్పినట్టు వింటానన్న శిండే అనారోగ్య సమస్యలతో ఊరికి వెళ్లినట్టు మరోపక్క ప్రచారం జరుగుతోంది. అక్కడి వైద్యబృందాలను పంపినట్టు కథనాలూ వస్తున్నాయి. తన భవిష్యత్తు కార్యాచరణపై శిండే కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## కుంభమేళకు సిద్ధమవుతున్న అలహాబాద్





లక్నో: కుం భమేళా అనేది భారతీయ సంస్కృతికి సంబంధించిన ఒక ప్రధాన మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమం. ఇది ప్రతి 12 సంవత్సరాల కు ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిర్వహించబడు తుంది. ఇది ప్రత్యేకంగా నాలుగు ప్రధాన ప్రదేశాలలో ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్), హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో నిర్వహించబడుతుంది. ఈ కుంభ మేళా సమయంలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. హిందూ మత పర మైన దృక్కోణంలో కుంభమేళా చాలా ముఖ్యమైనది.

## సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో... రైతు భరోసా..!



- జనవరిలో తెలంగాణ రైతులకు రైతుభరోసా నిధులు..! : సీఎం రేవంత్
- రైతు భరోసా పథకాన్ని కొనసాగించాలని నిర్ణయం..?
- మారీచుడు వచ్చి అడ్డుకున్నా రైతు భరోసా ఆగదు : సీఎం రేవంత్
- భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రైతుభరోసాపై కేబినెట్ సబ్‌కమిటీ వేశాం
- డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి రైతు భరోసా వేస్తాం: రేవంత్
- రైతులు వ్యవసాయం చేసే వారికి మాత్రమే ఈ రైతు భరోసా.. : సీఎం రేవంత్

హైదరాబాద్,డిసెంబర్,1, తెలంగాణ పత్రిక : తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ హయాంలోని రైతు భరోసా పథకాన్ని కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మారీచుడు వచ్చి అడ్డుకున్నా రైతు భరోసా ఆగదని ప్రకటించారు. ఇప్పటికే భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రైతుభరోసాపై కేబినెట్ సబ్‌కమిటీ వేశామని గుర్తు చేశారు. డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి రైతు భరోసా వేస్తామని ప్రకటించారు. రైతులకు రూ. రెండు లక్షల వరకూ రుణమాఫీ చేశారు. అలాగే సన్న వడ్లకు రూ. ఐదు వందల వరకూ బోనస్ ఇస్తున్నారు. ఈ కారణంగా రైతు భరోసా అమలుకు ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మరో వైపు రైతులు ఈ పథకం కోసం ఎదురుచూసేలా వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ పదే పదే రైతు భరోసా పథకాన్ని గుర్తు చేస్తోంది. దీంతో ఈ పథకాన్ని జనవరిలో అమలు చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. నిజంగా పంటలు పండించే రైతులకు మాత్రమే ఇచ్చే అవకాశం ఉంది. గతంలో ప్రతి ఎకరానికి ఇచ్చేవారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేవారు.. భూస్వాములకు కూడా వచ్చేది. ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కౌలు రైతులకు ఇవ్వకపోవడం వంటి సమస్యలు కూడా ఉన్నాయి. వీటిని అసెంబ్లీలో చర్చి.. కేవలం రైతులు వ్యవసాయం చేసే వారికి మాత్రమే ఈ రైతు భరోసా పెట్టుబడి సాయం అందించే అవకాశం ఉంది.

## ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

### నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు సహా.. ఏడుగురు నక్సల్స్ మృతి!



తాడ్వాయి,డిసెంబర్,1, తెలంగాణ పత్రిక: ములుగు జిల్లాలోని ఏటూరునాగారంలో ఈ ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కీలక నేతలైన నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్న సహా పలువురు ఉన్నారు. చల్పాక అటవీ ప్రాంతంలో తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్టు బృందం సంయుక్తంగా కూంబింగ్ నిర్వహస్తుండగా ఇరు వర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.

## జీవో 317కు సంబంధించి మార్గదర్శకాలు జారీ..

- ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మార్గదర్శకాలు జారీ..
- కేబినెట్ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా మార్గదర్శకాలు
- మార్గదర్శకాలు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి
- ఉద్యోగులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని పేర్కొన్న ప్రభుత్వం..

హైదరాబాద్,డిసెంబర్,1, తెలంగాణ పత్రిక : జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

## త్వరలో హైడ్రా.. పోలీస్ స్టేషన్..!

అన్ని పార్టీలకు చెందిన వారు ఆక్రమణలకు పాల్పడ్డారని వ్యాఖ్య
లోటస్‌పాండ్‌లో ఎకరం భూమి కబ్జాకు ప్రయత్నిస్తే అడ్డుకున్నాం
హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు
ఆక్రమణదారుల్లో పేదల కంటే ధనికులే ఎక్కువగా ఉన్నారని వెల్లడి..

హైదరాబాద్,డిసెంబర్,1, తెలంగాణ పత్రిక : హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. లోటస్ పాండ్‌లో ఎకరం భూమి కబ్జాకు ఒకరు ప్రయత్నించారని, దానిని హైడ్రా అడ్డుకుందన్నారు. బేగంపేటలోని ఓ హోటల్‌లో నిర్వహించిన జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇనిషియేటివ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీలకతీతంగా అన్ని పార్టీలకు చెందిన వారు కూడా ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు.

## 6 అబద్ధాలు, 66 మోసాలు...

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల
- ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
- ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్,1, తెలంగాణ పత్రిక : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. ఈ నేపథ్యంలో,కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ తాజాగా చార్జిషీట్ విడుదల చేసింది. "కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ: 6 అబద్ధాలు, 66 మోసాలు" పేరుతో ఈ చార్జిషీట్ రూపొందించారు. దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కిషన్ రెడ్డి తెలిపారు. ఏమీ చేయకుండానే, కాంగ్రెస్‌జరుపుకుంటున్నవిజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు.కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

## ప్రజలను కాపాడాలని అడిగితే తనపై దాడులు చేయిస్తున్నారు..

- ఢిల్లీలో శాంతిభద్రతలను గాలికి వదిలేసిందంటూ కేంద్రంపై మండిపాటు
- శనివారం తనపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ అమిత్ షాపై విమర్శలు
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తుపెట్టుకోబోమని వివరణ...



ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రజలను కాపాడాలని అడిగినందుకు కేంద్ర ప్రభుత్వం తనను టార్గెట్ చేసిందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఢిల్లీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళితే పరిష్కారం చూపిస్తుందని తాను భావించానని కేజ్రీవాల్ చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించి చర్యలు చేపడతారని భావించా కానీ తననే టార్గెట్ చేస్తారని, ఇలా దాడులు చేపిస్తారని అనుకోలేదని మండిపడ్డారు.

# సరస్వతీరాజ్ పురస్కారాలను అందుకోనున్న సాహితీమూర్తులు...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 01: నిజామాబాద్ నగరంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో 4వ తేదీన జరిగే హరిదా రచయితల సంఘం ఆరవ మహాసభలో సరస్వతీరాజ్ పురస్కారాలను అందజేస్తున్నట్లు హరిదా రచయితల సంఘం ఉపాధ్యక్షుడు తిరుమల శ్రీనివాస్,ఇందూరు యువత కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సరస్వతీరాజ్ -హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని ప్రఖ్యాత విమర్శకులు డాక్టర్: ఏనుగు నర్సింహారెడ్డి, జిల్లాస్థాయి సాహిత్య పురస్కారాలను ప్రముఖ కవయిత్రులు అన్యం.పద్మజా రెడ్డి,కామినేని.రేణుక,మఠం. సుజాత మరియు ప్రముఖ కవులు బహు గ్రంథకర్త మల్లవరపు.చిన్నయ్య,నవలా రచయిత డాక్టర్:పొత్నూరి లక్ష్మణ్ లకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని డిసెంబర్ 4న సాయంత్రం 5 గంటలకు నవ్య భారతి గ్లోబల్ స్కూల్లో జరిగే ఈ కార్యక్రమంలో సాహితీమూర్తులు



సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో దారం గంగాధర్,పంచరెడ్డి లక్ష్మణ్ , డాక్టర్:మద్దుకూరి సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ డే ర్యాలీ అవగాహన కార్యక్రమం

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

## -గవర్నమెంట్ నర్సింగ్ ట్రైనింగ్ కాలేజ్ స్టూడెంట్స్




సిరిసిల్ల డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక ) ఆదివారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ గవర్నమెంట్ నర్సింగ్ ట్రైనింగ్ కాలేజ్ స్టూడెంట్స్ తో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ దగ్గర నుండి గాంధీ చౌక్ వరకు ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఎయిడ్స్ ర్యాలీ నీ ఉద్దేశించి డాక్టర్ ఎం వసంతరావు, మాట్లాడుతూ హెచ్ఐవి పై అవగాహన కల్పించడానికి హెచ్ఐవి తో బాధపడుతున్న వారికి మద్దతు అందించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటో తేదీన వరల్డ్ ఎయిడ్స్ డే నిర్వహిస్తాము. అయితే ప్రతి ఏడాది హెచ్ఐవి కేసుల సంఖ్య తగ్గుముఖం పడు తున్నాయని, ఈ వ్యాధిని ఇంక తగ్గకపోవడానికి వ్యాధి మీద అపోహలు సందేహాలు ఇంకా కొనసాగు తున్నాయి. అరక్షిత శృంగారం, వా డిన సూదులు మరొకరికి వాడ డం, వారి రక్తాన్ని ఇంకొకరికి ఎక్కించడం వంటి కారణాలవల్ల ఈ వైరస్ సోకు తుంది. తల్లుల నుంచి పిల్లలకు సోకే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. అంతేకానీ వారిని తాకిన ,ముద్దు పెట్టుకున్నా, కౌగిలించుకున్న, వారి వస్తువులు వాడిన ఎయిడ్స్ రాదు. ఈ వైరస్ కు మందు లేదు. సాంప్రదాయ వైద్యం కూడా ఎయిడ్స్ తగ్గించలేదు. అయితే యాంటీ రెట్రో వైరల్ థెరపీ ద్వారా ఈ వైరస్ ను అదుపు చేయవచ్చు. ఇది రోగి జీవితాన్ని మెరుగుపరిచి వ్యాధి వ్యాప్తిని తగ్గిస్తుంది. ఎయిడ్స్ చివరి దశకు చేరుకుంటే మాత్రం శక్తి పూర్తిగా క్షీణిస్తుంది. శరీరానికి పోరాడే సామర్థ్యం తగ్గిపోతుంది. అందుకే హెచ్ఐవి ని తొందరగా గుర్తిస్తే అంత తొందరగా వైరస్ లక్షణాలు తగ్గించి చికిత్స ప్రారంభించవచ్చునని తెలియజేసినారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం హెచ్ఐవి హెచ్ఐవి కేసులు1900 ఉండగా540 లకు లింక్ యాంటీ మెట్రో థెరపీ మందులు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రాజన్న సిరిసిల్ల నుండి అందించబడుతున్నాయి. మిగతా వ్యాధిగ్రస్తులు యాంటీ రిట్రో వైరల్ తెరపి కరీంనగర్ నుండి మందులు వాడుతున్నారు . గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ యందు కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్ ఐ సి టి సి హెచ్ఐవి టెస్ట్ చేయబడునని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాశీనాథ్ ఆర్ ఎం ఓ, జి జి హెచ్, డాక్టర్ పెంచలయ్య డి సి హెచ్, డాక్టర్ బాబు, సంధ్య నర్సింగ్ కాలేజ్ కోఆర్డినేటర్, డీపీఎంవోలు శ్రీనివాస్, సురేష్, దేవి సింగ్, గంగయ్య ఐ సి టి సి కౌన్సిలర్, సత్యనారాయణ, బాలయ్య, బిగిందర్ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రం ఆశలు, ఏఎన్ఎంలు, నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# ఉచిత కర్ర సాము శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉచిత కర్ర సాము శిక్షణ అందిస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ కే.తిరుమల తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 180 మందికి కర్ర సాములో శిక్షణ అందించినట్లు తెలిపారు. మాస్టర్ వద్నాల శ్రీనివాస్ మాట్లాడుతు మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ఆత్మరక్షణ విద్యగా వర్కింగ్ ఉమెన్స్ కోసం ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 40 మందికి శిక్షణ కొనసాగుతున్నదని తెలుపుతూ మరో కొత్త బ్యాచ్ వచ్చే ఆదివారం నుండి మొదలౌతుందని తెలిపారు. ఆసక్తి కల్గిన బాలికలు, మహిళలు 12 సంవత్సరాల వయస్సు నుండి 50సంవత్సరాల వయస్సు కల్గిన వారు క్రింది ఫోన్ నంబర్లలో 850065



8808, 9382397085 సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కర్ర సాము సాధన చేస్తున్న మహిళలు కె.తిరుమల, కౌసల్య, లహరి, తంపుల గీత పాల్గొన్నారు.

# మేడిపల్లి వీరాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి

## పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక ) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని మేయర్ అమర్ సింగ్ అన్నారు, ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా నగర మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో మేడిపల్లి శ్రీ వీరాంజనేయ అలయ పునర్నిర్మాణం, అభివృద్ధిలో దాతలు ముందుకువచ్చి భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. మున్సిపల్ పరంగా అవసరమైన చర్యలను దేవస్థానం కోసం కేటాయింపులు చేస్తామని ప్రకటించారు. ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పోరేటర్లు ఎంపల్ల అనంతరెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి, నాయకులు పప్పుల అంజిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# మాలల సింహ గర్జన బయల్దేరిన మాల మహానాడు నాయకులు

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 1.కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హలో మాల చలో హైదరాబాద్ అనే నినాదంతో ఉమ్మడి మండలాలను నాయకులు వేలాదిమంది తరలి వెళ్లారు . రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఆత్మ గౌరవం నిలబెట్టుకుందాం అన్నారు .తెలంగాణ లోని మాలల శాతం తక్కువ ఉందని ఎద్దేవే చేసే మాటలు ఎమ్మార్పీఎస్ నాయకులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. హైదరాబాదులో జరిగే సభను చూసి సిగ్గుపడాల్సినఅవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే ఫారంలో మాదిగ కోడ్ నెంబర్ ఇస్తూ మాలలకు కోడ్ నెంబర్ ఇవ్వకపోవడంపై దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయన్న ఉపాధ్యక్షుడు పుప్పల సైదయ్య అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బి రాములు, జంగం సాయిలు




పాల గంగారం కొత్తపల్లి పుప్పల గంగారం శివశంకర్ సైదయ్య రమేష్ గణేష్ సంతోష్ సుద్దులం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇరిగేషన్ కార్యాలయాల జాడ ఎక్కడ??

## -అధికార పార్టీ నాయకుల అందుబాటులో అధికారులు

## -కార్యాలయలుకానరాకున్నా కదులుతూన్న కోట్ల రూపాయల పైలు పనులు

పాలకుర్తి డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక): గత ఐదు సంవత్సరాలుగా ఆర్ అండ్ బి, ఇరిగేషన్ కార్యాలయల జాడ లేకుండా ఉంది..అధికారులు కానరారు కాని కోట్ల రూపాయలు పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నవి. అభివృద్ధి పనులు ఎక్కడెక్కడ జరుగు తున్నాయో ప్రజల్లో సందిగ్ధత నెలకొంది.ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరన్నర కావస్తున్నా క్యాంపు కార్యాలయానికి ఉన్న హంగులు ప్రభుత్వ కార్యాలయాలకు లేవు.. ఇరిగేషన్ అధికారులు అందుబాటులో లేక గత ఐదు సంవత్సరాలుగా చెరువులు, కుంటలు,కాలువల నిర్మాణం లేక ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతున్నారు.ఆర్ అండ్ బి,ఎఇ, డీఇ అధికారులు అందుబాటులో లేక పాలకుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగక ఐదు నెలలుగా బాలికలు ఇబ్బందులు పడుతున్నారు.ఇలామండలంలో అనేక సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారు.పంచాయతీ రాజ్ ఎఇ,డీఇ అధికారులు అందుబాటులో లేక మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఏం జరుగుతున్నవి అని తెలియకుండా ఉంది. కార్యాలయాల నిర్మాణంతో



పాటు అధికారుల ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యేని పాలకుర్తి భారతీయ జనతా పార్టీ మండల శాఖ డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

# మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం

## - :జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా-సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవాల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా-ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా 2కె రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్




సిరిసిల్ల, డిసెంబర్ 01.(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రజా పాలన ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు సీఎం కప్ పోటీల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం 2కే రన్ పోటీలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల అం బేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ దాకా 2కే రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు విద్యార్థులు యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన– ప్రజా విజయోత్సవాల వేడుకలను ప్రభుత్వం పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలో 2 కే రన్ నిర్వహించామని అన్నారు.2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, యువతను కలెక్టర్ అభినందించారు.విద్యార్థులు, యువత చదువుతోపాటు, ప్రతి రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ. రమేష్ కుమార్, డీ.వై.ఎస్.ఓ. రాందాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, పీ.డీలు, పీ.ఈ.టీ.లు, వాలీ బాల్ అకాడమీ క్రీడాకారులు, యువతీ యువకులు , ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, మహిళా సంఘాలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,01) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయి నిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో పత్రిక సమావేశం సంద ర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే లేబర్ వెల్ఫర్ బోర్డ్ సైటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. డిమాండ్లు. ఇప్పుడున్న పెళ్లి స్కీము,30000, రూపాయలను లక్ష రూపాయలకు పెంచాలి. కాన్పు డబ్బులు, 30000, రూపాయల నుంచి లక్ష రూపా యలకు పెంచాలి. భవననిర్మాణ కార్మికుడు సాధారణంగా చనిపోతే ఇచ్చే లక్ష 30 వేల రూపాయలు ఏదైతే ఉందో, అది ఐదు లక్షల రూపాయలకు పెంచాలి. భవన నిర్మాణ కార్మికుడు దురదృష్టవసాతు యాక్సిడెంట్లో చనిపోతే ఇచ్చే ఆరు లక్షల స్కీం ఏదైతే ఉందో, అది పది లక్షలకు పెంచాలి. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఇండ్లు లేని వారు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి ఇందిరమ్మ



పథకం కింద ఇండ్లు నిర్మించివ్వాలి. భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలి.జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు భవనిర్మాణ అధ్యక్షులు మల్లేశం, బొడ్డు శంకర్, సుంక పాక దేవయ్య, దుమల రమేష్, సుంకా పాక విక్రమ్, గజ్జెల రాజు. తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రజక సంఘం నాయకులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఈరోజు వేములవాడ లో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, అద్వర్యం లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ను వారి నివాసం లో కలువడం జరిగింది జిల్లా రజకసంఘం భవనమునకు రెండు ఎకరములు స్థలం కెటాయించవలిసినదిగా కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమమునకు హైదరాబాద్ నుండి యంయల్ సి బసవరాజు సారయ్య, శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్,తో మాట్లాడి రజక సమస్యల గురించి తెలపడం జరిగింది. మా సమస్యలపై సానుకూలంగా స్పందించినారు తప్పకుండ చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గం మండల శాఖ అధ్యక్షులు, మండల కార్యవర్గం కులపెద్దలు, పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం ప్రారంభంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి, డిసెంబర్01.(తెలంగాణ పత్రిక):ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. రుద్రంగి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో విప్ ను సన్మానించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు.ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఉచితంగా పరీక్షలు మందులు అందజేస్తున్నారని వివరించారు. ప్రజలకు అందుబాటులోనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. 500 మంది పేషెంట్స్ కి సేవలు ఈ క్యాంపులో సుమారు 500 మంది పేషెంట్స్ కి రాజన్న సిరిసిల్ల ఐఎంఏ డాక్టర్ల బృందం ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, సెక్రటరీ డాక్టర్ అభినయ్, ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ లీల శిరీష, డాక్టర్ శోభారాణి, డాక్టర్ పి తిరుపతి, డాక్టర్ ఆర్ తిరుపతి, డాక్టర్ అనిత, డాక్టర్ ఆర్ ప్రవీణ్, డాక్టర్ అనంత్ బృందం ఐఎంఎ పి ఆర్ ఓ భాస్కర్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో




సాధారణ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, స్త్రీల సంబంధిత వైద్య నిపుణులు, ఆర్థోపెడిషన్ జనరల్ సర్జన్ వారు వైద్య సేవలు అందించారు. ఉచిత పరీక్షలు సి బి పి, ఆర్ బి ఎస్, ఈ సి జి లాంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినారు

తెలంగాణ పత్రిక

## || సంపాదకీయం ||

## సంభాల్ మసీదు మితిమీరుతున్న న్యాయ వ్యవస్థ !

పార్లమెంటు 1991లో రూపొందించిన ప్రార్థనా స్థలాల చట్టం (ప్రత్యేక నిబంధనలు) ప్రాధాన్యత ఏమిటో ఇటీవల సంభవించిన సంభాల్ మసీదు ఘటనలు, అయిదుగురు ముస్లిం యువకుల మరణాలు నొక్కిచెప్పాయి. ఏదైనా ప్రార్థనా స్థలం మార్పిడి (సెక్షన్3)ని ఆ చట్టం నిషేధిస్తున్నది. 'ఏదైనా ప్రార్థనా స్థలం 1947 ఆగష్టు 15వ తేదీన మత పరంగా ఎలాంటి స్వభావం కలిగివుందో దాని కొనసాగింపు' (సెక్షన్ 8) జరగాలని చెబుతున్న ది. ఏ వ్యక్తి అయినా 'ఏ మత సంబంధమైన లేదా అందులో ఒక తరహాకు చెందిన ప్రార్థనా స్థలాన్ని గానీ లేదా అందులో కొంత భాగాన్ని కానీ అదే మతానికి సంబంధించిన మరో విశ్వాసానికి లేదా మరో మతానికి మార్చడం' కుదరదని చెప్పింది. రామ జన్మభూమి–బాబ్రీ మసీదు వివాదాన్ని మాత్రం ఈ చట్టం పరిధిలోకి తీసుకోకుండా మినహాయింపునిచ్చింది. 2019లో అయోధ్య వివాదంపై వెలువడిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు కూడా ప్రార్థనా స్థలాల చట్టం చెల్లుబాటును పునరుద్ఘాటించింది. ప్రస్తుతమున్న ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా ఎలాంటి దావాలను స్వీకరించడానికి లేదని ప్రకటించింది. అయితే 2022 మే నెలలో సుప్రీం కోర్టు వారణాసి లోని గ్యానవాపి మసీదు సర్వేకు అనుమతినిచ్చింది. ఒక ఆలయ శిథిలాలపై ఆ మసీదు నిర్మించబడిందని జిల్లా కోర్టులో దాఖలైన ఒక పిటిషన్ పేర్కొంది. అప్పుడు సిజెఐ గా వున్న చంద్రచూడ్ అధ్యక్షతనగల ధర్మాసనం సర్వేను కొనసాగించడానికి అనుమతినిచ్చింది. ఒక మత ప్రదేశం స్వభావం ఏమిటో కనుగొనడం 1991 చట్టం కింద నిషేధించబడలేదని అభిప్రాయపడింది. పిపిటిషన్‌దారుడు 1947 ఆగష్టు 15వ తేదీ నాటికి ఆ ప్రార్థనా స్థలం పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నారే గానీ చట్టం చెప్పిన ప్రకారం దాని స్వభావాన్ని మార్చడం లేదా మార్పిడి చేయడం జరగాలని కోరడం లేదని కూడా కోర్టు భావించింది. సందేహాస్పదమైన ఈ తీర్పుతో ఎక్కడెక్కడ మసీదులు వున్నా వివాదాలు రగిలించేందుకు హిందూ మతతత్వ వాదులకు తలుపులు బార్లా తెరచినట్టయింది. గ్యానవాపి మసీదు సర్వే కోర్కె తర్వాత మధుర ఈద్గా మైదానంలోనూ అలాంటి కేసే రాగ్గా జిల్లా కోర్టు సర్వేకు ఉత్తర్వునిచ్చింది. ఆ వరుసలో తర్వాత సంభాల్ వచ్చి చేరింది. 1526లో మొఘల్ యుగంలో నిర్మించిన ఈ మసీదుపై విష్ణుశంకర్ జైన్ అనే ఒక న్యాయవాది అభ్యర్థనపై నవంబరు 19న జిల్లా కోర్టు సర్వేకు అనుమతినిచ్చింది. అంతకు ముందు మధుర, వారణాసిలపై జిల్లా కోర్టులో పిటిషన్లు వేసింది కూడా ఈయనే. ఆ మసీదు రక్షిత కట్టడంగా వున్నప్పటికీ ఆ దరఖాస్తుకు వెంటనే అనుమతి లభించింది. దిగ్భ్రాంతి కలిగించేంత వేగంతో కోర్టు న్యాయవాదుల కమిటీని ఏర్పాటు చేసి ఆ రోజే సర్వే చేయాలని చెప్పింది. నవంబరు 29న సర్వే నివేదిక ఇవ్వాలన్నది. మసీదు కమిటీ వాదన సరిగా వినిపిం చడానికి కూడా సమయం ఇవ్వలేదు. మసీదు కమిటీ పూర్తి సహకారంతో సర్వే పూర్తయింది. అయితే నవంబరు 24న మరోసారి సర్వే చేయాలని సర్వే బృందం అక్కడకు చేరుకుంది. అయితే ఈసారి వారితో పాటు పోలీసులేగాక 'జై శ్రీరాం' అని నినాదాలిస్తూ భారీ జన సమూహం కూడా వచ్చింది. ముస్లింలు కూడా సమీకృతులయ్యారు. కొద్ది సేపట్లోనే పరిస్థితి అదుపు తప్పిపోయింది. రాళ్లు రువ్వడం లాఠీచార్జి, బాష్ప వాయు ప్రయోగం కాల్పుల దాకా వెళ్లింది. తుపాకి తూటాలు తగిలి ముగ్గురు ముస్లిం యువకులు కాల్పుల్లో చనిపో గా మరో ఇద్దరు తర్వాత గాయాలతో మరణించారు. స్థానిక సమాజ్‌వాది పార్టీ ఎంపీ, ఆయన కుమారుడు అల్లర్లు, హింసాకాండ రెచ్చగొట్టారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు సమర్పించారు. ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో ఏదో ఒక సాకుతో ముస్లింలపై దాడికి దిగడం పూర్తి స్థాయిలో సాగిపోతున్నది. కొద్ది వారాల కిందట జరిగిన మత హింసాకాండ ముస్లింలపై నిర్బంధానికి దారితీసింది. డజన్ల కొద్ది ముస్లిం పురుషులను అరెస్టు చేశారు. హిందుత్వ సంస్థలు అనేక మసీదులను టార్గెట్ చేసుకుని లీగల్ వివాదాలను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాయి. సంభాల్ లో 16వ శతాబ్ది నాటి మసీదు వివాదం రగిలించేందుకు జరిగిన ప్రయత్నాలకు నాయ వ్యవస్థ కుమ్మక్కు దోహదపడింది. యు.పి లోని స్థానిక కోర్టులలో (వారణాసి, మధుర తర్వాత ఇప్పుడు సంభాల్ లో) మనం చూసింది ఒక క్రమపద్ధతిలో సాగుతున్నదే. హిందూ ఆధిక్యత నెలకొల్పడం కోసం శతాబ్దాల నాటి మసీదులను రణరంగాలుగా మార్చడం. కొద్ది సేపట్లోనే పరిస్థితి అదుపు తప్పిపోయింది. రాళ్లు రువ్వడం లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం కాల్పుల దాకా వెళ్లింది. తుపాకి తూటా లు తగిలి ముగ్గురు ముస్లిం యువకులు కాల్పుల్లో చనిపో గా మరో ఇద్దరు తర్వాత గాయాలతో మరణించారు. స్థానిక సమాజ్‌వాది పార్టీ ఎంపీ, ఆయన కుమారుడు అల్లర్లు, హింసాకాండ రెచ్చగొట్టారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు సమర్పించారు. ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో ఏదో ఒక సాకుతో ముస్లింలపై దాడికి దిగడం పూర్తి స్థాయిలో సాగిపోతున్నది. కొద్ది వారాల కిందట జరిగిన మత హింసాకాండ ముస్లింలపై నిర్బంధానికి దారితీసింది. ఇం దులో అత్యంత ఆందోళనకరమైన అంశమేమంటే సాక్షాత్తూ సుప్రీం కోర్టు జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలో అవకాశం కల్పించడం. అందుకోసం అంతకు ముందు తనే అందరూ అమలు చేయాలని ఆదేశించిన చట్టాన్ని బేఖాతరు చేయడం. వినాశకరమైన ఈ పంథాను వెనక్కు కొట్టాలంటే సుప్రీం కోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలి. ఒక ప్రార్థనా స్థలంలో 1947 ఆగష్టు 15వ తేదీ తర్వాత ఎలాంటి న్యాయ వివాదాలకు అవకాశం లేదని చెబుతున్న ప్రార్థనా స్థలాల చట్టం శిరోధార్యతను గట్టిగా చెప్పడం జంగాలి.

# ఏడాది పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి సమానంగా ప్రజలకు అందించాం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి....



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజాపాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించడానికి ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రాక్షస పాలనను పక్కకు పెట్టి ప్రజా పాలన ను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనీ, టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పలు చేసి అన్ని శాఖలను విచ్చినం చేసిందని టిఆర్ఎస్ రాష్ట్రాన్ని చేసిన విచిన్నాని బాగు చేస్తునే మరో ప్రక్క ప్రజలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అందులో భాగంగానేకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500కే గ్యాస్ సిలిండర్ అందించడం గానీ, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం,గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించడం,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరిగిందని,ప్రజా పాలన లో ప్రజా దర్బార్,అభయహస్తం, ప్రజావాణి ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగంలో రైతుల కొరకు రైతు రుణమాఫీ చేయడం గానీ, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయడం గానీ,రైతు భరోసా అందించడం గానీ,పంటల బీమా అందించడంగా,నిసన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం గానీ, కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారులను నియమించడం గాని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,అదేవిధంగా గడిచిన సంవత్సర కాలంలోనే 50 వేల ఉద్యోగాలను నియమించడం జరిగిందని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని,గతంలో ఆట బొమ్మగా చూసిన టిఎస్పిఎస్సి ని ప్రక్షాళన చేసి విద్యార్థుల జీవితాలు ఆగమ్యగోచరంగా కాకుండా బలంగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూ ఎగ్జామ్ లు, నిర్వహించడం జరుగుతుందని,గల్ఫ్ కార్మికుల కొరకు ప్రజావాణి ఏర్పాటు చేసి గల్ఫ్ బాధితులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విపరీతమైన అప్పులు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదిలోనే తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు 57 వేల కోట్లు ఖర్చు చేసిందని,రెండు లక్షల రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులను రుణ విముక్తి చేయడం జరిగిందని, వీటికి తోడుగా రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టుల పనుల నిర్వహణకు దాదాపు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని,గడిచిన పదండ్లలో టిఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు ప్రతినెల 59,509 కోట్ల మిత్తిని చెల్లిస్తుందని,అదేవిధంగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, విద్యుత్ సబ్సిడీ,స్కాలర్షిప్ పథకాలకు 60 వేల కోట్లు ఖర్చు చేసిందని,బిసి మైనారిటీ ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాలకు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొరకు 9240 కోట్లు ఖర్చు చేసిందనీ ఆయన అన్నారు.అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా తొలి 48 గంటల్లోనే మహిళలకు, ట్రాన్స్ జెండార్లకు,విద్యార్థినిలకు, బాలికలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఈ పథకం ద్వారా ఇప్పటివరకు మూడు కోట్ల 26 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, తద్వారా మహిళలకు 129.53 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని, సగటున జిల్లాలో రోజుకు 93 వేల మంది మహిళలు బస్సులు ఉచిత సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని మనాల మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో ఇచ్చిన హామీ మేరకు 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందించడం ద్వారా జిల్లాలో 2.20 లక్షల కుటుంబాలకు 20. 50 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న 2.47 కోట్ల కుటుంబాలకు జీరో బిల్లు అమలు అవుతుందని, తద్వారా 86.48 కోట్ల మేరకు లబ్ధి చేకూరిందని ఆయన తెలిపారు. అందులో 75.85 కోట్ల రూపాయలను ట్రాన్స్కో కు తెలంగాణ ప్రభుత్వం చెల్లించడం జరిగిందని, అదేవిధంగా పంట రుణాల మాఫీ ద్వారా రెండు లక్షల లోపు ఉన్న రైతులకు దాదాపు జిల్లాలో 100612 మంది రైతు లకు వారి వారి ఖాతాలో 782.30 కోట్లు జమ చేయడం జరిగిందని తద్వారా రైతులు రుణ విముక్తి చెందారని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే రెండు వేల కోట్ల రూపాయలను వడ్డీ రూపంలో చెల్లించడం జరిగిందని, త్వరలోనే నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి ఉత్తర తెలంగాణలోని రైతులకు మేలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇంత చేస్తున్న కూడా ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల కండ్లకు కనిపించడం లేదా అని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నుడా చైర్మన్ కేశవేణు, గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి,మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,జిల్లా %చీూఖ×% అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్ ,జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్. ఎన్ఎస్యుఐ నాయకులు అఖిల్,శశి కుమార్,సాయికిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక కార్యక్రమం నిర్వహణ

**::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా-ప్రొ.అలేఖ్య పుంజుల, చైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించు "జయ జయహే ప్రజా పాలన" సాంస్కృతిక కార్యక్రమాలు.-సిరిసిల్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోనీ డా. సి నారాయణ రెడ్డి కళాక్షేత్రం లో సా.6.00 గంటలకు నిర్వహణ-ప్రజలు , యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**

సిరిసిల్ల ,డిసెంబర్01.(తెలంగాణ పత్రిక): సిరిసిల్ల పట్టణంలో డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, చైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో నిర్వహించు "జయ జయహే ప్రజా పాలన" సాంస్కృతిక కార్యక్రమాలు. నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సం దీప్ కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, చైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి కళా బృందం సారథ్యంలో సిరిసిల్ల ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోనీ డా. సి నారాయణ రెడ్డి కళాక్షేత్రం లో డిసెంబర్ 4 న సా. 6.00 గంటలకు ప్రజా పాలన



విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతారని, యువతీ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా వ్యాస రచన ....





వీర్నపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 01:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశిష్టాత్మకంగా ప్రజా పాలనలో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాల ,కేజీవీబీ పాఠశాల విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విష్టాద్వకంగా ప్రజా పాలనలో భాగంగా విద్యార్థులకు 9 రోజులపాటు గాను క్రీడలు వ్యాసరచన పోటీలు వివిధ వి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 5 తారీఖు నాడు క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్ ,కేజీబీవీపీ ప్రిన్సిపల్ పద్మ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస చివరి రోజు ...

# రాజన్న ఆలయంలో భక్తుల సందడి



వేములవాడ,డిసెంబర్ 01. (తెలంగాణ పత్రిక): దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి కార్తీక మాస చివరి రోజు... మరియు ఆదివారం సందర్భంగా ఈరోజు ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు, దీంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి, ముందుగా ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడిమొుక్కులు చెల్లించుకున్నారు,, కార్తీకదీపం సైతం వెలిగించి స్వామివారి సేవలో తరించారు.. మరియు ఇక్కడి స్వామి వారు క్షేత్రానికి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రత్యేకమైన పేరు ఉంది.

## గుర్తు తెలియని వాహనం డికోట్టడం తో రైతు మృతి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 01: పోద్దున పూట పోలంకు వెలుతున్న రైతును గుర్తు తెలియని వాహనం డికోట్టడంతో మృతి చెందాడు. ఈ సంఘటన అదివారం తెల్లవారు జామున ఆర్మూర్ మండలం పెర్కిట్ వద్ద జాతీయ రహదారీ 44 పై రిలయన్స్ పెట్రోల్ పంప్ వద్ద జరిగింది. హైద్రబాద్ నుంచి నిర్మల్ వెలుతున్న గుర్తు తెలియని వాహనం పెర్కిట్ గ్రామానికి చెందిన శ్రీరామ్ ఆశోక్ ( 55 ) ను బైక్ పై వెలుతుండగా డికొట్టింది. ఈ సంఘటనలో ఆశోక్ అక్కడికక్కడే మరణించాడు. ఈ మేరకు ఆర్మూర్ పోలిసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ బిపి పరీక్షలు

వేములవాడ, డిసెంబర్ 01.(తెలంగాణ పత్రిక) : లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో గ్రామ ప్రజలకు ఉచిత షుగర్ బిపి వెయిట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మానవాడ శంకర్ మాట్లాడుతూ మధుమేహం బిపిఉన్న వ్యక్తులకు ఉచిత సలహాలు ఇవ్వడం జరిగింది. ఉదయం పూట నడక మిత ఆహారం తాజా కూరగాయలు ఆకుకూరలు భుజించాలని మద్యపానం ధూమపానం మానేయాలని వ్యాయామం చేయాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మానువాడ శంకర్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అక్కనిపల్లి అజయ్ కుమార్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ పాశం నరసింహారెడ్డి క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుపూరి రాములు క్లబ్ సభ్యులు వనపర్తి వెంకటేశం గ్రామ పుర ప్రముఖులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో సినీ నటులు

## రాజన్న దర్శించుకున్న హీరో శ్రీకాంత్

వేములవాడ, డిసెంబర్ 01. (తెలంగాణ పత్రిక): హీరో శ్రీకాంత్,నటుడు చంద్రకాంత్,నిర్మాత విజయ్ లు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని కార్తికమాస చివరి ఆదివారం నేపథ్యంలో దర్శించుకున్నట్లు తెలిపారు. కార్తీకమాసం నేపథ్యంలో ఈ మాసం మొత్తం ఉపవాసం ఉన్నట్లు చెప్పారు. వేములవాడ రాజన్నను దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అర్చకులు ఆశీర్వదించగా. శ్రవణ్ లడ్డు ప్రసాదం అందజేశారు. ఏ ఈ ఓ జి. అశోక్,ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య, సీని యర్ అసిస్టెం ట్ ఎడ్ల శివ సాయి,జూనియర్ అసిస్టెంట్, సింహాచారి ఆలయ సిబ్బంది ఉన్నారు



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరు

## బాధిత కుటుంబానికి చెక్కును అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, డిసెంబర్ 01.(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన పన్యాల శ్రీచరణ్ గత ఆరు నెలల కిత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో వారి కుటుంబానికి ప్రభుత్వ విప్,స్థానిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సీఎం సహాయ నిధి నుంచి 5 లక్షల చెక్కును ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. సీఎం సహాయనిది నుంచి ఐదు లక్షల చెక్కు మంజూరుకి కృషిచేసి అందించిన స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, మార్కెట్ కమిటీ,మున్సిపల్ వైస్ చైర్మన్స్ బింగి మహేష్, కనికరపు రాకేష్,డైరెక్టర్స్ ఖమ్మం గణేష్,వస్తాదు



కృష్ణ,కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య,ఫిర్ మహమ్మద్,కోయినేని శ్రీనివాస్,తోట రాజు,కొలకాని రాజు,పుల్కం రాజు,కొత్త అనిల్,వారాల దేవయ్య తదితరులు ఉన్నారు.

# జీవో నెంబర్ 317 లోని నిబంధనలు సవరించి బాధితులకు న్యాయం చేయాలి

### -టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్

పాలకుర్తి డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):జీవో 317 లోనే నిబంధనలకు అనుగుణంగా ఉన్న భార్యా భర్తలు, ప్రాధాన్యత కేటగిరీల పరస్పర బదిలీలు మాత్రమే చేయాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జీవో నెంబర్ 243 244 245 లను జారీ చేయడం అసమంజసం. జీవో నెంబర్ 317 లోనే అసంబద్ధమైన నిబంధనల కారణంగా పలువురికి నష్టం వాటిల్లింది. వాటిని సవరించి వారికి న్యాయం చేయాలని, గత మూడేళ్లుగా పోరాడుతున్న సందర్భంలో బాధితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడంతో బాధిత ఉద్యోగుల్లో ఆనందం వెల్లి విరిసింది. సబ్ కమిటీ ఆరు నెలల శోధించి సాధించింది ఏమిటంటే గత ప్రభుత్వం చేసిన పనిని ఆమోదించడం మినహా ఏమీ చేయలేక పోయింది. దంపతుల బదిలీలు



గత ప్రభుత్వంలో 19 జిల్లాలో పూర్తి కాగా, 13 జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్ల స్థాయి వరకు బదిలీలు నిర్వహించారు మిగిలినవారికి బదిలీలు చేయాల్సి ఉండగా అవకాశం ఉన్న మేరకే చేయాలని ఫోకల్కే చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు అంటే రివర్స్ స్పౌజ్ చేయమని సూచించారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పౌజుల గురించి మాట్లాడలేదు. ప్రాధాన్యతా కేటగిరిలో కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన వితంతువులను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని జీవోలో ఉన్న అంశాన్నే పేర్కొన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోనికి తీసుకోలేదు. గత పది నెలలుగా ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు జీవోలు చూసిన తర్వాత నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి జీవో నెంబర్ 317 బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము

# ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 01.(తెలంగాణ పత్రిక):ప్రజాపాలన కళా యాత్ర.....తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర ఆదివారం రోజు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం తో పాటు వెంకటాపూర్, గొల్లపల్లి 3 గ్రామాల్లో కళా ప్రదర్శన జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శి%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు క్రీడల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరుగుతుంది ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు



పాలకుర్తి డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఎంఈఓ పోతుగంటి నరసయ్య అధ్యక్షతన దివి 01- 12- 2024 న ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తిలో రెన్యువల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది .35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఆవుల రాములు ,మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాప కులు గంటా రవీందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఎమ్మార్సీ సిబ్బంది సరేష్, కిషన్, రమేష్ ఉపాధ్యాయులు జూలూరి రమేష్, శ్రీకాంత్, వేణు, ప్రణయ్, దామోదర్, భుజంగరావు,సుధారాణి ,స్వప్న హరీఫ్ పాల్గొన్నారు. మొదటి బహుమతి షీలా వైష్ణవి జడ్.పి.హెచ్.ఎస్ వావిలాల, రెండవ బహుమతి రీతుశ్రీ కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్, మూడవ బహుమతి రుచిత సోషల్ వెల్ఫేర్ స్కూల్ పాలకుర్తి,నాలుగవ బహుమతి వైష్ణవి జడ్పీహెచ్ఎస్ ఈరవెన్ను విద్యార్థులందరికీ పార్టిసిపేట్ సర్టిఫికెట్లు ,డిక్షనరీలు అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జీహెచ్ఎంసీ ముఖ్య నేతల సమావేశం

మేడ్చల్జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక)ప్రజా పాలన ప్రజావిజయోత్సవాలో భాగంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాలు విజయవంతం చేయాలని కార్యాచరణ..ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు , పథకాలను విస్తృత అవగాహన కల్పించాలని సూచన..7,8,9 తేదీల్లో డివిజన్ , నియోజకవర్గాలు,రాష్ట్ర స్థాయి లో జరిగే కార్యక్రమాలపై దిశా నిర్దేశం రైసింగ్ హైదరాబాద్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు,శంఖు స్థాపనలు ఉండడంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి అని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇన్చార్జి దీపాదాస్ మున్షి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మేయర్ గద్వాల



విజయ లక్ష్మి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు దానం నాగేందర్ డిసిసి అధ్యక్షులు రొహిన్ రెడ్డి ఫయిమ్ కార్పొరేషన్ చైర్మన్ల ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజితపరమేశ్వరరెడ్డి బొంతు శ్రీదేవి విజయ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు

# విద్యార్థి జశ్విత్ మృతి బాధాకరం...

## -విద్యా సంస్థ నిర్లక్ష్యం ఏమీ లేదు..-తల్లిదండ్రులు వచ్చే వరకు ఆరోగ్యంగానే ఉన్నాడు..-విలేకరుల సమావేశంలో కాకతీయ డైరెక్టర్ రజినీకాంత్...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 01... తమ విద్యా సంస్థలో తొమ్మిదో తరగతి విద్యార్థి శివ జశ్విత్ రెడ్డి మృతి బాధాకరమని కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రజినీకాంత్ అన్నారు. విద్యార్థి మృతి ఘటనపై ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడడంతో పాటు జశ్విత్ రెడ్డి మృతి చెందడానికి ఒక రోజు ముందు నుంచి ఘటన చోటు చేసుకునే వరకు దినచర్యను, సీసీ ఫుటేజీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జశ్విత్ రెడ్డి రోజూలాగే తోటి విద్యార్థులతో హుషారుగా ఉన్నాడని, గురువారం ఉదయం అందరితోపాటు 6గంటలకు నిద్రలేచిన అతడు టిఫిన్ చేయడంతోపాటు క్లాస్ లకు హాజరయ్యాడని, వాలీబాల్ ఆడాడని తెలిపారు. అదే రోజు రాత్రి 7.30 గంటలకు స్టడీ అవర్స్ ప్రారంభం కాగా, 7.45గంటలకు జశ్విత్ బెడ్ షీట్ వెంట తీసుకురావడంతో ఉపాధ్యాయుడు ప్రశ్నించగా చలిగా ఉందని సమాధానం ఇచ్చాడన్నారు. వెంటనే సదరు ఉపాధ్యాయుడు మరో ఇద్దరు విద్యార్థులను తోడుగా జశ్విత్ ను రూమ్ కి పంపించాడని, రాత్రి 11 నుంచి 12గంటల మధ్య వాంటి చేసుకోవడం తోటి విద్యార్థులు వచ్చి అక్కడే ఉన్న ఉపాధ్యాయుడికి తెలిపారన్నారు. ఉపాధ్యాయుడు వామిడెక్స్-ఎండీ టాబ్లెట్ తోపాటు ఓరల్ ప్యాకెట్ తాగించినట్లు తెలిపారు. తరువాత విశ్వజిత్ నిద్రపోగా ఉపాధ్యాయుడు ఒంటి గంటకు వెళ్లి మళ్లీ అడుగగా సమస్యేమీజి లేదని సమాధానమిచ్చాడన్నారు. శుక్రవారం ఉదయం 7.30గంటలకు తనకు టిఫిన్ దోశ కావాలని కోరగా, ఉపాధ్యాయుడు బయటి నుంచి తీసువచ్చి ఇచ్చాడని తెలిపారు. 7.48



గంటలకు తన తల్లిదండ్రులతో మాట్లాడిన జశ్విత్.. తనకు పాలు తాగాలని లేదని తెలిపాడన్నారు. అక్కడే ఉన్న టీచర్ ఆస్పత్రికి తీసుకు వెళ్తానని అనగా, తన తల్లిదండ్రులు 9.30గంటల వరకు వస్తారని, వారితోపాటు వెళ్తానని జశ్విత్ అన్నాడన్నారు. 9.50గంటలకు తల్లిదండ్రులు రాగా.. పై ఫ్లోర్ నుంచి కిందికి దిగుతున్న జశ్విత్ నడవలేక అక్కడే కూర్చున్నాడని తెలిపారు. వెంటనే జశ్విత్ ను అతడి తల్లిదండ్రులతోపాటు తమ విద్యా సంస్థ సిబ్బంది జశ్విత్ ప్రతిభ ఆస్పత్రికి తీసుకెళ్లి జాయిన్ చేసినట్లు తెలిపారు. ఆ తరువాత జశ్విత్ కన్నుమూశాడని,ఇందులో విద్యా సంస్థ నిర్లక్ష్యం లేదనిరజినీకాంత్ స్పష్టం చేశారు. పోలీసులతోపాటు మీడియాకు సీసీ ఫుటేజీని అందజేస్తామన్నారు.

# కేసీఆర్ హయాంలో గురుకుల పాఠశాల ఏర్పాటు



కొండపాక, డిసెంబర్ 1:(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సౌకర్యాలతో గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ నాయకులు అంబటి బాలచంద్రం గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన వచ్చాక కొత్తగా గురుకుల పాఠశాల ఏర్పాటు చేసినట్లు కొండపాక మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడిన వాక్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొండపాక మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీగా ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర సైనికుల్లా అడ్డుకోవడానికి వెనుకాడ పోమన్నారు. ఇటీవల కొండపాక మండల కేంద్రంలో రుద్రాక్ష ఆలయంలో స్వామిని దర్శించుకున్న అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గురుకుల హాస్టల్ వెళ్లొద్దు వెళ్తే తమకు ముందుగానే ఇంటిమేషన్ ఇవ్వాలని లేకపోతే ఊరుకోమని మాట్లాడిన మాటలకు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశిరెడ్డి మహిపాల్ రెడ్డి బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు దోమల దుర్గాప్రసాద్ బిఆర్ఎస్ నాయకులు మార్కపండు, వాసుల కుమార్ యాదవ్, తిప్పారం హరీష్ గౌడ్ చేన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల సందర్భంగా వ్యాసరచన- చిత్రలేఖనం పోటీలు

వేములవాడ, డిసెంబర్ 01.(తెలంగాణ పత్రిక):ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున వేములవాడ రూరల్ మండల స్థాయి పోటీలను జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల చెక్కపల్లి లో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు , చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారుగా 120 మంది పైగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్, వివిధ పాఠశాలలు నూకలమర్రి, ఫాజుల్ నగర్ మర్రిపల్లి హనుమాజీపేట బాలరాజ్ పల్లి ఉపాధ్యాయులు రేగుల శ్రీనివాస్, కనపర్తి శ్రీనివాస్,



మహేష్, సంతోష్, రమేష్, జీవన్, సురేష్, రేపాక రవి దుస్ సంతోష్ మొదలగు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక ): క్రీడలు అధికారుల మధ్య స్నేహాభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతను ఇస్తాయని అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా పాండు నాయక్ అన్నారు.

ఆదివారం జిల్లా కేంద్రం కుడకుడ రోడ్డులోని మైదానం లో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ సంవత్సరం స్పోర్ట్స్ మీట్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పని వత్తిడితో సతమతమయ్యే అధికారులకు ఈ క్రీడలో ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన ఉత్సవాలను శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పదవీ విరమణ పొందిన అధికారులను తీరిగి శాఖలో రెగ్యూలర్ పోస్టులను ఇవ్వవద్దని ప్రభుత్వాన్ని కోరారు. హైద్రాబాద్ ఇంజనీరింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము స్వామి, రాష్ట్ర నాయకులు పల్లె పిచ్చయ్య, రామకృష్ణ, అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ సంఘం కార్యదర్శి దాసరి మల్సూర్, కోశాధికారి సిహెచ్ రవి కుమార్, అసోసియేట్ అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వాజీద్, డిఇలు రమేష్, చంద్రశేఖర్, ఎఈలు ఉదయ్ కుమార్, శివ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలపైన సారథి కళాకారుల అవగాహన

నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక)డిసెంబర్ 01: ప్రతినిధి మోపాల్, మండలంలోని కులాస్ పూర్.కంజర.నర్సింగ్ పల్లి. గ్రామాల్లో.జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు.సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో.తెలంగాణా సాంస్కృతిక సారథి బృందం.. ప్రజా పాలన కళా యాత్ర బృందం. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కళాకారులు ఆరు గ్యారంటీల పైన పాటల ద్వారా ప్రజలను గ్రామ గ్రామానా తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నారు..ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రజలు వినియోగించు కోవాలని సారథి కళాకారులు కోరారు.ఈ కార్యక్రమంలో. సతీష్, క్రాంతి కుమార్.సాయి లవోల.రాజు.



రాంపూర్ సాయి.నర్సయ్య. రాజేందర్.రవినాయక్.రషీద్ మనోజ.మీనా. సమత లు పాటలతో ఆకట్టుకుంటున్నారు

# అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ



పాలకుర్తి డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా పాలకుర్తి మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతి అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి నాగమళ్ళ సోమేశ్వర్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, సింగ వెంకట్ రాజ్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్



కోనరావుపేట, డిసెంబర్ 01. (తెలంగాణ పత్రిక):రాజన్నసిరిసిల్లజిల్లా కోనరావుపేట మండలం కోలనూరు శివారులో ముగ్గురు యువకులు గంజాయి సేవిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించింది. ముగ్గురు కలిసి గ్రామ శివారులో గంజాయి సేవించుటకు వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు.నిందితుల వద్ద నిందితుల వద్ద 52 గ్రాముల గంజాయితోపాటు పల్సర్ బైక్ ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ఈరోజు తేది 01-12-2024 రిమాండ్కు తరలిస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## జీవితంపై విరక్తితో ఒకరి ఆత్మహత్య



నిజామాబాద్జిల్లా (తెలంగాణపత్రిక ) డిసెంబర్ 01జీవితంపై వి రక్తితో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో చోటుచేసుకుంది. ఐదో టౌన్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంనాగారంలోని 80 క్వార్టర్స్ కు మీసాల కృష్ణ(44) టీ షాపు నడుపుతుండేవాడు. మద్యం సేవిస్తూ తరచూ భార్యతో గొడవ పడేవాడు. దీంతో భార్య ఇటీవల ఇంటినుంచి తల్లిగారింటికి వెళ్లిపోయింది. ఆమె తిరిగి రాకపోవడంతో.. మద్యానికి బానిసైన కృష్ణ శనివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# హలో మాల.. చలో హైదరాబాద్..



తొగుట, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక): హలో మాల.. చలో హైదరాబాద్.. కార్యక్రమానికి తొగుట మండల పరిధిలోని లింగంపేట గ్రామం నుండి మాల మహానాడు సీనియర్ నాయకులు మంగ నర్సింలు ఆధ్వర్యంలో ఆదివారం మహా సింహ గర్జనకు గ్రామ మాల మహానాడు నాయకులు కలిసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మల్లయ్య, దినేష్, మురళి, భూపాల్ తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో రాఘవేంద్ర టాలెంట్ స్కూల్ కు మొదటి అవార్డు

కొండపాక, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక): జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో అవార్డు గెలుచుకున్న రాఘవేంద్ర టాలెంట్ స్కూల్ సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లకు కొండపాక మండల కేంద్రంలోని రాఘవేంద్ర టాలెంట్ స్కూల్ డిస్టర్బ్ మేనేజ్మెంట్ వింగులో మొదటి అవార్డు గెలుచుకున్నారు. ఈ ఎగ్జిబిట్ లోను అక్షర సెవెంత్ క్లాస్, నందకిషోర్ సిక్స్త్ క్లాస్ చేయగా గైడ్ టీచరుగా రాజశ్రీ ఉన్నారు. స్కూల్ నుండి రెండు ఎగ్జిబిట్స్ కు ఒక దానికి అవార్డు రావడం పట్ల కరెస్పాండెంట్ సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ రాజశ్రీ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.



# టీడీపీకి పూర్వ వైభవం తీసుకోస్తాం

## తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు

సిరిసిల్ల డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు %డ% ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2024-2026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున సిరిసిల్ల నియోజకవర్గం వీర్నపెల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు1982 లో అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల రాజకీయ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని ప్రజలకు ఎన్టీఆర్ గారు,చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఎన్నో పథకాలను అందించి అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.ఆవునూరి దయాకర్ రావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు సిరిసిల్ల నియోజకవర్గంలో,మరియు వీర్నపెల్లి మండలంలో అత్యధిక సభ్యత్వాలను చేపించి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర్నపెల్లి మండల మాజీ



అధ్యక్షుడు పెద్దనపెల్లి రాములు,ఎల్లారెడ్డిపేట మండల మాజీ అధ్యక్షుడు చేట్కూరి నారాయణ గౌడ్,జిల్లా నాయకులు మాలోత్ సూర్యనాయక్, అబ్బనవేణి ఆశయ్య, గొల్లపెల్లి రాజాం,గొల్లపల్లి,లక్ష్మీ, గొల్లపల్లి మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి నడక దివ్య ఔషధం

## 2 కిలోమీటర్లు వాకింగ్ చేసిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి మనిషి ఆరోగ్యానికి నడక దివ్య ఔషధమని జగిత్యాల జిల్లా బుగ్గారం శ్రీ గ్లోబల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్.నక్క రాజు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుగ్గారం మండల కేంద్రంలో గల శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు మనిషి ఆరోగ్య మనుగడకు దివ్య ఔషధం నడకా అని చాటిచెప్పుతూ ఆదివారం రెండు కిలోమీటర్ల వాకింగ్ లక్ష్యాన్ని చేరుకొని మానవహారం నిర్వహించారు. ఆరోగ్యమే- మహాభాగ్యం మొదలగు నినాదాలతో కూడిన ప్లే కార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థులు హుషారుగా వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నిత్యం బిజీగా ఉన్నప్పటికి ప్రస్తుత పరిస్థితుల్లో మానవులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పిల్లలకు చిన్న వయస్సులోనే ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలని ,అందులో భాగంగానే మేము రెండు కిలోమీటర్ల వాకింగ్ కార్యక్రమం చేపట్టి విద్యార్థులతో పాటు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని రాజు తెలిపారు. ఈ కార్యక్రమ0లో బుగ్గారం ఏ.ఎస్.ఐ ప్రకాష్ , ప్రవీణ్ , గడ్డం రమేష్, ఆంజనేయ స్వామి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

## తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి

ఇల్లంతకుంట - డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక) విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని బాలుర వసతి గృహం, ఇల్లంతకుంటలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, పరిసరాలు, వసతి గదులు, కిచెన్, స్టోర్ రూంలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లు పరిశీలించారు. అనంతరం ఆయా విద్యాలయాల్లో విద్యార్థులతో ఆకునూరి మురళి సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదవా లని పేర్కొన్నారు.హాప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని సద్విని యోగం చేసుకోని తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. పోటీ పరీక్షలలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్, అధికారులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడిలక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గం లోని రామంతపూర్ డివిజన్లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, అనంతరం అయ్యప్పస్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకురాలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# సినిమా కల్చరల్ ప్రోగ్రామ్స్ చూపించాలి..

## కస్తూర్బా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

## నేషనల్ ఎస్టీ కమిషన్ హుస్సేన్ నాయక్

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబరు1: బాలికలు మానసికంగా ఆనందంగా ఉండేందుకు, ఏకాగ్రత పెరిగేందుకు వారానికో మారు సినిమా కల్చరల్ ప్రోగ్రామ్స్ చూపించాలని నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయి ని లకు సూచించారు.ఏ సమస్యలున్నా చెప్పండి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.మండల కేంద్రం కస్తూర్బా గురుకుల విద్యాలయాన్ని హుస్సేన్ నాయక్ ఆదివారం విజిట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన వంటశాల, మరుగుదొడ్లు,డైనింగ్ రూమ్,తరగతి గదులు పరిశీలించారు. వసతులపై,భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.టీచర్లు ఏమంటారో అని సమస్యలు చెప్పకుండా ఊరుకోకండి.. చెబితేనే కదా తెలిసేదని విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్ ల్యాబ్ కావాలని ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని బెడ్స్ లేవని ప్రహరీ గోడ కూలిపోయిందని హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్ చేయడానికి ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు. సమస్యలను నోట్ చేసుకొని తప్పకుండా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేను ఎక్కడున్నాప్పటికీ మీ సమస్యలపై



ఫోన్లో మెసేజ్ పెట్టండి స్పందిస్తానన్నారు.బడుగు బలహీన వర్గాల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేయనున్నట్లు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైతం చెప్పండని చెప్పారు. కస్తూర్బాడ్ టీచర్స్ కు వేతనాలు నెల నెల వస్తున్నాయా అని ఆరా తీశారు. ఇక్కడే ఉండటానికి క్వార్టర్స్ కోసం సిఫారసు చేస్తానన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో డి బాలరాజు, ఎస్సై రమేష్ బాబు,ఎంపిఒ పద్మ, కస్తూర్బా ప్రిన్సిపాల్ సుమలత నాయకులు మదన్లాల్,పాపారావు,భవానీ ప్రసాద్,కర్నె ప్రభాకర్,చందు రాజు, యాకిరెడ్డి,తోట రమేష్,యుగేందర్,కుక్కల ఐలయ్య,రామచంద్రు,శివ సాయి గౌడ్,సాగర్ గౌడ్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# చిలుక నగర్ లో పోలీసు కిష్టయ్య 15 వ వర్ధంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక)తెలంగాణ ఉద్యమకారుడు, అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15 వ వర్ధంతి సందర్భంగా చిలకానగర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొంపల్లి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్జెల సత్యరాజ్ గౌడ్ విచ్చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చిల్కానగర్ ముదిరాజ్ సంఘం పెద్దలు మాజీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు యూత్ సభ్యులు చిలకనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బిజెపి నాయకులు, చిల్కానగర్ వివిధ కాలనీల నుండి వచ్చిన పెద్దలు , పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క పోలీస్ కిష్టయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.,

## మండల విద్యాధికారి మండల విద్యాధికారి బసవరాజ్ ఆధ్వర్యంలో ఇంధన వనరు" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన



జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 01 జహీరాబాద్ మండల విద్యాధికారి బసవరాజ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ శాంతినగర్ ప్రధాన ఉపాధ్యాయులు కె.శివరాజ్ సార్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ సార్ ,బీరయ్య ,ఇర్ఫాన్ ,నసీం కరణ్ లు "పునరుత్పాదక ఇంధన వనరు" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగింది. బహుమతులను ప్రధాన చేయడం జరిగింది ప్రత్యేక ఆహ్వానితులుగా జడ్.పి.హెచ్.ఎస్ శేకపూర్ ప్రధానోపాధ్యాయులు బాలగోపాల్ మాజీ రెగోడ్ మండల విద్యాధికారి అశోక్ పాల్గొనడం జరిగింది

# కొండగట్టు అంజన్న సేవలో సినీ నటుడు హీరో శ్రీకాంత్



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 01ు12ు2024హీరో శ్రీకాంత్,నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్ లు కొండగట్టు ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోచ్చరణ తో స్వాగతం పలికారు. ఆలయ ఈఓ ఎం.రామకృష్ణ రావు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ కార్తిక మాస చివరి ఆదివారం నేపథ్యంలో దర్శించుకున్నట్లు తెలిపారు. కార్తీకమాసం నేపథ్యంలో ఈ మాసం మొత్తం ఉపవాసం ఉన్నట్లు చెప్పారు.కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరి వెంట ఏ ఈ ఓ వి అంజయ్య,పర్యవేక్షకులు గుండి హరిహర్నాథ్, సునీల్ ,ఉపాధ్యాయుల చంద్ర శేఖర్,టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ ఉన్నారు.

# గౌడ కులస్తులపై కుట్ర

## నవ సంఘర్షణ సమితి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్1 ( తెలంగాణ పత్రిక )తెలంగాణలో గౌడ్ కులస్తుల ప్రధాన వృత్తి కల్లు గీత కార్మికులు. ఆంగ్లం లో ట్యాడి ట్యాపర్స్ అంటారు. ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే యాప్ లో మాత్రం ఆంగ్లంలో స్టోన్ మాసున్స్ అని ఉండడం ఆశ్చర్యకరం. అన్ని కులాలకు సంబంధించి తెలుగు ఇంగ్లీషులో సరిగ్గా నమోదు చేసి గౌడ కులస్తుల కులవృత్తిని మాత్రం ( స్టోన్ మసన్స్ రాళ్లు కొట్టేవాళ్లు గా) తప్పుగా నమోదు చేసి కించపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌడ కులస్తుల గీత కార్మిక వృత్తిపై కక్షపూరితంగా కులగణన దరఖాస్తు లో కావాలనే తప్పుగా నమోదు చేశారని ఆరోపించారు. ప్రభుత్వం గీత కార్మికుల లెక్కలను రాష్ట్రంలో అధికారికంగా లేకుండా చూడాలని చూస్తుందా , ఇదంతా ప్రభుత్వాధికారులకు తెలియకుండా జరుగుతుందా అంటూఅంటూ ప్రశ్నించారు.ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల తీరు సరికాదని అన్నారు. వెంటనే ప్రభుత్వం కులగ గణన యాప్ లో క్రమసంఖ్య 24 కాలం 3 లో సరిచేయాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వెల్లడించారు.

# ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి



| Sl. No. | District | Paddy purchase value (In Crs) | | | Payment made (In Crs) | | | Balance (In Crs) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | MSP Value | Bonus Value | Total | MSP Value | Bonus Value | Total | MSP Value | Bonus Value | Total |
| 1 | Karimnagar | 461.32 | 29.58 | 490.90 | 409.26 | 20.01 | 429.269 | 52.06 | 9.57 | 61.63 |
| 2 | Jagtial | 488.87 | 1.39 | 490.25 | 409.96 | 0.57 | 410.529 | 78.91 | 0.82 | 79.72 |
| 3 | Rajanna Sircilla | 407.81 | 2.31 | 410.12 | 337.74 | 1.15 | 338.886 | 70.07 | 1.16 | 71.23 |
| 4 | Peddapalli | 375.94 | 56.11 | 432.05 | 338.49 | 36.24 | 374.734 | 37.45 | 19.87 | 57.32 |
| | Total | 1733.93 | 89.39 | 1823.32 | 1495.45 | 57.97 | 1553.42 | 238.48 | 31.42 | 269.90 |

- రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్ లో అమ్మకుండా చర్యలు
- లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లి లో బహిరంగ సభ- 10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులు, పౌరసరఫరాల విభాగం పై సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్
- పెద్దపల్లి జిల్లాలో జరిగిన సమీక్ష సమావేశానికి హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల,డిసెంబర్01.(తెలంగాణ పత్రిక):ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్



జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో ధాన్యం డబ్బులు పడ్తున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తికరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100% ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ, కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యే లతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. రోళ్ల వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ %డ% ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ల వాగు పై క్షేత్రస్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు



ఎంత ఉంది, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని, గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని,హౌరైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని, జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. పోతారం ఎత్తిపోతల పథకం, ఫీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానెళ్ల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు, మలక్ పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు.అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అద్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా

### కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి

నర్సంపేట డిసెంబర్ 1(తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ లో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ఎన్నార్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ చానమోయిన రాజకుమార్ వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ సోమన్న హనుమకొండ జిల్లా చైత్ర మోటర్ బూస మల్లేశం వరంగల్ జిల్లా అధ్యక్షులు జింకల కొమ్మాలు కీసర వెంకటేశ్వర్లు తూటి శ్రీనివాస్ పెంద్యాల



సదానందం బోల్లస్వామిఈర్ల నర్సింహా రాములు పెండ్యాల బిక్షపతి అల్లి రాజు స్వామి వేమ పెండ్యాల మునే%శ్% దర్ కుల పెద్దలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## 18వ అన్న ప్రసాద వితరణ మహోత్సవం



నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు ఆదివారం రోజున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా చేతుల మీదుగా అన్నదాన ప్రసాద వితరణ దాతలు తుమ్మ రజిత రమేష్ దంపతుల కుమారుడు సాయికిరణ్ జన్మదిన సందర్భంగా అమావాస్య శ్రీ ధర్మశాలి అన్నపూర్ణ అన్న ప్రసాద వితరణ సమితి, ముడుగుల భవ్య నరేష్ దర్షన్ సాయి జన్మదినం, శేషగిరిరావు శేషాంచమ్మ సాయి రెడ్డి పల్లి నివాసులు బ్రాహ్మణపల్లి సునీత సుమన్ వివాహ దినోత్సవ సందర్భంగా, మంచినీళ్ల సరోజన సోమయ్య దంపతుల కుమారుడు భార్గవ కృష్ణ జన్మదిన సందర్భంగా మదనపల్లి రమాదేవి సత్యనారాయణ కొండపర్తి రమ్యకృష్ణ రవికుమార్, బైరబోయిన రాణి అయిరేష్ భానాపురం నివాసితులు గా నూతన వస్త్రాలు స్వీకరించి దేవాలయ వంటశాల బృందం లక్ష్మి గోపీ సుమన్ ల బృందం తయారు చేసిన నైవేద్యం శిరస్సుపై స్వీకరించి ఆలయ ఆవరణలో పదునెట్టాంబడి యందు స్వామి వారి విగ్రహానికి జ్యోతులు వెలిగిస్తూ ఆలయ అర్చకులు ప్రాన్స్, శివ, తివారి ల పూజ నిర్వహణలో దాతల నామ గోత్ర అతో పూజలు నిర్వహించగా 18 మెట్లపడి జ్యోతులు వెలిగిస్తూ నైవేద్యం స్వామివారికి ఆరగింపు చేయగా మంగళ హారతి అక్షింతల ప్రదక్షిణలో స్వామివారి కృపకు పాత్రులు అయి ఆశీర్వాదం తీసుకొని మాలధర స్వాములకు భక్తులకి స్వామివారి నైవేద్య అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. తదుపరి మాలధార స్వాములు ముద్దుల మాల చేతిలో ధరించి అన్నదాత సుఖీభవతో వారి కుటుంబ బంధుమిత్రులు వారి వ్యాపారాలు ఆర్థిక ఆరోగ్య సర్వేజన సుఖినోభవంతు శరణ కీర్తనలతో భక్తులను ఆనంద పరవశింప చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ... రేపు డిసెంబర్ 2 సోమవారం ఉదయం 10:30 కి పుష్పాభిషేకం దివ్య పడిపూజ దాతలు మాల సుజాత కనకయ్య దంపతుల కుమారులు రవి సరిత కుటుంబ బంధుమిత్రులను ఆశీర్వదిస్తూ సమయపాలనతో పడిపూజ విజయవంతం చేయాలని మాలధర స్వాములని భక్తులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ మరియు మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య దొడ్డ వేణు మల్యాల రాజు పాలకుర్తి శ్రీను పజలపెల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్, పిన్న రామనాథం,ఆకుల ప్రభాకర్, శ్రీరాం కిరణ్, బండారుపల్లి చెంచారావు, భరత్, కపిల్ స్వామి గౌడ్ రావుల సతీష్ గిరగానిదుర్గేష్ గౌడ్ ఆలయ కమిటీ బృందం అర్చకులు గురుస్వాములు గుమస్తా దేశి రాములు శ్రీధర్ మర్రి రాజు దాతల బంధుమిత్రులు ఇతర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



మందమర్రి టౌన్, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక): పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 2001–22 లో పదోవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం అపూర్వంగా నిర్వహించారు. ఇన్ని ఏళ్ల తర్వాత ఉద్యోగాలు సంసార జీవితంలో బిజీగా ఉంటున్న వీరంతా ఒక్క చోటికి చేరి సందడి చేశారు. 80 మంది విద్యార్థులు ఒకే వేదిక మీద కలవడంతో కొందరు ఉద్వేగానికి లోనయ్యారు.

నాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి వారిని గౌరవించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, గురువులు, తల్లిదండ్రుల ఆశీస్సుల మేరకు వారి వారి స్థాయిలలో జీవితంలో స్థిరపడం జరిగిందని తెలిపారు. గురువులను, చిన్ననాటి స్నేహితులను ఒకే వేదిక మీద కలవడం తమకు చక్కటి ఉత్సాహంతో పాటు గర్వంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థుల తరఫున పాఠశాలకు తగిన సహాయక సహకారాలను తప్పక అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధాన చార్యులు రావుల సుధాకర్, మంచిర్యాల విభాగం అకాడమిక్ ఇన్చార్జి పుదారి సత్యనారాయణ, సరస్వతి విద్యా పీఠం మంచిర్యాల జిల్లా సహ కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, మంచిర్యాల విభాగ్ ఆడిటర్ తొగరి వెంటయ్య, ప్రస్తుత ప్రధాన చార్యులు కె శిరీష, సహాచార్యులు ఎం సింహాచలం, ఎం కృష్ణమాచార్యులు, ఈశ్వరి మాతాజీ, వి వేణుమాధవ్, డి నాగరాజు, బి శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, పాఠశాల సహచర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ..బీసీ రాజ్యాధికార సమితిలో చేరిన మెరుగు నాగభూషణం ..

### ..తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోపాటు జిల్లా కన్వీనర్ గా నియామకం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీతో పాటు గతంలో సర్పంచ్ గా పనిచేసిన మెరుగు నాగభూషణం క్షేత్ర స్థాయిలో బీసీ రాజ్యాధికార సమితి చేపడుతున్న బీసీ నాయకత్వ బలోపేత కార్యక్రమాల సమావేశాల పట్ల ఆకర్షితులై మన వ్యవస్థను ముందుకు నడిపించాలని అనే ఉద్దేశంతో నేడు హైదరాబాదులోని కేంద్ర కార్యాలయం నందు బీసీ రాజ్యాధికారసమితి నందు చేరడం జరిగింది అని నాగభూషణం అన్నారు బీసీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ నాగభూషణం అనుభవాన్ని పరిగణంలోకి తీసుకొని వారిని రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గా మరియు తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమించడం జరిగిందని అన్నారువ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ మరియు గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

- రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్ లో అమ్మకుండా చర్యలు
- లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లి లో బహిరంగ సభ
- 10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి
- రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-01 (తెలంగాణ పత్రిక): ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ %  ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు.పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని,హోరైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని, గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్,రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్కూలు యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలకే ఇవ్వాలి

### - మేరు కులస్తులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి మార్చాలి
### - వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్ మేరు

వరంగల్ డిసెంబర్1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) మేరు సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం వరంగల్ ఎల్లంబజార్ లోని మేరు భవన్( శ్రీరామ మేరు భజన మందిరం ) లో జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు మాట్లాడుతూ..... మేరు కులస్తులు చాలా బీదరికంలో ఉన్నారని, తమ కులవృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాల ద్వారా మేరు కులస్తులకే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేరు కులస్తులు టైలర్ పనిలో కంటి సమస్యలు ఎదుర్కొంటున్నందున 50 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని, నిరుపేద మేరు కులస్తులకు ప్రభుత్వం జుకీ, పెద్ద మేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, మేరు కులాన్ని బీసీ డీ నుంచి బిసి ఎ లోకి మార్చాలని కోరారు. వరంగల్ లోని టెక్స్టైల్ పార్కులో మేరు కులస్తులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మేరు టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని,ప్రభుత్వం బ్యాంక్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, వరంగల్ జిల్లాలో మేరు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం ముఖ్య సలహాదారులుగా సంఘ రాజయ్య స్వామి,బోలకొండ రవితేజ,గట్ల నాగేశ్వర్ రావు ను, జిల్లా లీగల్ అడ్వైజర్ గా రాయబారపు భిక్షపతి ని నియమించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మేరు సంఘం ప్రధాన కార్యదర్శి దోమకొండ



శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, నందగిరి రజనీకాంత్, పెండ్యాల శ్రీధర్, కార్యదర్శులు గట్ల కృష్ణ, సంఘ సంజీవ, రామగిరి యాదగిరి, అడప నరసింగరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కర్నె రవీందర్, రామగిరి గురునాథ్, సోమశివకుమార్, వరంగల్ పట్టణ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఓడపల్లి వీరన్న, గూడూరు బాలాజీ, వరంగల్ మండల అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు సోమ మధుకర్, బోలకొండ కృష్ణ ,మహిళా కోశాధికారి సోమ లక్ష్మి , వరంగల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సుధాకర్, కర్నే వాసుదేవ్ , ఓడపల్లి ప్రభాకర్, వోడపల్లి సర్వేశ్వర్, సోమ అశోక్, నోముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు

### మండల విద్యాశాఖాధికారిబైరి సరళ

నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట మండల కేంద్రం లోని ఎం.ఆర్.సి.కార్యాలయంలో మండలం లోని అన్ని పాఠశాలలు విద్యార్థులకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ వారి ఆధ్వర్యం లోమండలం లోని అన్ని పాఠశాలలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. 5వ తరగతి నుండి 7 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు భారతదేశ అభివృద్ధి లో రైతుల పాత్ర,అలాగే 8,9,10 చదువుతున్న విద్యార్థులు నీవు ముఖ్యమంత్రి అయితే ఏమి చేస్తావు ఈ అంశాలపై విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ. ఓమాట్లాడుతూ... విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని పోటీతత్వం ను పెంచుకోవాలని తెలిపారు. ఇలాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈరోజు జరిగిన మండల స్థాయి పోటీల్లో విజేతలు అయిన వారు జూనియర్ విభాగంలో ప్రధమ బహుమతి ఆర్.కిశోర్ (6వతరగతి) హైస్కూల్ ఉప్పరపెల్లి ,ద్వితీయ బహుమతి బి. మోక్ష (7వ తరగతి) కె.జి.బి.వి చెన్నారావుపేట.అలాగే సీనియర్ విభాగంలో ప్రధమ బహుమతి ఆర్.కీర్తన (9వతరగతి) ఉప్పరపెల్లిహైస్కూల్ ,ద్వితీయ బహుమతి డి స్వాతి( 10 వతరగతి),కె.జి.బి.వి చెన్నారావుపేట పాఠశాలల విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. ప్రధమ,ద్వితీయ బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు ఎం.ఈ. ఓ షీల్డ్ లను అందించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ లోని శంభునిపేట హైస్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఈరోజు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న అందరి విద్యార్థులకు బహుమతులు ను ఎం.ఈ.ఓ. అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, శౌరీలు, పల్లవి,మంజుల మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది స్వప్న, అశోక్ ,యాదగిరి సీఆర్పీ లు సంపత్,బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



# ..భారీగా తరలి వెళ్లిన హలో మాల చలో హైదరాబాద్..




(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వాసులు హలో మాల చలో హైదరాబాద్ జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం దోసల చంద్రం మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్లు కాపాడుకుందాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి అనగా జూన్ 2 2014 నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పథ కాల వారిగా లబ్ధి పొందిన 59 షెడ్యూల్డ్ కులాల వారిగా వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి అత్యున్నత న్యాయస్థానాల్లో సుప్రీంకోర్టు హైకోర్టు జిల్లా కోర్టులో కూడా ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలిలిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర మాట్లాడుతూలి ఎస్సి కులాల వార్షిక ఆదాయ పరిమితిని రూపాయలు 12 లక్షల పెంచాలి హైదరాబాదు నగరంలో మాలలకు ఆత్మగార భవనం కోసం 10 ఎకరాల స్థలం కేటాయించి 10 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టాలి అలాగే ఎస్సి ఉప కులాలైన నేతకాని మాల దాసరి మహరి తదితర కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలి. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదు కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలి. కారంచేడు సంఘటనలో మాదిగ సామాజిక వర్గంపై కమ్మ సామాజిక వర్గం ఉమ్మడిగా దాడి చేసి ఊచకోత కోస్తే మాదిగ సోదరులకు అండగా నిలిచి నిందితులకు శిక్ష పడేలా మాలలు ఉద్యమం చేశారు ఈ ఉద్యమం కేవలం ఆంధ్రప్రదేశ్ కు. మాత్రమే పరిమితం కాలేదు కారంచెడు ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రభావితం చేసింది ఫలితంగా దళితులకు ప్రత్యేక రక్షణ చట్టం 1989లో ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ చట్టం సాధించుకోవడం జరిగింది ఇదే దళిత ఉద్యమం బీఎస్పీ బహుజన్ సమాజ్ పార్టీ రూపంలో రాజ్యాధికార దిశగా వెళుతున్న క్రమంలోనే రాజ్యాధికార ఉద్యమాన్ని అణచివేయడానికి వేయడానికి కమ్మ సామాజిక వర్గంలోని కొందరు స్వార్ధపరులు మందకృష్ణ మాదిగలు ముందు పెట్టి పావుగ వాడుకొని దళితులను వర్గీకరణ పేరుతో చీల్చి తమ రాజకీయ పబ్బం గడుపుతున్నారనిజై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పూసల చంద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

దోసల ఉపేంద్ర మండల అధ్యక్షులు లక్కం బాబు మల్యాల రాజవీర్ మాలల ఐక్యవేదిక నాయకులు బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ దోసల రాజు తోడేటి సుదర్శన్ టేకుమల్ల బాలయ్య దోసల వికాస్ బాబు టేకుమల్ల రాజు బండ నవీన్ జీడి మల్లేశం జీడి రమేష్ తుమ్మల శంకర్ టేకుమల చక్రధర్ దోసల రామచంద్రం మల్లేశం గాదం బాల్ నర్స్ కత్తిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగాన్ని తెలంగాణ ప్రజలు మరిచిపోరు డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక):తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు, తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్న త్యాగమూర్తి, కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ త్యాగాన్ని యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరిచిపోరని డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కిష్టయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం గజ్వేల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని కిష్టయ్య చేసిన త్యాగనికి వెలకట్టలేమని, ఆయన ఆశయ సాధనకోసం అంతా కృషిచేయాలని అన్నారు. ఇందిరా పార్క్ వద్ద గజ్వేల్ మాజీ శాసనసభ్యులు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా కిష్టయ్య విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో



పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండలంలో 30 పడకల ఆసుపత్రికి ఆమోదం

### రూ. 13.5 కోట్లతో ఆస్పత్రి నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు -మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి (అనసూయ) సీతక్క కృషితో, 30 పడకల ఆసుపత్రి కల నెరవేరడం తో, ఉమ్మడి కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. తదానంతరం మంత్రి సీతక్క చిత్రపటానికి మండల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, మండలాలలోని జిల్లా నాయకులు, మండల సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, మాజీ సర్పంచులు, సహకార సంఘం చైర్మన్, మాజీ చైర్మన్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, యువజన నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీల బహుమతుల ప్రధానం



**-మండల విద్యాధికారి రాజయ్య.**

సుల్తానాబాద్,డిసెంబర్-01 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ఏ.రాజయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవం అంశంపై పాఠశాల విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలుగా నిలిచిన వారిలో ప్రథమ బహుమతి ఏ.జశ్విత 9 వ తరగతి, ద్వితీయ బహుమతి ఏ.సాత్విక 8వ తరగతి, మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికలు సుల్తానాబాద్, తృతీయ బహుమతి డి.శ్రీనిధి 10 వ తరగతి ఆదర్శ పాఠశాల గర్రెపల్లి, విజేతలుగా నిలిచారు. వీరికి మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, డి.సురేష్,వి.లక్ష్మణ్ రిటైర్డ్, వేగోళం తిరుపతి,వి.సదానందం, వి.కిరణ్ కుమార్,సి ఆర్ పి లు పాల్గొన్నారు .

## కిన్నెరసాని ప్రాజెక్టును పర్యటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేయండి



**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పాల్వంచ లోని కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు.కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని కలియ తిరుగుతూ మరింత అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ,సౌకర్యాలు కల్పించాలి పర్యాటకులను ఆకర్షించే విధంగా వెదురు బొంగు లతో కట్టడాలు చేయాలని కలెక్టర్ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టూరిజం, ఫారెస్ట్,కేటీపీఎస్ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం 2 కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక కొత్తగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) కొత్తగూడెంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2 కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన 2 కే రన్ లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ ఆటలను ఏదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటామని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల అమితాసక్తి ఉండేదని చెప్పారు. ప్రజలకు,యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు .ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు.. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ ఎం. పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కె.మహీధర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్. రాజేంద్రప్రసాద్, జి.యుగేందర్ రెడ్డి, కోశాధికారి పి కాశీ హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు,మట్టపర్తి రమేష్, జమలాపురం సత్యనారాయణ, ఇంద్రాల శ్రీధర్, ఇమామ్, నాగేంద్ర, మల్లికార్జున్, ఉదయ్ కుమార్, క్రీడల శాఖ సిబ్బంది తిరుమలరావు,లక్ష్మణ్ మరియు వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభా స్థలిని పరిశీలించిన మంత్రులు...

**- లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లి లో బహిరంగ సభ**

**- రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- ప్రైవేట్ రంగంలో వేలకోట్ల పెట్టుబడులు సాధిస్తూ యువత ఉపాధి కల్పించేలా కృషి**





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-01 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద లక్ష మందితో యువ శక్తి బహిరంగ సభ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఆదివారం పెద్దపల్లి మండలం రంగంపల్లి సబ్స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 2023 ఎన్నికలలో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తెలంగాణ రైతులు ఎస్సీలు ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని , స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండగ రోజు రైతుకు అవమానాలు ?...

**- ధాన్యం కేంద్రం పేరుతో కమిషన్ల దందాలు!**

**- పేరుకే కేంద్రాలు కానరాని సంబంధిత అధికారులు ?**

**- కేంద్రాలలో రైతన్నకు కనీస సదుపాయాలు నీల్ !**

**- మండల కేంద్రంలోని జాడ లేని మానిటరింగ్ అధికారి ?**

**- విజిట్ చేయమని ప్రశ్నిస్తే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేస్తా బెదిరింపులు**

**- రైతులను చులకన భావంగా మాట్లాడిన ప్రభుత్వ అధికారి**

**- కొందరు డైరెక్టర్ల చెప్పుచేతలలోని ప్రభుత్వ అధికారులు**

**- కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరులా ?**

**- కలెక్టర్లు ఆదేశాలిచ్చిన పనిచేయని కిందిస్థాయి అధికారులు**




అశ్వారావుపేట ఆర్సి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ పంట కోతలు సీజన్ మొదలయ్యి నెల రోజులు మొదలైనప్పటికీ ఆయా జిల్లా కలెక్టర్లు వివిధ శాఖల అధికారులను ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపట్టాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొందరు మాత్రం కలెక్టర్ ఆదేశాలను సైతం బికాతర చేస్తూ తూతూ మంత్రంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెట్టి గాలికి వదిలేశారు కొన్ని కేంద్రాలను ప్రారంభించిన సంగతి సైతం రైతులకు నేటికీ తెలియని పరిస్థితి కొన్నిచోట్ల కేంద్రాలకు తాళాలు వేసిన సందర్భాలు మండలంలో దర్శనమిస్తుంటాయి ఇటువంటి కేంద్రాలపై ప్రభుత్వ అధికారి మోనిటరింగ్ అధికారిని గత నెల రోజుల నుండి మానిటింగ్ చేయటం లేదని ప్రశ్నిస్తే నువ్వు నన్ను ప్రశ్నిస్తావా!నీపై కేసులు నమోదు చేస్తాను. ఖబర్దార్ ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకో!నీపై ఎస్సీ ఎస్టీ కేసులను నమోదు చేయిస్తా! మంత్రి నా మాట వింటాడు. ఎమ్మెల్యే నేను చెబితే చేస్తాడు. తస్మాస్తూ జాగ్రత్త? అంటూ అసభ్య పదజాలం కాకుండా రైతును సైతం చులకన భావనతో మాట్లాడిన ఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. మండల పరిధిలోని నారాయణపురం సొసైటీ నందు ఆసుపాక నారాయణపురం బచ్చు వారి గూడెం కాలనీ నందు సొసైటీ ఆధ్వర్యంలో మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఇట్టి కేంద్రాల్లోని ఆసుపాక బచ్చు వారి గూడెం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మచ్చుకైనా ఒక్క రైతు ధాన్యాన్ని కేంద్రానికి తరలించిన పాపాన లేదు దీనికి ప్రధాన కారణం కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతుల్లో అవగాహన లేకపోవడంతో కొందరు దళారులు గ్రామాల్లో భారీ వాహనాలలో ధాన్యం కొనుగోలు కొంటాం! ధాన్యం తీసుకుంటాం ! తక్కువ ధర అయినా వెంటనే చెల్లిస్తాం ! అంటూ తమ వద్దని ధాన్యాన్ని కింట 1300 నుండి 1400 రూపాయలకు కొనుగోలు చేసుకోవడంతో చేసేదేమీ లేక ప్రభుత్వ రైతులు దళారులకే ధాన్యాన్ని కట్టబెట్టేస్తున్నారు దీనికి ప్రధాన కారణం నారాయణపురం సొసైటీ పరిధిలోని ఆసుపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి తాళాలు వేసి ఉండటమే ప్రధానాంశం అంతేకాకుండా గుమ్మడవల్లి గ్రామంలోని ఎక్కువ ధాన్యం సేకరణ ఉన్నప్పటికీ కొందరు సొసైటీ డైరెక్టర్లు కావాలని బచ్చు వారి గూడెం పంచాయితీలో చాటున ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాట్లు చేయటమే ప్రధానాంశం ఇటువంటి సంఘటన వల్ల నారాయణపురం సొసైటీ నందు ధాన్యం సేకరణ పూర్తిగా సేకరించలేదని స్పష్టంగా కనిపిస్తుంది ఇటువంటి దానికి కొందరు దళారులు ఆంధ్రాలోని ధాన్యాన్ని తక్కువగా కొనుగోలు చేసి రాత్రి సమయం నందు నారాయణపురం సొసైటీకి తరలించి విక్రయాలు అర్పిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం గుమ్మడవెల్లి సమీపంలో ఉన్న మేడిపల్లి సమీపంలో ప్రభుత్వ అధికారులు చెక్పోస్టును ఏర్పాటు చేసినప్పటికి కొందరు అధికారులతో నారాయణపురం దళారులు కుమ్మక్కై ఆంధ్ర ధాన్యాన్ని తెలంగాణలోకి అనుమతిస్తున్నారని విశ్వసనీయ సమాచారం ఏది ఏమైనా దాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు గానీ రైతులకు తాగుటకు మంచినీరు కానీ కూర్చొనుటకు కుర్చీలు గాని బల్లలు గాని ధాన్యాన్ని ఆరబెట్టుకున్నట్టుకు బరకాలుగాని రైతులకు అందుబాటులో లేవని స్పష్టంగా కనిపిస్తుంది ఇటువంటి విషయంపై నారాయణపురం సొసైటీ పరిధిలోని ఉన్న మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మానిటింగ్ అధికారిని వై సెవెన్ దినపత్రిక ప్రతినిధి ప్రశ్నించగా నన్ను నీవు అడుగుతున్నావా! ఖబడ్దార్ ? నీపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేపిస్తాను. ఎమ్మెల్యే నా వాడు! మంత్రి నాకు తెలిసిన వాడు! నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకో.? అంటూ మాట్లాడటం అటువంటి ప్రదేశంలో ఉన్న రైతులను సైతం ఆశ్చర్యకరాన్ని గురిచేసింది తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క రైతు సైతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులకు గురి కావద్దని కలెక్టర్లు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొందరు అధికారులు మాత్రం ఆయా సొసైటీ పరిధిలోని ఉన్న డైరెక్టర్ ముడుపులకు కొందరు అధికారులు దాసోహమై రైతులను పట్టించుకునే పరిస్థితి కనపడటం లేదని తేటతెల్లమవుతుంది ఏది ఏమైనా అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం సొసైటీ పరిధిలోని ఉన్న ఆసుపాక మరియు బచ్చు వారి గూడెం గ్రామ సమీపంలో ఏర్పాట్లు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల లేక వెలవిలాడిపోతున్నాయి రెండు కేంద్రాల నందు అధికారులు సైతం కనిపించకపోవడం దురదృష్టకరంగా మారింది దీనికి ప్రధాన కారణం మంత్రులు ఎమ్మెల్యేలు తెలుసు అని రైతులను బెదిరించటం ప్రధాన కారణం అని స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా రైతులు కోసం ప్రశ్నించిన మీడియాపై చిందులు వేసిన మోనిటింగ్ అధికారులు వెంటనే విధుల నుండి తొలగించాలని రైతుల కోసం ప్రశ్నిస్తే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేస్తానని బెదిరించడం భావ్యం కాదని ఇటువంటి వారిని ఉద్యోగాల నుండి పూర్తిగా తొలగించే విధంగా జిల్లా కలెక్టర్ స్పందించాలని సొసైటీ సభ్యులు కోరుకుంటున్నారు. ఇట్టి విషయంపై జిల్లా డిసిఓ కిషోర్ చరవాణి ద్వారావివరణ కోరగా మీరు ఇరువురు సంభాషణ కొన్న విషయం మా దృష్టిలో లేదని ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేయటం లేదని తమరు తెలిపినందున అట్టి విషయంపై తగు చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది

### భుఖ్య అమర్ సింగ్ ఆసుపాక...



**నాకు వ్యవసాయం ఎకరం నుండి మూడు ఎకరాల వరకు ఉంది పంట చేను చేతుకొచ్చి ఉండటం వాతావరణంలోని మబ్బులు చూసి భయంతో చేనును కోయటం ఆపాను ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఎవరు కనిపించకపోవడంతో ఏం చేయాలో తెలియడం లేదు కేంద్రం వద్ద రోజు తాళాలు వేసే ఉంటున్నాయి మేము ఎవరికి చెప్పుకోవాలి మా బాధ అంటూ తన బాధను వ్యక్తం చేశాడు**

### వెంకటేశ్వరరావు గుమ్మడివల్లి గ్రామం...



**ప్రతి సంవత్సరం గుమ్మడివెల్లి గ్రామంలో విశాలమైన ప్రదేశంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్మిస్తుంటారు కానీ ఈ సంవత్సరం మాత్రం బొచ్చు వారి గూడెం పంచాయతీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్మించి నెలలో నెల రోజులు కావస్తున్న నేటికీ మాకు ఎవరు ధాన్యం కొనుగోలు కేంద్రం బచ్చువారిగూడెం పంచాయతీలో నిర్మించారని తెలిపిన అధికారి గాని సొసైటీ వారు గాని తెలపలేదు నేను 5 ఎకరాల వ్యవసాయం చేసుకుంటున్నాను పంట ధాన్యం చేతుకొచ్చింది ఎక్కడ యార్డులో పోయాలో తెలియక తికమక పడుతున్న సందర్భంలో రోడ్డు పక్కన చిన్న ఫ్లెక్సీ ఒకటి కనిపించింది ఇది నిజంగా ప్రభుత్వ అధికారులు నిర్మించిన ధాన్యం కొనుగోల కేంద్రమే అని ఇక్కడకు వచ్చి చూసేసరికి అధికారి గాని ధాన్యం ఆరబోసిన ఆనవాలు గాని కనిపించలేదు అసలు గుమ్మడి వెల్లి గ్రామంలో ఎక్కువ ధాన్యాన్ని సేకరించి అధికారులు ఈ సంవత్సరం బచ్చువారిగూడెంలో నిర్మించడం గల కారణం ఏమిటో తెలియదని వెంకటేశ్వరరావు తన వివరణ మీడియా ముఖంగా తెలిపారు**

# ఎస్ఆర్ ఒకేషనల్ విద్యార్థులచే ఎయిడ్స్ డే ర్యాలీ...

నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులచే డిసెంబర్ 01 వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్ కుమార్ విద్యార్థులచే సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ... ఒకరికంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్త మార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిల వల్ల, ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. కాబట్టి అందరూ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. తదనంతరం ర్యాలీ లో విద్యార్థులు నినాదాలు చేస్తూ ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లయన్ ప్రవీణ్, కళాశాల లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, రమేష్, కుమార్, దేవ్ సింగ్, సునీత, షారోన్, సూరయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# 111వన్ ప్రభుత్వ భూములో రియల్ ఎస్టేట్ దందాలను ప్రభుత్వ అధికారులు ఆపాలి



నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట డిబిఆర్పి కార్యాలయంలో నర్సంపేట డిబిఆర్పి నియోజకవర్గ ఇన్చార్జి గణిపాక అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి డిపిఆర్పి రాష్ట్ర కమిటీ మెంబర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎలిగేటి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై నర్సంపేట పట్టణంలోని త్రిబుల్ వన్ సర్వేనెంబర్ ప్రభుత్వ భూములలో జరుగుతున్న రియల్ ఎస్టేట్ దందాలు ప్రభుత్వ అధికారులు నిలిపివేయాలని ఈనెల ఐదు తారీఖున పాత ఎంఆర్ఓ ఉన్న ఆఫీసులో డిపిఆర్పి వారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాలు మరియు కలిసొచ్చే పార్టీలతోనే జరిగే రౌండ్ సమావేశానికి ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు అదేవిధంగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసం సాంబయ్య .ఈ సమావేశంలో పాల్గొని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా అధికారులు చూడాలని స్పెషలాఫీసర్ ఆర్డిఓ ప్రభుత్వ భూములు పర్యవేక్షించాలని ఐదో తారీకు రౌండర్ సమావేశానికి పూర్తి మద్దతు తెలుపుతూ ఉన్నారు, డిబిఆర్పి వరంగల్ జిల్లా నాయకులు రాపర్తి జగన్నాథం నర్సంపేట ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ మాఫియాలు సదన్ చేస్తుంటే ఆ వెంచర్ చేసేవారు ఇచ్చే మామూలు తీసుకొని ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు వాటికి అనుగుణంగా ఈనెల 5న జరిగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరినారు.మహిళా నాయకురాలు గండికోట సమ్మక్క ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వము వాటిని సర్వే చేసి ఆ భూములు దళితులకు కాటాయించాలని కోరడం జరిగింది.

# దశ దిన కర్మ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మండలం గురిజాల గ్రామ స్టార్ యువ సేన యూత్ సభ్యుడు దాసరి రాజు తల్లి దాసరి గౌరమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యాన్ని అందించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో బి జె వై ఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్ , స్టార్ యువ సేన యూత్ నాయకులు చిన్నాపెల్లి దిలీప్ , దుదేల అశోక్ , ఆముదాల సతీష్ ,చిన్నపెల్లి నగేష్ , పాకల రమేష్ , చిన్నపెల్లి శ్రీకాంత్ , పుంజల సురేష్ , ఆముదాల రమేష్ , తాటికాయాల మహేందర్ , మైస్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధికి ఫారెస్ట్ అధికారులు సహకరించాలి

**- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడం, గంగారం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో, కొత్తగూడ, గంగారం మండలాలలోని, గ్రామాల అభివృద్ధికి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. నూతన రహదారుల నిర్మాణ పనుల మంజూరు కోసం, ములుగు ఎమ్మెల్యే, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క ఎంతో శ్రమపడి, సరైన రహదారులు లేక గిరిజన ప్రజలు పడుతున్న నరకయాతనల నుండి విముక్తి కలిగించేందుకు, గిరిజన ఈ రెండు మండలాల అభివృద్ధి కొరకు, ప్రత్యేక శ్రద్ధను కనబరిచి, నూతన రహదారులు మంజూరు చేయించారు. ఇట్టి అభివృద్ధి కి మూలాలైనా, నూతన రహదారుల నిర్మాణానికి అటవీ శాఖ అధికారులు ఆటంకాలను కలిగించకుండా, అన్ని విధాలుగా సహకరించి, అభివృద్ధికి దోహదపడాలని, రెండు మండలాలు అభివృద్ధి పదంలో, ములుగు జిల్లాలోనే ముందువరుసులో ఉండటానికి, అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించిన వారుగా అటవీశాఖ అధికారులు, కొత్తగూడ, గంగారం మండల ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. అందుకోసం పత్రిక ముఖంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు అటవీశాఖ అధికారులు ఆటంకాలు కలిగించకుండా, రహదారుల నిర్మాణ పనులు వేగవంతముగా పూర్తి అవడానికి సహకరించాలని వేడుకున్నారు.

# ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి గిద్దె రామ నరసయ్య కళాబృందం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రత్తి రామ్ తండ, నైనాల,పార్వతమ్మ గూడెం గ్రామాలలో ఆటపాటలతో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న,ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాల గురించి వారి ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో కళాకారులు గిద్దె రాంనర్సయ్య, బక్కి యాదయ్య, గౌరారపు యుగేందర్, చారు వెంకటేష్, ఉప్పరి సురేష్, బోడ పరమేష్, పందుల బుచ్చయ్య పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**- ఏడుగురు పందెం రాయుళ్ల అరెస్ట్**
**- పరారిలో మరికొంత మంది**
**- 13 పందెం కోళ్లు ,60 కత్తులు, 05 మొబైల్స్, 6530/- నగదు స్వాధీనం.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-01 (తెలంగాణ పత్రిక): రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి కాపుల పల్లి గ్రామ శివారు లో రహస్యంగా డబ్బులు పందెం గా పెట్టి కొంత మంది పందెం రాయుళ్లు పందెం కోళ్లతో పందాలకు పాల్పడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్, సిబ్బంది తో కలిసి ఆకస్మిక దాడి చేసి పందెం పెట్టుకొని కోడిపందాలు ఆడుతున్న తాళ్ల.రాములు, యాదగిరి. అనీల్, రావుల. మధునయ్య, బి. వెంకటేష్, మూల.మహేందర్,బుడగడ్డ. నర్సయ్య,మైదంపల్లి రవితేజ అనే ఏడుగురు నిందితులను పట్టుకోవడం జరిగింది. నిందితుల వద్ద 13 పందెం కోళ్లు, 60 కత్తులు, 05 మొబైల్స్,6530/- నగదు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు నిందితులను తరలించడం జరిగింది. మరి కొంతమంది పరారీలో ఉన్నారు.

# ఆహారంలో నాన్యత ప్రమాణాలు పాటించాలి...



తెలంగాణ పత్రిక డిశంబర్ 1,(ములుగు జిల్లా ప్రతినిధి ) దేశ భవిష్యత్తు కర్మాగారాలు గురుకులాలని అందులో మానసికంగా,శారీరకంగా దృఢంగా తయారు చేయాలని ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగాజ్యోతి,ములుగు నియోజక వర్గం లో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చేపట్టిన గురుకుల బాట కార్యక్రమాన్ని ఆమె బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దమ్మ.రమేష్,బిఅర్ యస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. అందులో భాగంగా ములుగు మండలంలోని సోషల్ వెల్ఫేర్ జాకారం, రెసిడెన్షియల్ పాఠశాల బండారుపల్లి లను ఆమె సందర్శించారు. ఈ మేరకు విద్యార్థుల సమస్యలను వారికి ప్రభుత్వం అందిస్తున్న వసతులను గురించిఅడిగితెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో పారిశుధ్యం లోపించిన చోట ఆమె బిఆర్ఎస్ నాయకులతో కలిసి బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశు ధ్యంసరిగానిర్వహించాలని లేనిపక్షంలో విద్యార్థులు అనారోగ్యం బారిన పడతారని అక్కడి పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు.అంతరం విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూవిద్యార్థుల ఆహారం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులు కస్మోటిక్స్, దుప్పట్లు సరిగా అందడం లేవని తెలపడం చాలా బాధాకరమని విద్యార్థులను ప్రభుత్వం తమ కన్నా బిడ్డల్లా చూసుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయాన్ని ప్రభుత్వం మర్చిపోకూడదని, విద్యార్థులకు నాన్యమైన భోజనం అందించడం ప్రభుత్వ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. గురుకులాల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండాచూసుకోవాలని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది మెరుగైన సమాజం కోసం విద్యార్థులకు గురుకులాల్లో ఎటువంటి సమస్య లేకుండా విద్యార్థులు కేవలం విద్యపైనే శ్రద్ధ ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవిందు నాయక్,జాకారం మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల అధ్యక్షుడు పాలపూ శ్రీనివాస్,విజయ్ రాం నాయక్,అన్న తిరుపతి,గండి కుమార్,రాసమల్ల సురేందర్,మహేష్,బుక్య జంపన్న,ఆదిరెడ్డి,రాజేందర్,స్వరూప, బి అర్ యస్ వి కాకతీయ విశ్వవిద్యాలయం నాయకులు కొనుకంటి ప్రశాంత్, సాయిని రాకేష్, కొమరం సిద్దు,సాధబోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ కు తరలిన మాలలు..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 1: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నుంచి సికింద్రాబాద్ మాలల ఆత్మగౌరవ సభకు జెఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ ల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సులకు జెండా ఊపి ప్రారంభించి తరలి వెళ్లారు. మండలం నుంచి పలు బస్సులలో భారీగా సభకు వెళ్లారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల మాల మహానాడు నాయకులు కార్యకర్తలు మాలలు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున నటుడు శ్రీకాంత్



జగిత్యాల,డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని హీరో శ్రీకాంత్, నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్ దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.వారికి అర్చకులు స్వామి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని హీరో శ్రీకాంత్ అన్నారు..

# నెల్లికుదురులో పోలీస్ కిష్టయ్య వర్ధంతి...



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు డిసెంబర్ 1: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసుకున్న పోలీస్ కిష్టయ్య వర్ధంతి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ఎస్ఐ చిర్ర రమేష్ బాబు,మెప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య,యువజన నేత దుస్స యాకయ్య తదితరులు కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిష్టయ్య త్యాగనిరతిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాపారావు,మదన్ లాల్,భవానీ ప్రసాద్,చందు రాజు,యాకిరెడ్డి,శివ సాయిగౌడ్, సాగర్ గౌడ్ ముదిరాజ్ నాయకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధులకు 50 దుప్పట్ల పంపిణీ...

**- భద్రతా దళ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా**
**- వివేకానంద వాకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబరు 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఆదివారం రోజు దేశ సరిహద్దుల్లో విశ్వాసపాత్రులైన భద్రత దళ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా, వివేకనంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చలికాలం తీవ్రతతో ఈదురు గాలులు తీవ్రంగా వీస్తున్న తరుణంలో, నిరుపేద వృద్ధులకు 50 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆరె వీరన్న, గౌరవ అధ్యక్షులు చీర బిక్షపతి, కోశాధికారి జూల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్, సలహాదారులు చెల్పూరి వెంకన్న, అసోసియేషన్ సభ్యులు సమ్మయ్య, మంగీలాల్, రవి, చొక్కా రావు, వీరన్న, రాంబాబు, రవి, వీరన్న, క్రాంతి, కుమార స్వామి, రాజు, నారాయణ, సంతోష్, జగన్, నవీన్, జుంకీలాల్, నరేష్, నిమ్మల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ పునరుద్ధరింప దగిన శక్తి వనరులు అనే అంశం మీద ఆదివారం కేసముద్రం మండల స్థాయి వ్యాసరచన పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన ఎం.డి. అఫ్ర నిఖ?త్ మొదటి స్థానం సాధించినట్లు, ఈ విద్యార్థిని ఈనెల 2 వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు, స్వీట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య, మండల విద్యావనరుల కేంద్రం ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, సుష్మ, మోహనకృష్ణ, రామరాజు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు పెద్దపీట....

**- మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులను సంప్రదించాలి**
**- నూతన చట్టాల్లో మహిళలకు మరింత రక్షణ**
**- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక): మౌనం వీడితే మహిళా గెలిచినట్లేనని.. మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని..మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులను సంప్రదించాలి.. నూతన చట్టాల్లో మహిళలకు మరింత రక్షణ ఉందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా సెంటర్ల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని.. ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి. సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది నవంబర్ నెలలో (11/2024 ) వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు ఆదివారం సీపీ ప్రకటనలో వెల్లడించారు.

**- జిల్లాలోని గుర్తించిన 32 హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా**
**- ఈవెటీజర్స్ 25 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.**
**-25 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగింది.**
**- షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 176 సార్లు సందర్శించడం జరిగింది.**
**- షీ టీమ్స్ (26) వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.**
**- సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుందని**



**తెలిపారు.**

నూతన చట్టాలపై అవగాహన...

సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన లివెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.

### భరోసానిస్తున్న స్నేహిత మహిళా సపోర్ట్, భరోసా సెంటర్లు...

ఫోక్సో, లైంగిక వేధింపుల గురైన మహిళలకు, బాలికలకు భరోసా సెంటర్ భరోసానిస్తుంది. మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు అందిస్తున్నారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు, వారికి భరోసా కేంద్రం, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు. స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు నేటి వరకు (1721) వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి (1713) కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

### ఉపాధి శిక్షణ అవకాశాలు కల్పిస్తున్నాం..

మహిళా పోలీస్ స్టేషన్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ సెంటర్, భరోసా సెంటర్ కు కౌన్సిలింగ్ గురించి వచ్చే మహిళల ఉపాధి లేనివారికి ఉపాధి కలిగించడం గురించి పోలీస్ కమిషనర్ ఆసక్తిగల 82 మంది మహిళలకు సిద్దిపేట పట్టణం కోటిలింగాల టెంపుల్ ఆవరణలో ఉన్న ఆంధ్ర బ్యాంక్ యొక్క సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రంలో ఎంబ్రాయిడింగ్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిపై శిక్షణ ఇప్పించడం జరుగుతుందని సీపీ తెలిపారు.

## విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ పునరుద్ధరింప దగిన శక్తి వనరులు అనే అంశం మీద ఆదివారం కేసముద్రం మండల స్థాయి వ్యాసరచన పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన ఎం.డి. అఫ్ర నిఖ?త్ మొదటి స్థానం సాధించినట్లు, ఈ విద్యార్థిని ఈనెల 2 వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు, స్వీట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రామనర్సయ్య, మండల విద్యావనరుల కేంద్రం ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, సుష్మ, మోహనకృష్ణ, రామరాజు పాల్గొన్నారు.

## ఇటిక ట్రాక్టర్ కిందపడి కల్లుగీత కార్మికుడు మృతి



ముస్తాబాద్ డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల్ పోతుగల్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు చేపూరి కైలాసం తండ్రి పేరు నరసయ్య 60 సంవత్సరాలు కులం గౌడ్స్ ఆదివారం రోజున ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు పోతుగాల నుండి ఆవునూరు వైపు కళ్ళు చేయడానికి తన టీవీఎస్ ఎక్సెల్ బండి మీద వెళుతుండగా గోద నర్సయ్య భూమి వద్దకు చేరుకున్న సరికి ఎదురుగా ఒక ఇటుక ట్రాక్టర్ తో ఉన్న ఒక ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి చేపూరి కైలాసం టీవీఎస్ ఎక్సెల్ బండికి టక్కర్ ఇవ్వగా కైలాసం తలకు తలిగి కుప్పకూలాడు చేతులకి ముఖానికి గాయాలయ్యాయి అక్కడికక్కడే చనిపోయాడు. మృతుని కొడుకు చేపూరి సంతోష్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

# శాస్త్రీయ దృక్పథంతో విద్యను అభ్యసించాలి...

**- జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన సందర్శించిన కలెక్టర్ అద్వైత్ సింగ్ కుమార్.**

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్1( తెలంగాణ పత్రిక) రెండు రోజులపాటు అనంతరం మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ఇన్స్పైర్ ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు విద్యను అభ్యసించాలన్నారు ప్రదర్శనలు పొందిన జ్ఞానాన్ని జీవితంలో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి సుమారు పదివేల మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో కార్యక్రమాన్ని తిలకించారని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి పేర్కొనడం జరిగింది, ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు మరింత నైపుణ్యాల్ని విజ్ఞాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని సుస్థిరమైన అభివృద్ధి శాస్త్ర విజ్ఞానం ద్వారా సాధించగలమని ఏ దేశభక్తి అయిన ఆదేశా విద్యార్థులపై ఆధారపడుతుందని విద్యార్థులు ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణం పరిరక్షణ పై మరిన్ని ప్రాజెక్టులు చేయాలని ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు . ప్రత్యేక అతిథిగా విచ్చేసినటువంటి అడిషనల్ కలెక్టర్ లెనిన్ వర్క్ సెల్ టోప్ మాట్లాడుతూ బాల్యం నుండి విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా ఆదివారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మిల్లెట్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అనే అంశం మీద సైన్స్ సెమినార్లు నిర్వహించారు. వ్యాసరచన ప్రజా పాలన భజోత్సవంలో భాగంగా విద్యార్థులకు రెన్యువల్ ఎనర్జీ రిసోర్స్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ సందర్శించడం జరిగింది. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇన్స్పైర్ విభాగము మరియు, ఆర్ ఎస్ బి వి పి లో మరియు ఉపాధ్యాయ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది, ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు ఈసీజీ మందుల శ్రీరాములు వివిధ మండలాల ఎంఈఓ లు, వివిధ పాఠశాలల,



ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ , సంకా బద్రినారాయణ, బానోత్ శంకర్ , అంగోత్ రాందాస్ గురునాధరావు తదిత పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**- జ్ఞాపకాలను నెమరు వేసుకున్న 2008-09 విద్యార్థులు**

దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్01(తెలంగాణ పత్రిక):మండల కంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో 15 సంవత్సరాల ందర్భంగా పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగానిర్వహించుకున్నారు.2008- 09 సంవత్సరం సంబంధిత పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నేడు ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువులైన జోగు ప్రభుదాస్, రాజీ రెడ్డి, రాం చంద్రా రెడ్డి, మల్లేశం,పర్శరాంలు,శివకుమార్, నంద దేవీలను విద్యార్థులు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేమెంట్ అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. 15 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా పతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం పతినిత్యం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 2008-09 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఉన్నారు.

# కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేసిన గుర్తింపు కార్మిక సంఘం

**- కార్మికుల ఆకాంక్షలను నెరవేర్చని స్ట్రక్చరల్ సమావేశాలు**
**- సిఐటియు నాయకులు వెంకటస్వామి, రాజేందర్ లు**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):- ఇటీవల సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు కార్మిక సంఘం నాయకులతో కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల సమావేశంలో కార్మికులు ఆశించిన అంశాలను ప్రస్తావించకపోవడంతో కార్మికులతో పాటు రిటైర్డ్, కాంట్రాక్ట్ కార్మికుల నమ్మకాన్ని గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి నాయకులు వమ్ము చేశారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు విమర్శించారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ స్ట్రక్చరల్ సమావేశంలో ప్రస్తావించిన అంశాలు, కమిటీలు, చైర్మన్ పరిధిలో అంటూ దాటవేసిన పలు అంశాలపై అంగీకారం కుదిరిందని చెప్పడం సరైనది కాదన్నారు. అండర్ గ్రౌండ్ మెడికల్ అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాప్ కు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని అంగీకారం కుదిరినప్పుడు ట్రేడ్ మెన్, ఈపీ ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి వచ్చిన అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. కార్పొరేట్ లో జరిగినట్లుగానే ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశంలోనూ యజమాన్యంతో పూర్తిస్థాయిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు సమస్యలపై ఒప్పించలేకపోయారని ఆరోపించారు. చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లను అరా కోరగా యాజమాన్యం ఇస్తున్న సైతం పట్టించుకోవడంలేదని విమర్శించారు. సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ కొరకు గర్భిణీ స్త్రీలు మంచిర్యాల పట్టణానికి వెళ్లి వస్తూ, ఇబ్బందులు పడుతున్న పట్టించుకొనే నాదుడే కరువయ్యారన్నారు. కేకే 1 డిస్పెన్సరిలో రక్త పరీక్షలు, ఫిజియోథెరపీ సేవలు ఏర్పాటు చేసే చర్యలు చేపట్టాలనే డిమాండ్లపై సమావేశంలో చర్చించలేదని తెలిపారు. క్వార్టర్లు ఎక్కువగా ఉన్నాయని కేకే ఓసీపీ కార్మికులకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి చెల్లించకపోయినా, గతంలో ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా ఉండి, ఇప్పుడు గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటియుసి, యాజమాన్యంపై ఎలాంటి ఒత్తిడి చేయకపోవడం సరైనది కాదన్నారు. మరోవైపు కార్మికులు హెల్మెట్లు, బూట్లు, వస్తువులు భద్రపరచుకోవడానికి సేఫ్టీ లాకర్ లేక బైకులో పెట్టుకుంటున్న పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గనులపై జరుగుతున్న సేఫ్టీ, మైన్స్ కమిటీ సమావేశాల మినిట్స్ నోటీసు బోర్డుపై వేయడం లేదన్నారు. రిటైర్డ్ కార్మికులకు 11వ వేతనం



ఒప్పందం జరిగిన ఇప్పటివరకు రివైజ్డ్ పెన్షన్ అమలు కాక, చివరికి యూనియన్ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని అంటున్న, వారి సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటాను నవంబర్ 27న చెల్లిస్తామని చెప్పి, ఇప్పటివరకు వారి ఖాతాలో నగుదు జమ చేయకపోవడం సరైనది కాదని తెలిపారు. ఇప్పటికైనా గుర్తింపు సంఘం నాయకులు గనులలో పనిచేస్తూ, పని ప్రదేశాల్లో సమస్యలను తెలుసుకొని, పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, నాయకులు అలవాల సంజీవ్, జడల ప్రవీణ్, ఆదర్శ్, లింగాల రమేష్ లు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ మండల అధ్యక్షుడుగా వంతడుపుల హరీష్ నియామకం



చిగురుమామిడి,డిసెంబర్01 (తెలంగాణ పత్రిక): మండలంలోని సుందరగిరి గ్రామంలో భీమ్ ఆర్మీ జిల్లా నాయకులు ఎల్కతుర్తి జితేందర్ ఆధ్వర్యంలో భీమ్ ఆర్మీ చిగురుమామిడి మండల కమిటీ వేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమ్ ఆర్మీ జిల్లా ఇంచార్జ్ ఎల్కతుర్తి గణేష్ హాజరై చిగురుమామిడిమండల అధ్యక్షుడుగా వంతడుపుల హరీష్ ను ప్రకటిచడం జరిగింది. ఉపాధ్యక్షునిగా సాంబారి సురేష్ కార్యదర్శిగా తాటి పెల్లి చంద్రశేఖర్ లకు నియామక పత్రాలను అందజేశారు తదుపరి జిల్లా ఇన్చార్జి ఎల్కతుర్తి గణేష్ మాట్లాడుతు ఎస్సీ ఎస్టీ బీసీ లా హక్కుల కొరకు పోరాటం చేయాలని రాష్ట్రంలో దళిత బహుజనుల పై జరుగుతున్న దాడుల పై పోరాటం చేయాలని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అదేవిధంగా భీమ్ ఆర్మీ సిద్ధాంతాలను పాటించాలని క్రమశిక్షణమైన కార్యకర్తలను తయారు చేసుకోవాలని చూచించారు అనంతరం నూతనగా ఎన్నికైన మండల అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతు నా ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రెసిడెంట్ ఉప్పులేటి నరేష్, స్టేట్ సెక్రటరీ ఎనగందుల అనిల్ జిల్లా నాయకులు ఎలుకతుర్తి జితేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సమస్యల పక్షాన నిలబడుతు పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పని చేస్తానని



అన్నారు.ఈ కార్యక్రమంలో వంతడుపుల శ్యామ్,ఎనగందుల గిరిధర్, కృష్ణ,ఏనగందుల వరుణ్,బాబు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

నిజామాబాద్ జిల్లా .కోటగిరి మండలం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 1.కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం నాడు ఆర్యవైశ్య సంఘ కులస్థులందరు కలసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా కొండారాజు, ఉపాధ్యక్షులుగా బీడువా యోగేష్, కార్యదర్శిగా మాశెట్టి సాయికుమార్, కోశాధికారిగా ఒరగంటి లక్ష్మీరాజును ఎన్నుకున్నారు.కమిటీ సలహాదారులుగా నూకల రమేష్ మహాజన్, విజయ్ కుమార్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు పోల విటల్, మాశెట్టి నరసయ్య, పోల అశ్విని, మాశెట్టి నరేందర్, మా శెట్టి శ్రీనివాస్, గోరంటి నరేందర్ మాశెట్టి మహేష్, నాగేల్లి శ్రీనివాస్ బీడువా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల మహా ధర్నాను విజయవంతం చేయండి

మందమర్రి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):- దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ గణన చేపట్టాలని, చట్టసభల్లో బీసీ లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ ల రిజర్వేషన్లు పెంచాలని ప్రధాన డిమాండ్లతో డిసెంబర్ 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించు మహా ధర్నాకు బీసీలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఊదారి చంద్రమోహన్ గౌడ్ ల ఆదేశాల మేరకు చలో ఢిల్లీ వాల్ పోస్టర్లను ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 5న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని, అనంతరం డిసెంబర్ 6న అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఆరు శాతం ఉన్న అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 10 శాతం రిజర్వేషన్లు కల్పించి, 60 శాతం ఉన్న బీసీ లకు మాత్రం 15 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో బీసీ లు ఎంతగానో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు అన్యాయం చేస్తున్నాయని



విమర్శించారు. బీసీ ల ఉద్యమాలతో పాలక ప్రభుత్వాలు దిగిరాక తప్పదని తెలిపారు. బీసీ ఉద్యమకారులందరూ బీసీ జెండా పట్టి, డిసెంబర్ 5, 6న చలో ఢిల్లీ బాట పట్టి, బీసీ ల వాణిని, బాణిని ఢిల్లీలో వినిపించి, బీసీ ల సత్తాను, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తడిగొప్పుల రవీందర్, జాడ క్రాంతి కుమార్, జామల్పూరి సత్యనారాయణ, ఎం రామారావు, ఎండి ఇనుస్, బి ప్రసాద్, ఎం శ్రీనివాస్, కోరం రవీందర్ లు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కుమారస్వామికి సన్మానం

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబరు01 తెలంగాణ పత్రిక చిత్తశుద్ధితో అందరి మన్ననలను పొందారు పదవీ విరమణ పొందిన కుమారస్వామి ఇఇ సురేష్ బాబు చిత్త శుద్ధితో పనిచేసిన కుమారస్వామి అందరి ఆదరా భిమానాలతో పదవి విరమణ పొందడం అభినందనీయమని ఆర్ అండ్ బి ఇఇ సురేష్ బాబు అన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పదవి విరమణ పొందిన గోపరాజు కుమార్ స్వామిని అధికారులు, తోటి సిబ్బంది బంధువులు, మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. హసన్‌పర్తి మండల కేంద్రం 66 డివిజన్ కి చెందిన కుమారస్వామి ఆర్ అండ్ బి లో 37 సంవత్సరాలుగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి డిజిల్ రోడ్ రోలర్ గా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో మైళ్ళు రాళ్ళలో ఒకటని అన్నారు. అత్యంత నిజాయితీ, మంచి మనస్సు తో పనిచేసిన వారు పదవి విరమణ అనంతరం సుఖసంతోషాలతో గడుపుతారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో పదవీ విరమణ పొందడం కీలక ఘట్టమని అన్నారు. డిఇ రాజా పాండ్యా మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు పదవి విరమణ పొందిన కుమారస్వామి



ఆశయాలను,ఆదర్శాలను,సేవలను ఆకళింపు చేసుకోవాలని పేర్కొన్నారు. కుమార స్వామి తన సర్వీసు కాలంలో అనేక అవార్డులు పొందడం, ఆయన చేసిన సేవలకు నిదర్శనమని కొనియాడారు.అనంతరం విరమణ పొందిన కుమారస్వామి మాట్లాడుతూ తన సర్వీస్ కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ అండ్ బి ఏఇ జయశ్రీ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ కృష్ణయ్యకు ఘనంగా నివాళులర్పించిన నాయకులు

**- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బయ్యా స్వామి,పులి రజనీకాంత్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక)హనుమకొండ అదాలత్ ఆవరణలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు.హనుమకొండలోని ఆదాలత్ లో గల అమరవీరుల స్తూపం వద్ద వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్ష,కార్యదర్శులు బయ్యా స్వామి, పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేస్తున్నటువంటి ఉద్యమాన్ని చూసి, చల్లించిపోయి,తనంతట తానే కాల్చుకొని తొలి అమరుడయ్యాడని, అలాంటి మా ముదిరాజ్ ముద్దుబిడ్డ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అప్పుడే తన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.ముదిరాజు మహాసభ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ కృష్ణయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసే దిశగా



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ట్యాంక్ పందు పైన పోలీస్ కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బుస్సా మల్లేశం, చొప్పరి సోమయ్య,ఎన్నారై రాజకుమార్,దువ్వా నవీన్, చుంచు కృష్ణ, పిట్టల రమేష్, భయ్యా శోభన్, ఇప్ప సాంబమూర్తి, కోరబోయిన రవి,పులి విక్రం,ప్రభాకర్, రోగుల సతీష్,పుట్ట మహేందర్, సంగారబోయిన ఉమేష్, వాసు, రాజు,శేఖర్, శివ, దేవేందర్, హరికృష్ణ, అశోక్,గోపి,అనురాధ, మహేందర్, విజేందర్, నరేష్, కనకరాజు, రమేష్, చంద్ర, మధుసూదన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చలో పెరేడ్ గ్రౌండ్స్ మాల గర్జన...

**- తమ సొంత డబ్బుతో వాహనాలను ఏర్పాటు చేసుకొని తన హక్కుల కోసం**

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( డిసెంబర్ 01)రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న మాల సోదరులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాల సింహ గర్జనకు భారీగా తరలి వెళ్లడం జరిగింది.మండలంలోని ప్రతి గ్రామంలో గల మాల సోదరులుమాత్రమే సొంత డబ్బులతో వాహనాలను ఏర్పాటు చేసుకొని తరలి వెళ్లారు.తమ హక్కుల సాధన కోసం సికింద్రాబాద్లో నిర్వహించే సింహగర్జనకు ఖచ్చితంగా పాల్గొనాలని గ్రామ గ్రామంలోని పిల్లలు, పెద్దలు, మహిళలు ప్రతి ఒక్కరూ భారీగా తరలి వెళ్లడం జరిగింది. గత వారం రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలలో మాల మహానాడు కమిటీలు ఏర్పాటు చేసి సికింద్రాబాద్లో జరిగే సింహ గర్జనకు ప్రతి ఒక్కరిని పాల్గొనేలా చేయడం జరిగింది.మాల మహానాడు కమిటీ సభ్యులు



ముందుండి వివిధ గ్రామాలలోని మాలలు సింహగర్జనకు వెళ్లే విధంగా చేశారు దళిత సంఘాల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన పోలీస్ కానిస్టేబుళ్లు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి.తూప్రాన్ సిఐ రంగా కృష్ణ

వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్ 01 తెలంగాణ పత్రిక: తూప్రాన్ సర్కిల్ లో ఇటీవల నూతనంగా ఎంపికైన 12 మంది పోలీస్ కానిస్టేబుళు ఈ సందర్భంగా తూప్రాన్ సీఐ రంగ కృష్ణ కు నూతనంగా వచ్చిన పోలీస్ కానిస్టేబుళ్లు రిపోర్ట్ చేసి వీధుల్లోకి జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ లకు తమ విధుల పట్ల దిశ నిర్దేశం చేశారు. శాంతి భద్రతల విషయంలో ఎట్టి పరిస్థితిలో అవాంఛన్య సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్సై శివానందం మనోరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల పథకాలన్నీ మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితాలే

**- పెంచిన పెన్షన్ లను బకాయి లతో సహా వెంటనే చెల్లించాలి**

**- వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబరు 01:వికలాంగులు చేయుట పెన్షన్ దారుల పథకాలన్నీ మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితాలు అని పెంచిన పెన్షన్ల బకాయిలను సహా వెంటనే చెల్లించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబం నుండి మొదలుకొని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా శారీరకంగా మానసికంగా వివక్షకు గురవుతున్న వికలాంగుల వర్గాన్ని సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో అవకాశాలు అందించాలనే సంకల్పంతో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన వికలాంగుల హక్కుల పోరాట సమితి చేసిన పోరాట ఫలితాలే నేడు పాలకులు చెప్పుకుంటున్న ప్రభుత్వ పథకాలని అన్నారు.ప్రభుత్వం ఈ చేయూత పథకాలను ప్రచారాలకు వాడుకుంటూ అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ లను సంవత్సరకాలంగా ఇవ్వకుండా వికలాంగులు, చేయూత పెన్షన్ దారులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తున్నదని వెంటనే బకాయిలతో పాటుగా పెంచిన పెన్షన్ లను ఇవ్వాలని డిమాండ్



చేస్తున్నాం అన్నారు. బకాయిల తో పాటు పెంచిన పెన్షన్ లను సాధించడానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ లో మరో పోరాటానికి వికలాంగుల తో పాటు చేయూత పెన్షన్ దారులను సిద్దం చేస్తున్నామన్నారు.అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా, కోల బాలరాజు గౌడ్, అధికార ప్రతినిధి: సాయిలు, ఉపాధ్యక్షులుగా, ఎస్.కె, హుస్సేన్, ప్రచార కార్యదర్శిగా నరేందర్ , కామారెడ్డి పట్టణ అధ్యక్షులుగా , ఎస్.కె,నహీముద్దిన్, కార్యవర్గ సభ్యులు గా, స్వామి ,ఎన్, సుజాత , రాజయ్య , రాజు నర్సు,షేక్ ఫయాజ్లను ఎన్నుకొన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సత్తిగరి లక్ష్మి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ,బట్ట వెంకటరాములుమాదిగ, యాదయ్య మాదిగ,రాజనర్సు మాదిగ, నర్సింహులు మాదిగ, లావణ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు నీళ్లు వదిలేసినా అధికారులు గాలికి వదిలేసిన కాంట్రాక్టర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి డిసెంబరు 01 (తెలంగాణ పత్రిక) హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని ఎల్లాపూర్ గ్రామం 65వ డివిజన్ లో గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పల్లే దవాఖాన మంజూరైంది. అప్పుడు ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు పల్లె దవాఖాన పనులకు శంకుస్థాపన చేశారు. కానీ పనులు నిర్మాణ దశలోనే కాంట్రాక్టర్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల నిలిచి పోయినాయి. గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధికారులను కాంట్రాక్టర్ను సక్రమంగా పనిచేయాలని ప్రశ్నించడంతో పని వదిలివేశారు లక్షల రూపాయలతో ఈ పల్లె దావకాన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన దావకానను( నాణ్యత లోపాలతో ) ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రూల్స్ ప్రకారం పనిచేయండి అని గ్రామంలో ఉన్నటువంటి సంఘాలు పార్టీలు ప్రశ్నించకూడదా...??? ప్రస్తుతం తెలంగాణలో అధికారం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే. కె ఆర్ నాగరాజు ఎల్లాపూర్ పల్లె ధవాఖాన పనులు



ప్రారంభించ లంటే అధికారుల పై చర్యలు తీసుకుంటారో కాంట్రాక్ట్ ను వేరొకరికి ఇస్తారొ ప్రభుత్వ దావకానన్ను స క్రమార్గంలో పూర్తి చేసి ఈ పల్లె దావకానని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా స్థానిక గూడూరు మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, మండల వ్యవసాయ అధికారి ఎండి. అబ్దుల్ మాలిక్, స్థానిక గూడూరు మండల తహసిల్దార్ సంగు శ్వేతా లు సందర్శించారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు ఎఫ్ఏ 2. నిబంధనలు తప్పకుండా పాటించి ప్రభుత్వం ఇచ్చే 500 బోనస్ ను పొందాలన్నారు. అంతే కాకుండా వర్షాభావ సూచనలు ఉన్నాయి కాబట్టి, రైతులందరూ వరి ధాన్యంపై తాడిపత్రిలు తప్పనిసరిగా కప్పుకోవాలని అన్నారు.



# విధుల్లో చేరిన నూతన కానిస్టేబుళ్లు...

నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక): జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఉత్తర్వుల మేరకు ఇటీవల కొలువులు సాధించి ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ముగ్గురు కానిస్టేబుళ్లు ఆదివారం లోకేశ్వరం పోలీస్ స్టేషన్లో విధుల్లో చేరినట్టు ఎస్సై అశోక్ తెలిపారు. విధుల్లో చేరిన వారిలో ఒక మహిళా కానిస్టేబుల్ వినీత( బైంసా), ఇద్దరు కానిస్టేబుళ్లు లక్ష్మణ్( కుంటాల), ప్రఫుల్ ( కుంటాల) ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఎంతో కష్టపడి కొలువులు సాధించిన కానిస్టేబుళ్లను అభినందిస్తూ స్వాగతం పలికారు.అనంతరం వారికి సహచర సిబ్బందిని పరిచయం చేస్తూ ప్రతి ఒక్కరూ పోలీసు వ్యవస్థను గౌరవిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.



# ప్రజాభీష్టానికే.. సర్కారు సలాం..!

**పరిశ్రమల ఏర్పాటుపై నిర్ణయం వెనక్కి..! - ఇది ప్రజల విజయమా.!? లేక బిఆర్ఎస్ విజయమా.!?**
**కాంగ్రెస్ సర్కారు తీరుపై సర్వత్రా సంతృప్తి..! - మల్లన్నసాగర్ నిర్మాణంలో గత ప్రభుత్వం తీరుపై చర్చ..!**



## తోకపార్టీలకు, ఎర్రన్నలకు రెడ్ కార్పెట్..!

*గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిశంబర్ 01, (తెలంగాణ పత్రిక): ప్రజాభీష్టానికే పెద్దపీట వేస్తూ రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని కాంగ్రెస్ సర్కారు తీస్కుంటున్న నిర్ణయాలపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనుమతులిచ్చిన దిలావర్ పూర్ ఇథనాల్ ఫ్యాక్టరిని రద్దు చేసిన రేవంత్ రెడ్డి సర్కారు.. అదే విధంగా లగచర్ల రైతుల అభిప్రాయాన్ని గౌరవించి ఫార్మా సిటీ ఏర్పాటు నిర్ణయంపై వెనక్కి తగ్గింది..*

**ఇది ప్రజల విజయమా...!? లేక బిఆర్ఎస్ విజయమా.!?**

రాష్ట్రములో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పరిశ్రమల ఏర్పాటుకు తొలి ప్రాధాన్యత ఇస్తుంది. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. అందులో భాగంగానే రేవంత్ సర్కారు కూడా లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ నిర్మాణాల కోసం భూసేకరణ మొదలు పెట్టింది. విశేషం ఏమిటంటే అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం. అక్కడ భూసేకరణ మొదలయ్యాక కొన్ని హింసాత్మాక ఘటనలు చోటుచేసు కున్నాయి. ఒకానొక సందర్భంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులపై దాడులు జరగడం అందరిని ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రభుత్వం, పోలీసు శాఖ దానిని సమర్ధవంతంగా ఎదుర్కొని సమస్యను పరిష్కారం దిశగా నడిపించింది. కానీ ఏ ప్రాంతం అభివృద్ధి జరగాల న్న ముఖ్యంగా పరిశ్రమల ఏర్పాటు అవసరం. ఈ క్రమంలో పరిశ్రమల ఏర్పాటులో భూమి కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. అది సరిపోని యెడల రైతులు, రైతు సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యకం చేసి తమ డిమాండును ప్రభుత్వానికి తెలిసేలా చేస్తాయి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు వారి వాదనను వినవచ్చు, వినకపోవచ్చు. కొన్ని సందర్భాలలో రైతులు న్యాయ పోరాటం చేసి అయినా తమ హక్కులను సాధించుకుంటారు.. అది వేరే విషయం. లగచర్ల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం మాత్రం కొత్త పంథాలో వెలుతోంది. ప్రజలకు నిరసన తెలిపే అవకాశం ప్రజాస్వామ్యంలో ఉంటుంది. ప్రభుత్వం సావధానంగా వారి సమస్యను వినే ప్రయత్నం చేయాలి. అదే పనిని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే కీలకం. "ప్రభుత్వం అంటేనే ప్రజలు" అనే సూత్రానికి రేవంత్ సర్కారు ప్రజల మనోభావాలు గౌరవించి లగచర్ల రైతుల విషయంలో ఇచ్చిన భూసేకరణ జీవోను వెనక్కి తీసుకుంది. దీనిని ప్రతిపక్ష బిఆరెస్ తమ పోరాటంతోనే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ప్రచారం చేసుకుంటుంది. రాజకీయంగా లబ్ధిపొందాలని భావిస్తోంది. ప్రజలు అమాయకులు కారు వారు అన్నింటిని స్పష్టంగా అర్థం చేసుకుంటారు. కానీ ఇది ప్రజల, రైతుల పోరాట ఫలితమే అని ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ విశ్లేషకులు చర్చింకుంటున్నారు. "రాజు తలచుకుంటే కొరడా దెబ్బలకు కొదవా" అన్న నానుడి తెలంగాణలో ఉంది. కానీ ప్రస్తుత సర్కారు అలాంటి పోకడలకు పోలేదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించింది. ప్రజల పోరాటానికి వినమ్రంగా తలవంచింది. ప్రజాస్వామ్యం స్ఫూర్తిని నిలబెట్టి ప్రజానీకానికి సలాం చేసింది. ప్రజల మన్ననలు పొందింది. ప్రజాస్వామ్యంలో ప్రజలు గెలిచినప్పుడే, ప్రభుత్వాలు ప్రజల అభిప్రాయాన్ని మనుగడలోకి తీసుకున్నప్పుడే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం పరిఢవిల్లుతుందని చెప్పడానికి రేవంత్ సర్కారు తీసుకున్న నిర్ణయమే సజీవ సాక్ష్యం. అంతిమంగా ప్రజాస్వామ్యంలో ప్రజల పోరాటాన్ని ప్రభుత్వాలు గుర్తించడం గొప్ప విషయం కానీ.. దానిని పార్టీలవిజయంగా చెప్పుకుంటే అది పొరపాటే.. ప్రభుత్వం తలుచుకుంటే గతంలో జరిగిన ప్రాజెక్టుల నిర్మాణంలో పాలకులు వ్యవహరించిన తీరును, బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవహరించిన తీరును భూమి కోల్పోయిన నిర్వాసితులు నెమరు వేసుకుంటున్నారు.

**కాంగ్రెస్ సర్కారు తీరుపై సర్వత్రా సంతృప్తి..**

ఫ్యాక్టరీల ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు రోడ్డెక్కిన విషయంలో ప్రస్తుత ప్రభుత్వ తీరుపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రాంతములో ఎన్నో ప్రాజెక్టులు, పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. కాని ఇప్పుడున్న ప్రతిపక్షం అప్పుడు అధికారంలో ఉండేది. మా ప్రభుత్వ హయాంలో ఎలాంటి దాడులు జరగలేదు, రైతులకు ఎంత అంటే అంత ప్యాకేజీలు ఇచ్చాం అని బిఆర్ఎస్ గొప్పలు చెప్పుకొంటుంది. ఏం జరిగిందో ప్రజలకు, నిర్వాసితులకు తెలుసు. ప్రభుత్వంగా చేసిన పనులను వారు చెప్పుకోవడం గొప్ప విషయం కాదు. భూమిని నమ్ముకున్న రైతులు పెద్ద మనసుతో ప్రభుత్వానికి భూమిని అప్పగించడం గొప్ప విషయం. ప్రభుత్వంగా రైతులు భూమి ఇయ్యకపోతే పోలీసులను పెట్టి, నిర్భంధాలను చేసి, కేసులు పెట్టించి, అరెస్టులు చేయించి భూములను ఎలా లాక్కుందో పదేళ్లలో ప్రభుత్వం చేసిన వ్యవహారం తీరు "జగమెరిగిన సత్యం". ప్రస్తుత ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాలను భూనిర్వాసితులు, రైతులు, ప్రజాస్వామ్య వాదులు బేరీజు వేసుకుంటున్న సందర్భం ఇది.

**మల్లన్నసాగర్ నిర్మాణంలో గత ప్రభుత్వం తీరుపై చర్చ..!**

గతంలో గజ్వేల్ నియోజకవర్గంలో మల్లన్న సాగర్ 50టీఎంసీల అది పెద్ద సాగునీటి ప్రాజెక్టు.. ఇది అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నియోజకవర్గం.. దాదాపు 17గ్రామాల భూములు ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం గత ప్రభుత్వం సేకరించి ప్రాజెక్టు నిర్మాణం కూడా చేపట్టింది. అప్పుడు స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఇక్కడి ప్రజల, రైతుల బాధలను పట్టించు కోలేదు. వారికి సాధ్యమైనంత నష్టపరిహారం ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికి ప్రత్యక్షంగా అప్పుడున్న ప్రభుత్వం వీళ్ళ గోసలను వినలేదు, పట్టించు కోలేదు. నిర్భందాలు పెట్టి, ప్రతిపక్ష పార్టీలను, ప్రజాసంఘాలను ఇటు వైపు రాకుండా పోలీస్ పికెట్లు పెట్టి తీవ్రంగా అణిచివేసి, రాత్రికి రాత్రే ప్రజలను తరలించే పనిలో అప్పటి ప్రభుత్వం సఫలీకృతమైంది. ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు వ్యతిరేకం కాదు.. తమ భూములకు నీరు వచ్చి, తమ పొలాలు పచ్చగా మారతాయంటే ఏ రైతు ఒప్పుకోక పోవుడు ఉండదు.. కానీ ప్రభుత్వం అంటే తల్లి లాంటి పాత్ర పోషించాలి.. భూమి కోల్పోయిన రైతుల పట్ల ఉదారంగా వ్యవహారం చేయాలి.. ప్రభుత్వం తలుచుకుంటే కాదన్నది ఏది ఉండదు.. నిర్వాసితులకు మంచి ప్యాకేజి ఇవ్వడమే కాకుండా వాళ్లకు రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి అవకాశలను కల్పిస్తూ.. నిర్వాసిత రిజర్వేషన్ అనే కొత్త చట్టాల్ని తెచ్చి వారి కన్నీళ్లు తుడిచే ప్రయత్నం ఆణువంతు ప్రయత్నం ప్రభుత్వాలు చేసిన ప్రాంతాల అభివృద్ధి, ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణం కల సార్థకం అయినట్టేనని పర్యావరణ ప్రేమికులు విశ్లేషించుకుంటున్నారు.

**తోకపార్టీలకు, ఎర్రన్నలకు రెడ్ కార్పేట్...!**

లగచర్ల, దిలావర్ పూర్ లో చెలరేగిన అశాంతిని గమనించి, ఆ ప్రాంతలలో పర్యటించి రైతుల గోడును విన్న కమ్యూనిస్ట్ పార్టీలు ఆ నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించే క్రమంలో జరిగిన పరిణామాలు అందరి ద్రుష్టినీ ఆకర్శించాయి. గతంలో సిపిఐ, సిపిఎం పార్టీలను తోక పార్టీలని విమర్శించిన ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వీరిని కలవడం మాట దేవుడెరుగు.. నిర్వాసితులను కలవడానికి వెళు తున్న క్రమంలో వీరిని ఎత్తి లోపల వేసింది ఆనాటి పోలీసు శాఖ. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా ఎర్రన్నలను తన కార్యాలయానికి ఆహ్వానించి వారితో చర్చలు జరిపి ప్రజా అభిప్రాయాన్ని పరిగణలోకి తీస్కొని లగచర్ల భూ సేకరణ చట్టాన్ని వెనక్కి తీసుకున్నారు. ఈ నిర్ణయం వెనకాల కమ్యూనిస్ట్ పార్టీలు చేసిన కృషి హర్షించదగ్గ పరిణామం. చట్ట సభలలో వారికి ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి సమస్యలపై స్పందించే రాజకీయ పార్టీలు ఉన్న నేటి రాజకీయాలలో, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తున్న కమ్యూనిస్ట్ పార్టీలకు భూ నిర్వసితులు "రెడ్ సెల్యూట్" సమర్పిస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం కూడా ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలిపే స్వేచ్ఛ ఉంటుంది.. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండును పరిగణలోకి తీసుకుంటుంది అని ప్రకటన మాత్రమే చేసి ఊరుకోకుండా.. ప్రజాభిప్రాయాన్ని ఆచరణలోకి తీసుకొని చేసి చూపించారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు కొద్దిగా ఫైరింగ్ స్పీచ్ ఇచ్చే రేవంత్ రెడ్డి, ప్రభుత్వ అధినేతగా మాత్రం సౌమ్యంగా వ్యవహరిస్తూ, ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ తీసుకున్న నిర్ణయం అనతి కాలంలోనే రేవంత్ రెడ్డికి మంచి పేరు తెచ్చిపెట్టిందని సమాకాలీన రాజకీయాలను దగ్గరగా పరిశీలించే పరిశీలకులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతానికి అయితే నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అందరిని సంతృప్తి పరిచేలా ఉన్నా.. భవిష్యత్తులో ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి..

### యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా సమర్పణలో తెరకెక్కిన

## సునామీ కిట్టి 'కోర' ఇంటెన్స్ ఫస్ట్ లుక్




ఇండియన్ స్క్రీన్ మీద ప్రస్తుతం యాక్షన్ చిత్రాలకు ఉన్న క్రేజ్ గురించి, సాధిస్తున్న విజయాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి యాక్షన్ హీరోలు కన్నడ నుంచి ఎక్కువగా వస్తున్నారు. కన్నడలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరైన యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితులే. ఆయన సమర్పణలో సునామీ కిట్టి, చరిష్మా, పి మూర్తి ప్రధాన పాత్రలతో 'కోర' అనే చిత్రాన్ని ఒరటాశ్రీ తెరకెక్కిం చారు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్ పతాకాలపై డాక్టర్ ఎబి నందిని, ఎఎన్ బాలాజీ, పి మూర్తి సంయుక్తంగా నిర్మించారు. తాజాగా కోర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌ను గమనిస్తుంటే.. హై ఆక్టేన్ యాక్షన్ ఓరియెంటెడ్‌గా ఈ చిత్రం రాబోతోందనిపిస్తోంది. సునామీ కిట్టిని ఆగ్రహావేశాలు ఈ లుక్‌లో కనిపిస్తున్నాయి. అతని ముఖం మీద గాయాలు, ఇంటెన్స్ లుక్‌ని చూస్తుంటే ఊచకోత కోసేందుకు రెడీగా ఉన్నట్టుగా కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కోరా చిత్రం ఉండబోతోంది. ఈ చిత్రంలో ఎం.కె.మాత, మునిరాజు, నీనాసం అశ్వత్‌లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తుండగా.. బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. కె. గిరీష్ కుమార్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి స్టంట్స్ కొరియోగ్రఫీ: కోరా చిన్నయ్య. జినేంద్ర ఆర్ట్ డైరెక్టర్.

తారాగణం: సునామీ కిట్టి , చరిష్మా , పి.మూర్తి ,మాత , మునిరాజు , నినాసం అశ్వత్ తదితరులు సాంకేతిక సిబ్బంది
సమర్పకులు: యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా
రచయిత, దర్శకుడు: ఒరాటశ్రీ
నిర్మాతలు: డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి
బ్యానర్లు: శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్
కెమెరామెన్: సెల్వం మత్తప్పన్
సంగీత దర్శకుడు: బి ఆర్ హేమంత్ కుమార్
ఎడిటర్: కె.గిరీష్ కుమార్
విన్యాసాలు: కోరా చిన్నయ్య
మేకప్: ప్రదీప్
ఆర్ట్ డైరెక్టర్: జినేంద్ర
**PRO:** సాయి తేష్..

## సంగీతం ఉన్నంతకాలం ప్రజల మనసుల్లో ఘంటసాల ఉంటారు...

**ఆయన బయోపిక్ చూడటం తెలుగు ప్రజల కర్తవ్యం**
**- రిలీజ్ డేట్ పోస్టర్ లాంచ్‌లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**
**ఘంటసాల జీవితంపై సినిమా తీసిన రామారావు, శ్రీమతి ఫణిల జన్మ ధన్యం...**
**ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలి - పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి**




అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం మీద తెరకెక్కిన బయోపిక్ 'ఘంటసాల ది గ్రేట్'. కృష్ణ చైతన్య టైటిల్ పాత్ర పోషించారు. ఈ సినిమాలో ఘంటసాల భార్య సావిత్రి పాత్రలో కృష్ణ చైతన్య భార్య మృదుల నటించారు. సిహెచ్ రామారావు దర్శకత్వంలో సిహెచ్ శ్రీమతి ఫణి నిర్మించారు. ఫిబ్రవరి 14న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి, నిర్మాత అశోక్ కుమార్, సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, నటులు అశోక్ కుమార్, సుబ్బరాయ శర్మ, నటి జయవాణి, నిర్మాత దామోదర ప్రసాద్, దర్శకులు కర్రి బాలాజీ తదితరులు హాజరయ్యారు.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను సినిమా కార్యక్రమాలకు వెళ్లను. అప్పుడప్పుడూ సినిమాలు చూస్తాను, ముఖ్యంగా పాత సినిమాలు చూస్తాను. ఇప్పుడు కొత్త సినిమాలకు చూసే పరిస్థితి లేదు కనుక ఎక్కువగా చూడను. ఘంటసాల గారి జీవితం గురించి నవ తరానికి, యువ తరానికి, నేటి తరానికి తెలియచెప్పే కార్యక్రమం కనుక వచ్చాను. ఘంటసాల వారి సమగ్ర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని సినిమా తీశామని, అన్ని విషయాలు స్పృశించామని చెప్పడంతో వచ్చాను. ఈతరం ఆయన జీవితం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రజా గాయకుడిగా, ప్రముఖ సంగీత దర్శకుడిగా, అన్నిటికి మించి అమర గాయకుడిగా దేశానికి, తెలుగు ప్రజలకు పరిచయస్తులు. వారి జీవితం ఆధారంగా తీసిన 'ఘంటసాల ది గ్రేట్' చిత్రాన్ని వీక్షించే అవకాశం లభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. భగవద్గీత శ్లోకాలు ఆయన పాడుతుంటే ప్రజలు అందరూ ఎంతో తన్మయత్వంతో వినేవారు. ఘంటసాల గారిపై సినిమా తీయడం సాహసం. ఎందుకంటే... సినిమా తీయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అందుకని, నిర్మాత శ్రీమతి ఫణి గారిని అభినందిస్తున్నా. ఆర్థిక దృక్కోణంతో కాకుండా సామాజిక చైతన్యం కలిగించేందుకు, ఒక సుమధుర గాయకుడి జీవితాన్ని తెరపై ఆవిష్కరించాలనే గొప్ప ఆలోచనతో నిర్మాణంలో పాలు పంచుకున్న జీవీ భాస్కర్, లక్ష్మి ప్రసాద్ లకు అభినందనలు. ఘంటసాల పాత్రలో నటించిన యువ గాయకుడు కృష్ణ చైతన్య, శ్రీమతి పాత్రలో నటించిన మృదులను ప్రత్యేకంగా అభినందిస్తున్నా. ఇదొక చక్కటి ప్రయత్నం. ఘంటసాలను శతాబ్ది గాయకుడు (సింగర్ ఆఫ్ సెంచరీ) అంటారు. నేను ఆయన్ను అమర గాయకుడు అంటాను. సంగీతం ఉన్నంత కాలం ఆయన ప్రజల మనసుల్లో ఉంటారు. ఒక సాధారణ వ్యక్తిగా మొదలైన ఆయన జీవితం సంగీతంతో సాగుతూ... స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, సినీ గాయకుడిగా, సంగీత దర్శకుడిగా, భగవద్గీత గానాన్ని అందించిన తొలి తెలుగు స్ఫూర్తిగా భావితరాలకు ఆయన ఆదర్శంగా నిలుస్తారని భావిస్తున్నాను. ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని, ప్రోత్సహిస్తారని, ఘంటసాల అభిమానులు ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను. కమర్షియల్ హంగులతో కాకుండా సదుద్దేశంతో తీశారు కనుక సినిమా చూడటం తెలుగు వారి కర్తవ్యం. నేను ఉపరాష్ట్రపతి అయ్యాక రాత్రి ఏడున్నర తర్వాత కార్యక్రమాలు బంద్. తొమ్మిదిన్నరకు నిద్రపోయేవాడిని. తెల్లవారి నిద్ర లేచాక అన్నమాచార్య కీర్తనలు, ఘంటసాల, ఎస్పీ బాలు పాటలు వినేవాడిని" అని అన్నారు.

పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ... "ఓ ఎన్టీఆర్, ఓ ఏయన్నార్, ఓ ఘంటసాల. ఎన్టీఆర్, ఏయన్నార్ ఉన్నంత కాలం ఘంటసాల ఉంటారు. ఆ మహనీయుడి చరిత్ర సినిమా తీసి జన్మ ధన్యం చేసుకుంటున్న దర్శకులు రామారావు గారికి, నిర్మాత ఫణి గారికి, ఘంటసాల పాత్రలో నటించిన తమ్ముడు కృష్ణ చైతన్యకు అభినందనలు. ఘంటసాల అంటే గానగంధర్వుడు, సంగీత దర్శకుడిగా తెలుసు. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలి. ఉత్తరాది గాయకులకు ఇచ్చి ఆయనకు ఎందుకు ఇవ్వలేదు? ఎంజీఆర్‌కు భారతరత్న ఇచ్చి ఎన్టీఆర్‌కు ఇవ్వలేదు. ఆయనకూ ఇవ్వాలి" అని అన్నారు.

'ఘంటసాల: ది గ్రేట్'లో టైటిల్ రోల్ పోషించిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ... "మా చిత్రాన్ని ఆశీర్వదించాడు విచ్చేసిన వెంకయ్య నాయుడు గారికి ధన్యవాదాలు. నేను ఒక గాయకుడిని. నాకు యాక్టింగ్ పెద్దగా రాదు. పెద్ద పెద్ద నటులు మా సినిమాలో ఉన్నారు. సినిమా బావుండి, నన్ను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నాకు అవకాశం ఇచ్చిన దర్శకులు రామారావు గారికి థాంక్స్" అని అన్నారు.

దర్శకులు సిహెచ్ రామారావు మాట్లాడుతూ "ఘంటసాల పాట అందరికీ తెలుసు. ఆ పాట ఎంత గొప్పదో తెలుసు. కానీ, ఆయన వ్యక్తిత్వం చాలా కొంతమందికి తెలుసు. కృషితో నాస్తి దుర్భిక్షం, వినయంతో విద్య ప్రకాశిస్తుందని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనం శ్రీ ఘంటసాల. ఆయన వ్యక్తిత్వాన్ని, ఆ జీవితాన్ని మా సినిమాలో చెప్పడం జరిగింది. భారతదేశ సినిమా చరిత్రలో ఏ గాయకుడి మీద పూర్తిస్థాయి నిడివి సినిమా రాలేదు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ఫీల్డ్ అసిస్టెంట్ కూతురుకు సన్మానించిన మాజీ మండల కోప్షన్ మెంబర్ హకీమ్

పోతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్1.పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామం పిల్డ్ అసిస్టెంట్ పోశెట్టి చంద్రకళ దంపతులకు చెందిన సాయి దివ్య రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలో రాణిస్తున్న విద్యార్థినికి డాక్టర్ ఎంఏ హకీమ్ ఘనంగా సన్మానించారు.ఆయన మాట్లాడుతూ..... కోడిచర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివి బోధన్ లో ఇంటర్ పూర్తిచేసి ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ నిజామాబాద్ లో చదువుతూ ఎన్.సి.సి. కోటలో నిజామాబాద్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో సీఎం కప్ హైదరాబాదులో, తమిళనాడులోని అమిత్ అలంగప్ప యూనివర్సిటీ కబడ్డీలో పాల్గొని పొంగులేటి శ్రీనివాస్ రావు కబడ్డీ కప్ ఖమ్మం జిల్లాలో పాల్గొని ఆయన చేతులు మీదుగా రన్నర్ కప్ నుఅందుకున్నారు. క్రీడలలో బహుమతులు గెలుపొందడం చాలా సంతోషకరమని కొనియాడారు. ఆమె ఇప్పుడు ప్రభుత్వ స్పోర్ట్స్ అకాడమీ హైదరాబాదులో ఎస్ఐగా శిక్షణ పొందుతున్నందుకు గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నా రు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... కూతురు ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కలలను నెరవేరుస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కొడిచర్ల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ రెడ్డి,కార్యదర్శి రాజేశ్వరి,సంగమేశ్వర్,పోషవ్వ మాజీ సర్పంచ్ లు ఈర్వాంత్( బాబు), అమీనాభిషేర్, భీంరావు ఇస్మాయిల్, షేక్ ముక్తార్ దేవి సింగ్, జల్లాపల్లి రాములు, ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం , విద్యార్థిని విద్యార్థులు ,గ్రామ పెద్దలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## నింగికేగిన సీనియర్ జర్నలిస్టు.. గుండెపోటుతో"అస్లాంపాష"కన్నుమూత..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 1: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం సీనియర్ జర్నలిస్టు అస్లాం పాష(65) తీవ్ర అస్వస్థతకు గురై నింగికేగారు. చాతి దగ్గర నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో గుండెపోటుకూరై ఆదివారం కన్నుమూశారు. సుమారు మూడు దశాబ్దాల పాటు పత్రికా రంగంలో వివిధ పత్రికలలో పని చేసి వినూత్న శైలిలో వార్తలను రాసేవారు. పత్రికా రంగంలో తనదైన చెరగని ముద్ర వేశారు.ఆంధ్రభూమి దినపత్రిక లో సుదీర్ఘకాలం జర్నలిస్టుగా కొనసాగారు.అనంతరం సూర్య తదితర దినపత్రికలలో విలేకరిగా కొనసాగారు.ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఓ కుమార్తె ఉన్నారు. భౌతిక కా యాన్ని పలువురు జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నేతలు సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రయత్నం చేశారు.

## మాలల సింహ గర్జన బయల్దేరిన మాల మహానాడు నాయకులు.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 1.కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హలో మాల చలో హైదరాబాద్ అనే నినాదంతో ఉమ్మడి మండలాలను నాయకులు వేలాదిమంది తరలి వెళ్లారు . రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఆత్మ గౌరవం నిలబెట్టుకుందాం అన్నారు .తెలంగాణలోని మాలల శాతం తక్కువ ఉందని ఎద్దేవే చేసే మాటలు ఎమ్మార్పీఎస్ నాయకులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. హైదరాబాదులో జరిగే సభను చూసి సిగ్గుపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే ఫారంలో మాదిగ కోడ్ నెంబర్ ఇస్తూ మాలలకు కోడ్ నెంబర్ ఇవ్వకపోవడంపై దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయన్న ఉపాధ్యక్షుడు పుప్పల సైదయ్య అంబేద్కర్ సంఘ%శీ% అధ్యక్షులు బి రాములు,జంగం సాయిలు పాల గంగారం కొత్తపల్లి పుప్పల గంగారం శివశంకర్ సైదయ్య రమేష్ గణేష్ సంతోష్ సుద్దులం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు తరలిన తొగుట శ్రేణులు



తొగుట, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక):హాలో మాల.. ఛలో హైదరాబాద్.. మాలల సింహగర్జనకు బయల్దేరిన వెళ్లిన తొగుట మాల మహానాడు మండల అధ్యక్షుడు మదాసు అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు కుంబాల రవి, మంగ నర్సింలు, మంగ యాదగిరి, నర్మేట రాజు, గౌరారం మల్లేశం, మన్నె సత్యం, రాస బాలరాజు, బనుచందర్, మండల మల్లయ్య, తదితరులు వెళ్లారు.

## ఉత్తమ ఎన్ సి సి ఏ ఎన్ ఓ గా విజ్ డమ్ హై స్కూల్ ఉపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్

నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)
ఎన్ సి సి డేను పురస్కరించుకొని ఎన్సీసీ ట్రూప్స్ ను సమర్ధవంతంగా నిర్వహించిన 10 (టి) బెటాలియన్ అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ (థర్డ్ ఆఫీసర్) పి ప్రశాంత్ కుమార్ కు ఉత్తమ ఎన్సిసి ఏఎన్ఓ గా ఎంపిక చేసినట్లు ఎన్ సి సి 10 (టి) బెటాలియన్, వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామ్ మధురై తెలిపారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 10 (టి) బెటాలియన్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఏఎన్ఓ ప్రశాంత్ కుమార్ ని హన్మకొండలోని ఎన్ సి సి కార్యాలయంలో ఈ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు.

# సిపిఎం సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలకు తరలిన ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక):2024 డిసెంబర్ 1వ తేదిలో గజ్వేల్ పట్టణంలో జరిగిన సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయడానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి ఆధ్వర్యంలో ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు కొరకు భూసేకరణ సందర్భంలోనే సిపిఎం పార్టీగా నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం భూ సేకరణ చేయాలని నిర్వాసితులను అన్ని విధాల ఆదుకునే విధంగా ప్యాకేజీలు పరిహారాలు సకాలంలో ఇవ్వాలని, నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న కాలనీలో గుడికి గుడి బడికి బడి ఇతర మౌలిక వసతులు, సౌకర్యాలు పూర్తయిన తర్వాతనే గ్రామాలు ఖాళీ చేపించాలని గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాలు నిర్వహించామని, ఆ సమయంలో కాల్పులు జరిగిన ఘటనలో సిపిఎం పార్టీ నాయకులు అరెస్టు అయి జైలు జీవితం గడిపినారని అన్నారు. నిర్వాసితులను ఆదుకోవడంలో గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గతంలో నిర్వాసితుల కోసం చేసిన పోరాటాలకు ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిందని, కాంగ్రెస్



పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ నిర్వాసితుల సమస్యలపై దృష్టి సారించడం లేదని వెంటనే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆదివారం జరగబోయే మహాసభలో ఉద్యమ కార్యాచరణ రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికుల, కర్షకుల, పేద ప్రజల పక్షాన నిరంతరం కృషి చేస్తున్న సిపిఎం పార్టీ జిల్లా మహాసభలలో మీరు భాగస్వాములై మహాసభలను విజయవంతం చేయడానికి రావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

## శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఆకస్మిక తనిఖీ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్

వనపర్తి జిల్లా శ్రీరంగపూర్ డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక) తెలంగాణ టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హరి ఆదేశం మేరకు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఆకస్మిక తనిఖీ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిధి గా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వారు విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో ఉన్నటువంటి సౌకర్యాలపై భోజనం అలాగే కర్రీస్ విద్యార్థులతో మాట్లాడడం జరిగింది అదేవిధంగా బియ్యం పరిశీలించడం జరిగింది మరుగుదొడ్లు పరిశీలించడం జరిగింది అలాగే డార్మెంటరి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంలో హాస్టల్లోని విద్యార్థులు మేము అంత చాలా సంతోషం గా ఉన్నము అన్ని కాంగ్రెస్ రేవంత్ సర్కార్ మాకులు మేస్ ఛార్జిలు పెంచడం వలన మాకు ఎంతో లబ్ధి చేకూరిందని సంతోషాన్ని విద్యార్థులు వ్యక్తి పరిచారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా యావత్ తెలంగాణ ప్రజలు మేధావి అనుకున్న ప్రవీణ్ కుమార్ గారు గత పది సంవత్సరాలుగా పార్టీల చేరి బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న మేలును తప్పుదోవ పట్టించాలని తపనతో పనిచేస్తున్నారని ఇది కరెక్ట్ పద్ధతి కాదని ఇప్పటికైనా మేధావి మేధావి గానే ఉండాలని తెలంగాణ ప్రజానీకం భావిస్తుందని గత పది సంవత్సరాలలో తమరు గురుకుల



సెక్రటరీగా పని చేసినప్పుడు కనీస వసతి చార్జీలు పెంచే విధంగా ఎందుకు కృషి చేయలేదని గతంలో మీరు ఉన్నప్పుడు నింపిన ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఏజెన్సీలు తమ బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే ఈ విధమైన చర్యలకు పూనుకుంటుందని ప్రజానీకం అభిప్రాయపడతా ఉందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ శ్రీరంగాపూర్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాముడు, పట్టణ వైస్ ప్రసిడెంట్ రామరాజు, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ గంగాధర్,నగరాల మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, శివ మాజీ ఉపసర్పంచ్ నారాయణ,గలేన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆడపిల్లల భవిష్యత్తుకు అండగా నరేంద్ర మోడీ

# సుకన్య సమృద్ధి యోజనపథకం

### మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక) భారతదేశంలో తరతరాలుగా చదువు వివాహాల విషయంలో ఆడపిల్లల తల్లిదండ్రులు 18 సంవత్సరాలు నిండగానే వారికి వివాహము విద్య కోసము పెద్ద ఎత్తున డబ్బును సమకూర్చడంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర మోడీ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే విధంగా వారిని ముందుకు తీసుకెళ్లాలని తెచ్చిన పథకం సుకన్య సమృద్ధి యోజన అని తెలిపిన నేను సుదర్శన్ రెడ్డి అందులో భాగంగా కోరముల గ్రామంలో అర్హులైన పది సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డ తల్లిదండ్రులు ఈ పథకాన్ని ఉపయోగించుకుని వారికి తన వైయస్సార్ ట్రస్ట్ సొంత డబ్బుతో పోస్ట్ ఆఫీస్ ఖాతాలను ప్రారంభించి ఇవ్వడం జరుగుతుందని వారు ప్రతి నెల చిన్న మొత్తాల్లో పొదుపు చేయడం ప్రభుత్వం నుండి అత్యధిక వడ్డీ ద్వారా ఆ డబ్బు ఆడపిల్లల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడతాయని తెలియజేశారు.అదేవిధంగా ప్రధాని నరేంద్రమోడీ కేంద్రంలో ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల్లోకి అందించే విధంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సూచన మేరకు తాను అవిరాళంగా కృషిచేస్తూ ఆయా పథకాలను సొంత డబ్బు ద్వారా ప్రజలకు అందజేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఔషపూర్ మాజీ సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి,గౌంగళ్ళ బాలేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బసవరాజ్ గౌడ్,కోరెముల గ్రామ బిజెపి అధ్యక్షులు జగదీష్ గౌడ్,కొర్రెముల మాజీ వార్డ్ మెంబర్ బీజేపీ నాయకులు గోబరి మన్యం, మహేష్ గౌడ్, స్నేహ,అక్షర,మహేష్ గౌడ్ బైనగారి సత్యనారాయణ, బండి రాల జంగయ్య,కొప్పుల నర్సింగ్ రావు,మెరుగు తానేష్,మునుకుంట్ల నాదం, జుర్రీగల నాగేష్,సొల్లేటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇండ్లు 4696 గాను 234,80 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞత సన్మాన కార్యక్రమం

### మద్య మానేరు ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షులు కూస రవీందర్

సిరిసిల్ల, డిసెంబర్ 01.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం. 03-12-2024 మంగళవారం రోజున ఉదయం10 గంటలకు మధ్య మానేరు కృతజ్ఞత సన్మాన సభ స్థలం వేములవాడ మండలం లక్ష్మీ నరసింహ గార్డెన్ నాంపల్లి గుట్ట వద్ద నిర్వహించబడునని ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షులు కూస రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా కూస రవీందర్ మాట్లాడుతూ: ఏం.ఏం.ఆర్ 12 ముంపు గ్రామాల ప్రజలు ఐక్యవేదిక %౧% కాంగ్రెస్ పార్టీ పోరాటాల ఫలితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లో మధ్య మానేరు ముంపు గ్రామాల ప్రజల కొరకు స్పెషల్ జి.ఓ ద్వారా ఇందిరమ్మ ఇండ్లు 4696 గాను 234,80 కోట్లు మంజూరు ఇప్పించినందుకు కృతజ్ఞత సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని,ఎం.ఎం.ఆర్ ఐక్యవేదిక ఉద్యమాలలో మనతో అడుగులో అడగైనార, అలుపెరుగని పోరాటం చేసినారు. ఉద్యమ స్ఫూర్తి నింపినారు మనోధైర్యం కల్పించినారు మరియు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అహర్నిశలు కష్టపడి మేం మీ వెంట ఉన్నామని, ముంపు గ్రామాల ప్రజలు అధైర్య పడవద్దని, ఇందిరమ్మ ఇండ్ల కింద స్పెషల్ జీవో ద్వారా నిధులు మంజూరు ఇప్పించి ఇంక 100% ఇప్పించుటకు పనులకు కృషి చేస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,టి.జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ,కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,మిడ్ మానేరు ముంపు గ్రామాల



ప్రజలు ఐక్యవేదిక మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులకు ప్రభుత్వ,చొప్పదండి మానకొండూర్ ఎమ్మెల్యేలకు ప్రభుత్వ పెద్దలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేయనైనదని, ఏం.ఏం.ఆర్ 12 గ్రామాల ప్రజలు, అన్ని కుల సంఘాలు యువకులు, మహిళలు నిర్వాసితులు మిడ్ మానేరు ఐక్యవేదికలొ పనిచేసిన నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో పాటు, జిల్లా మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృతజ్ఞత సన్మాన కార్యక్రమంలొ అందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మద్య మానేరు ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షులు కూస రవీందర్ కోరనైనది .

## ఉప్పల్ ఐఫోకస్ లో ఈటల రాజేందర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక) ఐ ఫోకస్,ద పవర్ అఫ్సిటిజన్ కార్యక్రమములో సంస్థ నుద్దేసించి ప్రసంగిస్తున్న మల్కాజ్గిరి పార్లమంట్ సభ్యులు ఈటల రాంజేందర్ . కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ మాజి శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, మాజి బి సి ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్,

## అటవీ సంరక్షణ అందరి బాధ్యత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ అటవీ సంరక్షణ అందరి బాధ్యతని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ కరుణ, రాజేష్ లు అన్నారు. ఆదివారం మండలం లోని చెరువు ముందు తండా, బోత్తావని గూడెం, రంగప్ప గూడెం గ్రామలల్లో అటవీ, వన్యప్రాణుల సంరక్షణలతో పాటు, అటవీలో నిప్పు నియంత్రణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిఆర్ఓ. కరుణ, ఎఫ్ఎస్ఓ. రాజేష్ లు మాట్లాడుతూ.. అటవీ జీవనంలో భాగం కాబట్టి కాపాడుకోవాల్సిన బాధ్యతను అందరు తీసుకోవాలని కోరారు. భావితరాలకు భవిష్యత్ అందించడానికి అటవీ సంపద ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. మానవాళికి మూలం అయినా అటవీనీ నిప్పుక అహుతి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీట్ ఆఫీసర్లు రాకేష్, నరేష్, రాధ, రమేష్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు అధికారుల చిత్తశుద్ధి లోపం ఘట్కేసర్ ప్రజలకు శాపం, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక)సంవత్సరాల తరబడి నత్తనడకన సాగుతున్న ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి పనులపై జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షకు సంఘీభావం ప్రకటించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులుగా ఉన్నవారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చూపాలి తప్పించి నిరసన గళాలను అణిచివేస్తామంటే కుదరదు.15 సంవత్సరాలుగా శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ఘట్కేసర్ బ్రిడ్జి పనులు పూర్తి కాక పరిసర ప్రాంతాల ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు..ముచ్చటగా మూడు ప్రభుత్వాలు మారినప్పటికీ ప్రజల తలరాత మారలేదు,ఫోటోలకు ఫోజులు,అనేక సార్లు కొబ్బరికాయలతో పనులు ప్రారంభించడం తప్పించి బ్రిడ్జి పనులను పూర్తి చేయించే సోయి లేని పాలకులు అధికారుల అలసత్వం సిగ్గుచేటు.ఈ ప్రాంత బిడ్డగా ఇప్పటికే అనేక పర్యాయాలు ఈ సమస్యపై గళాన్ని వినిపించిన నేను ఇక ముందు కూడా తప్పక నావంతు పోరాటాన్ని మీకోసం చేస్తాను.బ్రిడ్జి నిర్మాణంలో విలువైన స్థలాలు కోల్పోతున్న వ్యాపారులు,ప్రజలకు న్యాయమైన పరిహారం ఇప్పించడంలో కూడా అలసత్వం ఇక్కడి ప్రజా ప్రతినిధులకే చెల్లింది.ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతున్న జేఏసీ పోరాటం తప్పక పాలించి వీలైనంత త్వరగా పనులు పూర్తి కావాలని కోరుకుంటున్నాను.

## కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) అంతర్జాతీయ కరాటే పోటీలలో గ్లోబల్ షోటో ఖాన్ ఇండియా నర్సంపేట మినీ స్టేడియం మరియు బాయ్స్ హై స్కూల్ ఈవినింగ్ బ్యాచ్ విద్యార్థుల ప్రతిభ ఆదివారం రోజున 01-12-2024 బి ఏం ఆర్ కరాటే అకాడమీ వారు వరంగల్ లోని జకరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి రెండవ జాతీయస్థాయి కరాటే పోటీల్లో పలు రాష్ట్రాల కరాటే మాస్టర్లు మరియు 2000. మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా నర్సంపేట గ్లోబల్ షోటో ఖాన్ ఇండియా మినీ స్టేడియం కరాటే విద్యా ర్థులు అత్యంత ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు . కరాటే పోటీలలో ఐదు సంవత్సరాల బాలికల కటాస్ విభాగంలో ఎస్.కె అప్స తవ్వకాలు గోల్డ్ మెడల్ సాధించగా ఏడు సంవత్సరాల బాలికల కాట విభాగంలో హరిణి గోల్డ్ మెడల్ 11 సంవత్సరాల బాలికల కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్ .ఐశ్వర్య . పి. హన్సిక గోల్డ్ మెడల్స్ బి. గణేష్ గోల్డ్ మెడల్ ఈ. మిధున శ్రీ ఎం. కార్తీక్ గోల్డ్ మెడల్ సాధించినారు మరియు11 సంవత్సరాల బాలుల కటాస్ విభాగంలో ఎన్ తేజ పి హర్షిత్ రావు , డి చరణ్ డీ. సాయి తేజ పి. విక్రమాదిత్య కె. శ్రీ వర్షిత్ జె శ్రీ వన్ కె వరుణ్ తేజ సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది



# వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ర్యాలీ

## ఐఎంఎ ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న పలువురు వైద్యులు

### ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని వైద్యుల పిలుపు

### ర్యాలీలో పాల్గొన్న లయన్స్ క్లబ్ స్నేహ ప్రతినిధులు




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐఎంఎ గజ్వేల్, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్, లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో ఆదివారం గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ఇందిరా పార్క్ వరకు ర్యాలీ తియ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ నాగమున్నయ్య మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వ్యక్తిని ఎయిడ్స్ పేషెంట్ అంటారని, హెచ్ఐవి సోకిన వ్యక్తిలో రోగ నిరోధక శక్తి తగ్గి అనేక రకాల రోగాలు వస్తాయి దీన్నే ఎయిడ్స్ అంటారని తెలిపారు. నివారనే ఉత్తమం అని చెప్పారు. ఐఎంఎ సెక్రెటరీ డాక్టర్ చంద్రరెడ్డీ మాట్లాడుతూ, హెచ్ఐవి సోకిందని అనుమానం ఉన్న వాళ్ళు వెంటనే దగ్గర్లోని ఎఆర్టి సెంటర్ లో పరీక్ష చేసుకొని, ఒక వేళ పాజిటివ్ వస్తే, డాక్టర్స్ సలహా మేరకు అందుబాటులో వున్న ఆంటి రిట్రో వైరల్ మందులతో సాధారణ జీవితం గడపవచ్చని తెలియచేశారు. ఐఎంఎ ట్రెజరర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు పెళ్ళికి ముందు వదువు, వరుడు తప్పకుండా హెచ్ఐవి పరీక్ష చేసుకొన్న తరువాతే పెళ్ళి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఐఎంఎ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ 1988 నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కలుగజేసి, ప్రపం చ మానవాళిని సంఘటిత పరచి ఏడ్స్ మహమ్మారిని నిర్మూలన చేయడం దీని లక్ష్యం అని తెలిపారు. అంతే కాకుండా ఎయిడ్స్ వ్యాధికి బలైన వారిని ఈ సందర్భంగా స్మరిస్తారని తెలిపారు. ఈ సంవత్సరం ఏడ్స్ థీమ్ "సక్రమ మార్గాన్ని ఎంచుకొండి -నాఆరోగ్యం, నాహక్కు. అందరికీ ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరి హక్కు". ఎయిడ్స్ వ్యాధిని తరిమేసి, ప్రపంచ మానవాళికి ఆరోగ్యం ప్రసాదించి వారి ఆరోగ్య హక్కును కాపాడవలసిన బాధ్యత మనందరిది. ఎయిడ్స్ వ్యాధి రోగిని ముట్టుకోవడం వల్ల, కలిసి భోజనం చేయడం వల్ల రాదు. ఎయిడ్స్ రోగిని అంటరానివానిగా చూడకుండా మనలో ఒకరిగా భావించి ఆప్యాయంగా చూసుకోవాలి. శ్రీమద్భగవద్గీతలో ప్రతి సమస్యకు పరిష్కారం లభించినట్లే ఎయిడ్స్ కు కూడా పరిష్కారం లభిస్తుందని భగవద్గీతలో లోని శ్లోకాన్ని ఉటంకించారు. శ్లో!! యేహి సంస్పర్శ జా భోగా దుఃఖయో నయ ఏవతే ఆద్యంతవంతః కౌంతేయ నతేషు రమతే బుధః!! (గీత 5/22) శారీరక, ఇంద్రియ సుఖాలను జనులు భోగములుగా భావిస్తారు. అవి తాత్కాలికమే, నిస్సందేహంగా అవి దుఃఖ హేతువులే, అందుకే బుద్ధి మంతులు, ఉత్తములు వాటి యందు అనురక్తులు కారు అని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పాడు. "మాతృవత్ పరదారేషు" అని మన సంస్కృతి చెప్పింది. నేటి యువతరం మన సంస్కృతి సాంప్రదాయాలకు దూరమై విదేశీ సంస్కృతి మోజులో పడి, దుర్వ్యసనాలకు లోనై, మత్తు పదార్థాలకు బానిసలై, వ్యభి చారానికి, అక్రమ సంబంధాలకు పాల్పడి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న కారణంగా ఈ మహమ్మారి విదేశాలనుండి దిగుమతై విజృంభిస్తున్నది. నేటి బాలబాలికలకు చిన్న తనం నుంచే మన భారతీయ సంస్కృతీ సంప్ర దాయాలు పెంపొందించే నైతిక విద్యను బోధించే విద్యా విధానం పెట్టడం ద్వారా ఈ ఎయిడ్స్ మహమ్మారికి పరిష్కారం లభిస్తుందని, ఐఎంఎ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెంటచారి మాట్లాడుతూ అంటిరిట్రోవైరల్ మందులు వాడిన రోగులు 20-25 సంవత్సరాలు అయినా ఆరోగ్యంగా వున్నారారని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఐఎంఎ మెంబర్ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇద్దరు హెచ్ఐవి పాజిటివ్ రోజులైనా కూడా సరైన మందులు వాడి ఇతర జాగ్రత్తలు తీసుకొన్నట్లైతే వారి పిల్లలకు హెచ్ఐవి సోకకుండా నివారించ వచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ గజ్వేల్ వైద్యులు, గజ్వేల్ గవర్నమెంట్ వైద్యులు, లయన్స్ క్లబ్ స్నేహ మెంబెర్స్ పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న బోయినిపల్లి పోలీస్




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 01) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామ శివారులో 30/11/2024/ రోజున గంజాయి అమ్ముతున్నారని సమాచారం అందడంతో బోయినిపల్లి పోలీస్ లు మరియు సిసిఎస్ సిరిసిల్ల, ఆధ్వర్యంలో రక్కి నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు 21 గ్రాముల గంజాయి యుక్తంగా దొరికినారు .అ వ్యక్తులను ఇద్దరు పంచుల సమక్షంలో విచారించడం తో వారు సిరిసిల్లలో గుర్తుతెలియని వ్యక్తుల నుండి గంజాయి కొనుక్కొని గంగాధర చుట్టుపక్కల ఫ్యాక్టరీలలోని వ్యక్తులకు అమ్మడానికి తీసుకొని వచ్చామని చెప్పారు.వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 21 గ్రాముల గంజాయిని పంచల సమక్షంలో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి గంజాయి తో దొరికిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్ ఐ పృథ్విదర్ గౌడ్ తెలిపారు.

# ..ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో వ్యాసరచన చిత్రలేఖన పోటీలు..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు చిత్రలేఖన పోటీలో మొదటి బహుమతి బి వైష్ణవి (కేజీబీవీ) రెండో బహుమతి టి సందీప్ (జెడ్ పిహెచ్ఎస్ కొత్తపల్లి)మూడో బహుమతి ఎస్ మధుప్రియ( కేజీబీవీ) వ్యాసరచన పోటీలు రెండు భాగాలలో నిర్వహించగా మొదటి బహుమతి పి ఉదయ్ కుమార్ (జెడ్పిహెచ్ఎస్ గజసింగవరం) ఏం రంజిత్ కుమార్ (జెడ్ పిహెచ్ఎస్ బాయ్స్ గంభీరావుపేట) రెండవ బహుమతి ఈ శ్రీముఖ గౌడ్ (జెడ్పిహెచ్ఎస్ ముచ్చర్లా) ఎన్ సాయి దేవ్ హర్ష (జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ గంభీరావుపేట) మూడవ బహుమతి పి రిషిక (జెడ్పిహెచ్ఎస్ లింగన్నపేట) ఏం సన్న (జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ గంభీరావుపేట) విజేతలుగా నిలిచిన వారికి మండల విద్యాధికారి సంటి గంగారం అభినందిస్తూ వారికి ప్రోత్సాహిక కార్డుతో పాటు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీకాలభైరవ ఆలయంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం లో కార్తీక మాసం చివరి వారం అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామి దర్శనం చేసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆలయ అర్చకులు రామకృష్ణారావు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలభైరవ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు, అనంతరము అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ కాలభైరవ హెూమం ఆశేష భక్తుల మధ్యన జరిపించారు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులు, కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కన్నయ్యా, రామకృష్ణారావు దేవాలయ కమిటీ సభ్యులు కంచమీద శివయ్య, రంగు లక్ష్మణ్ ఈగ సంతోష్ శామీర్పేట్ వినోద్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్ , పూజల ప్రభాకర్, సౌండ్ సురేష్, ఏలూరు నరసింహారెడ్డి(గడ్డి) అశేష భక్తజనం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఐఎంఏ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




నర్సంపేట డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక (ప్రతినిధి)ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా డబ్ల్యూహెచ్ఓ పిలుపుమేరకు నర్సంపేట పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో ఐసిడిఎస్ నర్సంపేట సెక్టార్ అంగన్వాడి టీచర్స్, పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అమరవీరుల స్తూపం వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఐఎంఏ నర్సంపేట అధ్యక్షుడు డాక్టర్ వి.యం జయుడు, వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి లు మాట్లాడుతూ... ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, దీని నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని ప్రజల్ని చైతన్య పరచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ వ్యాధి అనగానే అదొక వినకూడని మాటగా చూడొద్దని కొన్ని సందర్భాలలో తెలియకకుండానే ఈ వ్యాధిన పడ్డవారు ఉన్నారని అన్నారు. మనం బయట తీసుకునే తినుబండారాలు, అవసరానికి జరిగే రక్త మార్పిడి వల్ల కూడా ఎయిడ్స్ బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. శరీరంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనించుకొని పరీక్షలు చేసుకోవాలని, వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ భారతి, డాక్టర్. మోహన్ రావు, డాక్టర్ గోపాల్, డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ మనోజ్ లాల్, డాక్టర్ శీతల్, డాక్టర్ నవత, డాక్టర్ సుజాత రాణి, బత్తిని శిరీష, రమాదేవి, వాణి, సరోజన, సబిత, పద్మ, సునీత, సరస్వతి, డాక్టర్స్, పాఠశాల, కళాశాలల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వ్యాపారాలపై కొరడా



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 01: నిజామాబాద్ నగరంలో అర్ధరాత్రి పూట వ్యాపారాలు నిర్వహిస్తున్న యజమానులపై పోలీసులు కొరడా ఝులిపించారు. 11 హెూటళ్లపై కేసులు నమోదు చేశారు. ఇందులో పలు టీకొట్లు, బిర్యానీ హెూటళ్లు, పాన్ షాప్లు ఉన్నట్లు సమాచారం. శనివారం అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. మఫ్టీలో తిరిగి కేసులు నమోదు చేయించడంతో పాటు హెచ్చరికలు జారీ చేశారు. నిజామాబాద్ నగరంలో అన్ని వ్యాపార సంస్థలు రాత్రి 11 గంటల్లోపు మూసివేయాలని నిబంధనలు అమలులో ఉన్నాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారాలు నిర్వహిస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద చర్యలు చేపడుతున్నారు. అయితే రైల్వేస్టేషన్, బస్టాండ్, బోధన్ రోడ్డు, నెహ్రూ పార్క్, ఖిల్లా రోడ్డు ప్రాంతాల్లో నడుస్తున్న పలు హెూటళ్లు, టీ కొట్లు, పాన్ షాప్ల నిర్వాహకులు అర్ధరాత్రి దాటినా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో యువకులు అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతుండడంతో గొడవలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. దీంతో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అర్ధరాత్రి పూట సాగుతున్న వ్యాపారాలను కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. నగరంలో అర్ధరాత్రి తర్వాత కూడా పలుచోట్ల మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా బార్లలో అమ్మకాలు జరుపుతున్నారు. అలాగే నగంలో పలుచోట్ల బెల్ట్ షాపుల్లో అక్రమంగా మద్యం నిల్వలు ఉంచి విక్రయిస్తున్నారు. వీటిపై కూడా నిఘా పెట్టి కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. అర్ధరాత్రి పూట వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం. ఎవరైనా నిర్ణీత సమయానికి మించి షాపులు నడిపితే కేసులు నమోదు చేస్తాం. ఒకటి, రెండు, ఆరో టౌన్ పరిధిలో అర్ధరాత్రి తర్వాత తెరిచిన పలు షాపులపై కేసులు నమోదు చేశాం.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక) డిపి ఈవో మల్కాజిగిరి సూచనల మేరకు ఏ ఈ ఎస్ మల్కాజ్గిరి పర్యవేక్షణలో, నిన్న రాత్రి అనగా Dt% 30.11.2024 ఉప్పల్, సిబ్బందితో కలిసి ఒరిస్సా బార్డర్లో నుంచి అక్రమంగా తీసుక వచ్చి హైదారాబాద్లో ఉప్పల్ మల్లాపూర్ లో అమ్మకానికి తీసుక వస్తున్న గంజాయిని అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తిని పట్టుకున్నారు A1: ఆనంద్ నహక్ తండ్రి బహాన్ నహక్, రెసిడెన్స్ చర్లపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వద్ద నుంచి (1.280) కిలోల గంజాయి బజాజ్ CT 110X బైక్ స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను ఒరిస్సా బార్డర్ నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. మరియు దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు.కేసులో పాల్గొన్న అధికారులులి

1. బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్
2. శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్
3. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్
4. ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో యాక్సిడెంట్ కేసు నమోదు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో యాక్సిడెంట్ కేసు నమోదు చేయబడింది, ఆదివారం ఉదయము 10:00 గంటలకు షానగల అంజయ్య తండ్రి లేట్ కిస్తయ్య, వయస్సు 45, వృత్తి లేబర్, కుల బి సి -ఏ (మం గలి) ప్) రెసిడెన్స్ స్ట్రీట్ నం. 08, సాయి వికాస్ స్కూల్ సమీపంలో, రామంతపూర్, ఎన్/ఓ పశ్చిమ వీ, నగరం ఎం, సూర్యపేట జిల్లా, ఫోన్ నంబర్ 9010941083, దీనిలో అతను 18 సంవత్సరాల క్రితం తన కుటుంబంతో కలిసి హైదరాబాద్కు వచ్చాడని, పై చిరునామాలో కూలీగా పనిచేస్తు అద్దెకు ఉంటున్నానని పేర్కొన్నాడు. ఆయన కు ఒక కుమారుడు, ఒక కుమార్తె, 29-11-2024 న, సుమారు 06:00 గంటలకు, అతను అతని భార్య పని కోసం వారి స్వగ్రామానికి వెళ్లారు, ఆ సమయంలో వారి కుమారుడు షానగల మనోజ్ %వా/శీ% అంజయ్య, వయస్సు 20 సంవత్సరాలు, వృత్తిః మంగలి ఇంట్లో కుమార్తె. 01-12-2024 న, సుమారు 01:30 గంటలకు ఉప్పల్ పోలీసులు అతన్ని పిలిచి, అతని కుమారుడు ఉప్పల్ డిఎస్ఎల్ మాల్ సమీపంలో ప్రమాదానికి గురై మరణించాడని సమాచారం ఇచ్చారు. అతను వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తమ కుమారుడు చనిపోయాడని తెలుసుకున్నారు. తరువాత, అతను 01-12-2024 న, సుమారు 01:30 గంటలకు, అతని కుమారుడు మనోజ్ అతని స్నేహితుడు వినయ్ తమ పల్సర్ ఎన్ఎస్ 200 బైక్ (రిజిస్ట్రేషన్ నంబర్ః టిజి08 డి 5798) లో గోల్నాకా నుండి ఉప్పల్కు వెళుతుండగా, వారు ఉప్పల్ డిఎస్ఎల్ మాల్ వద్ద యు-టర్న్ సమీపంలో ఉన్నారు. ఫలితంగా, అతని కుమారుడు అక్కడికక్కడే మరణించగా, అతని స్నేహితుడు వినయ్కు స్వల్ప గాయాలయ్యాయి. అందువల్ల తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఇట్టి విషయాన్ని ఎస్ఐ మధు వివరించారు

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా 2కే రన్

-పెద్దపల్లి డివైఎస్ఓ - సురేష్.పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-01 (తెలంగాణ పత్రిక): ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 2కే రన్ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ 2కే రన్ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కోర్టు రంగంపల్లి నుండి కమాన్ మీదుగా తిరిగి జిల్లా కోర్టు రంగంపల్లి వద్ద ముగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి హనుమంతు, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ సురేందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి షఫీ యుద్దీన్, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీధర్, బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అంజయ్య, జిల్లా పాఠశాలల క్రీడా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమరోజు శ్రీనివాస్, బిసి హాస్టల్ లోని యువకులు, పీఈటీలు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన దాసరి ఉష..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబరు-01 (తెలంగాణ పత్రిక) : పెద్దపల్లి జిల్లాలోని సబ్బితం గ్రామ మాజీ సర్పంచ్ గొంకిడి శ్రీనివాస్ అనారోగ్యంతో కరీంనగర్ చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దాసరి ఉష ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకుడు బొల్లాం భూమేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చదువుకుంటుండగానే ఉద్యోగానికి ఎంపికై ఆదర్శంగా నిలిచిన యువతి



ఎల్లారెడ్డి పేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1 ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బొప్పపుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్- రేణుక ల కూతురు పూజిత సాయి పదవ తరగతి వరకు గొల్లపల్లి లో గల జ్ఞాన్ దీప్ లో ఇంటర్ నారాయణ కాలేజీలో బిటెక్ హైదారాబాద్ లో గల విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ నాలుగవ సంవత్సరం చదువుతుంది. క్యాంపస్ డ్రైవ్ లో భాగంగా ఇన్ఫోసిస్ కంపనీ ఇంటర్వ్యూ లో మంచి ప్యాకేజీ స్యాలరీతో సెలెక్ట్ అయింది. కాగ ఇన్ఫోసిస్ కంపనీలో గత పది సంవత్సరాల అనంతరం ఉద్యోగానికి సెలెక్ట్ కావడం పట్ల నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పూజిత సాయి తల్లిదండ్రులను,ఆమెను అభినందించారు.భవిష్యత్ లో పూజిత సాయి మరెన్నో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని రవీందర్ రావు ఆకాంక్షించారు. ఆదర్శంగా తీసుకొని యువతి యువకులు తల్లిదండ్రులకు గొప్పపేరు తేవాలని కోరుకున్నారు.

# డిఈఓ అశోక్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి

**- గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక ): పత్రిక విలేకరులపై దౌర్జన్యానికి పాల్పడిన సూర్యాపేట జిల్లా డీఈఓ అశోక్ కుమార్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఈవో పై విచారణ చేసి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇన్చార్జి అధికారిగా చలామణి అవుతూ కార్పొరేట్ స్కూళ్లకు కొమ్ము కాస్తూ, భారీగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. జర్నలిస్టులు వార్తల వివరణ కొరకై కార్యాలయానికి వెళ్తే,వారిపై దౌర్జన్యానికి పాల్పడడం దారుణమన్నారు. ఇలాంటి అధికారిపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, విద్యా శాఖ ఉన్నతాధికారులు స్పందించి డీఈవో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో గిరిజన శక్తి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన సమారాధన

# ఆత్మీయ సమ్మేళనం - వన సమారాధన




తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమం విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్న ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ తాత మధు అన్నారు.ఆదివారం ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెరుకూరి మామిడి తోటలో ఆత్మీయ సమ్మేళనం - వన సమారాధన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కానూరి హిమబిందు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇండియా నుండి విదేశాలకు చదువు, ఉద్యోగాల రీత్యా వెళ్లేవారికి సలహాలు, సూచనలు చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఏర్పడిందని అన్నారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బత్తినేని నీరజ, ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ హనుమంతరావు, సహాయ కార్యదర్శులు వై.శ్రీనివాస రావు, పి.రాధాకృష్ణ, ట్రెజరర్ ఎస్.నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, ఎం.స్వరూప రాణి, పి.ఝాన్సీ ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పార్వతమ్మ గూడెంలో పోలీస్ కళాజాత

## మూఢనమ్మకాలు చేతబడులు నమ్మవద్దు.. ఎస్సై రమేష్ బాబు.

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు డిసెంబర్ 1: మండలంలోని పార్వతమ్మ గూడెంలో జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ జాగృతి టీం చే శనివారం రాత్రి కళాజాత నిర్వహించారు. దీనికి ఎస్ఐ హాజరై మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు.సైన్స్ డెవలప్ చెందిన ఈ రోజుల్లో చేతబడుల పట్ల అపోహలు పెంచుకోవద్దన్నారు.సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు సూచించారు. అంబర్,గుట్కా, గంజాయి,మద్యపానం లకు అలవాటు పడొద్దు అన్నారు. ఈ సందర్భంగా కళాజాత బృందం తమ ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్య పరచడం అలరించింది. కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, జాగృతి కళాబృందం పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీకాలబైరవ ఆలయ బ్రహ్మోత్సవాలుకర పత్రాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్‌లోని శ్రీ స్వయంభు కాలబైరవ దేవాలయం బ్రహ్మోత్సవాల కర పత్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. డిసెంబరు 22, 23 తేదీలలో ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కర పత్రాన్ని ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి, మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కన్నయ్యా, దేవాలయ కమిటీ సభ్యులు కంచమీద శివయ్య, రంగు లక్ష్మణ్ ఈగ సంతోష్ శామీర్పేట్ వినోద్ రెడ్డి పొట్లూరి ఉపేందర్ , పూజల ప్రభాకర్,శామీర్పేట్ రాకేష్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ చంద్ర రెడ్డిపాల్గొన్నారు,



# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

కొత్తపల్లి, : విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కొత్తపల్లి(హవేలీ)లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52వ బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రశ్నించడం అనేది విద్యార్థి దశలోనే అలవర్చుకున్నట్లయితే ఎన్నో శాస్త్రీయ ఆలోచనలు, నూతన ఆవిషరణలు, అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం శాసనమండలి సభ్యుడు కూర రఘోత్తమరెడ్డి మాట్లాడుతూ, వేల సంవత్సరాల క్రితమే భారతదేశం శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళ్తున్నదన్నారు. కొత్త కొత్త ఆవిషరణలన్నింటికీ మూలం భారతదేశమేనని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో సి.హెచ్.వి.ఎస్.జనార్ధన్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ డా. ఫాతిమారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, డి.సి.ఇ.బి సెక్రటరీ మారం స్వదేశీ కుమార్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ, కౌన్సిలర్ వేణుగోపాల్, మహ్మద్ అజీం, భగవంతయ్య, ఏనుగు ప్రభాకర్ రావు, కర్ర అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సూల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాలోని పాఠశాలల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఇందులో 624 ప్రదర్శనలు, ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ 2023-24 కోసం 147 ప్రదర్శనలు వచ్చాయి.

# 'ధరణి' దరఖాస్తులను పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం: ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని భదాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పీఎం కుసుమ్ పథకం, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందనతో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. దరఖాస్తులు ఏ కారణాలతో పరిష్కరించబడలేదో లిఖితపూర్వక సమాచారాన్ని పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిందిగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు సూచించారు. సోలార్ పవర్‌ప్లాంట్ స్థాపనకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు గడిచిన రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయని, తక్షణమే వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ జితేశ్ ఆదేశించారు. షాపింగ్ కాంప్లెక్స్‌లను శనివారం ఆయన పరిశీలించారు. మున్సిపల్ షాపింగ్‌కాంప్లెక్స్‌లో మహిళా సంఘాలతో ఫుడ్‌కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వివిధ రకాల టిఫిన్లు, స్నాక్స్, భోజనంతోపాటు రుచికరమైన ఆహార పదార్థాలను మహిళా సంఘాలు తయారు చేసుకొని ఇక్కడే వ్యాపారాలు జరిపేలా చూస్తామన్నారు. కమిషనర్ శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి పాల్గొన్నారు.

# బంగ్లాలో కొనసాగుతున్న హిందూ మత వ్యతిరేక అల్లర్లు.. మరో 3 ఆలయాలు ధ్వంసం

ఢాకా : బంగ్లాదేశ్‌లో హిందూ మత వ్యతిరేక అల్లర్లు కొనసాగుతున్నాయి. తాజాగా పోర్ట్ సిటీ చిట్టగ్యాంగ్‌లోని హరీశ్‌చంద్ర మున్సఫ్ లేన్‌లో ఉన్న శంతనేశ్వరి మాత్రి ఆలయంతోపాటు సమీపంలోని సోనీ ఆలయం, శంతనేశ్వరి కలిబరీ ఆలయాలను లక్ష్యంగా చేసుకున్న దుండగులు శుక్రవారం దాడి చేసి ధ్వంసం చేశారు. వందలాది మంది ఆందోళనకారులు హిందూ, భారత వ్యతిరేక నినాదాలు చేస్తూ ఇటుకలతో ఆలయాలపై దాడి చేసి విధ్వంసం సృష్టించారు. అయితే, పోలీసులు మాత్రం ఈ ఘటనను తేలిగ్గా తీసుకున్నారు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఇటుకలు విసురుకునే క్రమంలో ఆలయాలు స్వల్పంగా దెబ్బ తిన్నాయని పేర్కొన్నారు. మిలటరీ రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చింది. మరోవైపు ఇస్కాన్‌కు చెందిన హిందూ పూజారి శ్యామ్ దాస్, మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల అరెస్టయిన హిందూ, ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణ దాస్‌ను కలిసేందుకు జైలుకు వెళ్లిన సమయంలో శ్యామ్ దాస్‌ను, మరో వ్యక్తిని అరెస్టు చేశారని, అలాగే కృష్ణ దాస్ కార్యదర్శి కూడా అదృశ్యం అయ్యారని ఇస్కాన్ కోల్‌కతా అధికార ప్రతినిధి రాధారామన్ దాస్ తెలిపారు. దీనిపై బంగ్లాదేశ్ అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు భైరవ్‌లో ఉన్న ఇస్కాన్ కేంద్రంలో కొందరు దుండగులు విధ్వంసం సృష్టించారు. ఇందుకు సంబంధించిన వీడియోను రాధారామన్ దాస్ ట్వీట్ చేశారు. ఇక నుంచి బంగ్లాదేశ్‌కు చెందిన వారికి చికిత్స చేయొద్దని



కోల్‌కతాలోని జేఎన్ రే దవాఖాన నిర్ణయించింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు, భారత దేశ జెండాను అవమానించిన ఘటనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు దవాఖాన అధికారి సుభ్రాంశు భక్త్ వెల్లడించారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఢాకా దీర్ఘకాల ద్వైపాక్షిక ఆందోళనలను భారత దేశం పరిష్కరించాల్సి ఉందని, అయితే ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలపై తాము ఇంకా ఆశాజనకంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ స్పష్టం చేసింది. ఇస్కాన్ నేత కృష్ణదాస్ అరెస్ట్‌తో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బంగ్లా విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హొస్సేన్ మాట్లాడారు.

# పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి అందరం కృషి చేద్దాం : మెదక్ ఎంపీ

శివంపేట : ప్రజాసేవకే తన జీవితం అంకితం అని మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు అన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం అందరం పాటు పడదామని ఆయన చెప్పారు. శివంపేట మండలంలోని పిలుట్ల గ్రామంలో మాజీ సర్పంచ్ శివంపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో సొంత డబ్బుతో గ్రామ ప్రజలకు తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకే తన జీవితం అంకితమని పేర్కొన్నారు. సొంత డబ్బుతో గ్రామ మాజీ సర్పంచ్ శివంపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి మినరల్ ప్లాంట్ ప్రజల కోసం ఏర్పాటు చేయడం పట్ల ఆయనను అభినందించారు. గ్రామాల్లోనూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతనం కోసం కృషి చేయవలసిన అవసరం ఉన్నదని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎన్నికలకు వస్తాం సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లోనూ కమిటీలు వేసి అందరి సమన్వయంతో పార్టీ బలోపేతనం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు ఆయన సూచించారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు సభలో




తెలిపారు. ముదిరాజ్ సంఘం భవనానికి నిర్మాణానికి ఐదు లక్షలు. గౌడ సంఘం భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు తెలిపారు. వచ్చే మార్చిలోగా ఆయా సంఘాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయిస్తానని ఈ సమావేశంలో వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు ఏ మురళీధర్ యాదవ్, నర్సాపూర్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశం గౌడ్, భారతీయ జనతా పార్టీ నాయకులు రమణారావు గూడ, రాజేందర్ పాపా, రమేష్ గౌడ్, అశోక్ షాదుల్లా, వినోద్ కుమార్, భాస్కర్ గౌడ్, గిరి, ఆరే గ్రామాలకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో చదివే తెలుగు విద్యార్థుల్లో టెన్షన్ టెన్షన్..!

అమెరికాలో చదువుతున్న తెలుగు విద్యార్థుల్లో టెన్షన్ వాతావరణం మొదలైంది. అమెరికా యూనివర్సిటీలు విదేశీ విద్యార్థులకు హెచ్చరిక చేశాయి. సెలవుల కోసం స్వదేశానికి వెళ్లినవారు వెంటనే వచ్చేయాలని విదేశి విద్యార్థులకు మెసేజ్‌లు పంపాయి. అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డోనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసే లోపు విద్యార్థులు తిరిగి రావాలని ఆదేశించాయి. ట్రంప్ ప్రమాణస్వీకారంలోపే అమెరికా వెళ్లేందుకు విద్యార్థులు టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. వ్యాలిడ్ వీసా ఉన్నా కూడా రిస్క్ తీసుకోవడానికి తెలుగు స్టూడెంట్స్ ఇష్టపడటం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెలలో ఇండియా, అమెరికా ఫ్లైట్స్ దాదాపు ఫుల్ అయ్యాయి. అయితే, గత 2016 లో చాలా మంది విదేశీ విద్యార్థులను ట్రంప్ వెనక్కి పంపించారు. దీంతో తెలుగు విద్యార్థుల్లో హడావుడి మొదలైంది. కాగా, 47వ అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మొదటి రోజే కీలక నిర్ణయాలు తీసుకోకున్నట్లు టాక్ నడుస్తోంది. ఆర్థికం, ఇమ్మిగ్రేషన్ లాంటి అంశాలపై ఆయన సంతకం చేసే చాన్స్ ఉంది. ట్రంప్ ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కొత్త విదానాలు



తీసుకువస్తే ట్రావెల్, వీసా ప్రాసెసింగ్‌లో సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ విద్యార్థులు, స్టాఫ్‌కు అమెరికా వర్సిటీలు ఆదేశాలిచ్చాయి. అమెరికాలో 54 శాతం భారత్, చైనాకు చెందిన విద్యార్థులే ఎక్కువ ఉన్నట్లు నివేదికలు ఉన్నాయి. తాజాగా నివేదికల ప్రకారం అగ్రస్థానంలో భారత విద్యార్థులు ఉన్నట్లు యూస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ డోర్స్ 2024 నివేదిక తెలిపింది.

# గచ్చిబౌలిలో భారీగా గంజాయి తరలిస్తున్న కారు పట్టివేత

గచ్చిబౌలిలో భారీగా గంజాయిపట్టుబడింది. కారులో తరలిస్తున్న 20 కిలోల గంజాయిని తరలిస్తున్న కారును శంషాబాద్ డీటీఎస్ అధికారులు పట్టుకున్నారు. టాటా విస్టా కారులో గంజాయి తరలిస్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు నానాక్‌రామ్ గూడలో ఓ కారును పట్టుకున్నారు. అందులో తనికీలు నిర్వహించగా.. భారీగా గంజాయి బయటపడింది. గంజాయిని కారు డిక్కీ కింద డూమ్ లలో దాచి ఉంచినట్లు పోలీసులు గుర్తించారు. కారు డూమ్‌లను తొలగించి చూడగా.. అక్రమంగా తరలిస్తున్న 20 కిలోల గంజాయి ప్యాకెట్ల రూపంలో బయటపడింది. పట్టుబడిన గంజాయిని స్వాధీనం చేసుకున్న అధికారులు.. నిందితుడు బిక్రమ్ తప్పించుకొని పారిపోయినట్లు చెబుతున్నారు. అలాగే గంజాయి తరలించేందుకు ఉపయోగించిన టాటా విస్టా కారును సీజ్ చేసినట్లు వెల్లడించారు.



## మలిదశ ఉద్యమ తొలిఅమరుడు పోలీస్ కిష్టయ్య



సైదాపూర్,డిసెంబర్01(తెలంగాణ పత్రిక):తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కేంద్రంలో వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు కోసం క్రిష్టియ చేసిన త్యాగాన్ని స్మరిస్తూ పోలీస్ కృష్ణయ్య అమరహే అంటూ నినాదాలు చేశారు.గత ప్రభుత్వం వారికి విగ్రహం ఏర్పాటు చేయాలని చెప్పి కూడా చేయలేకపోయిందని,ఈ ప్రభుత్వమన్న చేయాలని ముదిరాజులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్,మహాసభ మండల అధ్యక్షులు రేగుల అశోక్,మండలప్రధానకార్యదర్శి,గుల్లఅశోక్,ముదిరాజ్మహాసభయూత్నియోజకవర్గఇన్చార్జ్దద్దిపవన్ముదిరాజ్,గుల్లఅజయ్ముదిరాజ్,తెలంగాణఉద్యమకారుల మండల అధ్యక్షులు వస్తాదులసదానందం,సైదాపూర్ గ్రామ అధ్యక్షుడు నెల్లిరాములు,దుద్దెనపల్లిఅధ్యక్షులుపెసరుసంపత్,గుల్లసారయ్య,నీర్ల వెంకట రాజం , బోల్ల సమ్మయ్య ,నెల్లి సదానంద, నీర్ల మల్లేష్,నెల్లి శ్రీనివాస్, గాలిబు రమేష్, పోలుదాసరి ప్రవీణ్ , మామిడి సురేష్,నెల్లి అశోక్, గుల్ల హరీష్, బొల్లి సురేష్,గుల్ల రాజు,మద్ది రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థికాభివృద్ధిలో పాడిపరిశ్రమ ముఖ్యపాత్ర





### -ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...
### - శిబిరం ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..

చిగురుమామిడి,డిసెంబర్01 (తెలంగాణ పత్రిక):రైతుల ఆర్థికాభివృద్ధిలో పాడిపరిశ్రమ ప్రాధాన్యత ముఖ్యపాత్ర పోషిస్తుందని,గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు సూచించారు.ఆదివారం కరీంనగర్జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట,సుందరగిరి గ్రామాల్లో పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ,కోరుట్లలోని వెటర్నరీ కళాశాల,పశువైద్యం,పశుసంవర్ధక శాఖ కరీంనగర్ జిల్లా వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహించారు.ముఖ్య అతిథులు గా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు హాజరై పశువైద్య శిభిరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం పశు సమర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆవులు,గేదెలు, గొర్రెలు,మేకలు,కోళ్లు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని,గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పశువుకు అన్ని రకాల టీకాలు వేసుకోవాలని, సమీకృత దాన వాడి ఎక్కువ పాలు దిగుబడి పొందాలని సూచించారు.చూడలకు నట్టల నివారణ మందులు, పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, కృతిమ గర్భధారణ, సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు.ఈ శిబిరంలో 82పశువులకు గర్భ పరీక్షలు,గర్భాశయ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు,322మందుల చికిత్సలు,5శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు పశు వైద్య శాఖ అధికారులు తెలిపారు.పశు పోషణలో ఖనిజ లవణ మిశ్రమం ప్రాముఖ్యతను వివరించారు.ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశువులకు ప్రబలుతున్న వివిధ వ్యాధులు, వాటి నివారణ చర్యలు,నూతననిర్వహణపద్ధతులు,పలుఅంశాలపైరైతులకుఎన్ఎస్ఎస్సమన్వయకర్తలుఅవగాహనకల్పించారు.పాడిరైతులకుమినరల్మిక్స్ మెంట్ప్యాకెట్లు,నట్టల మందులు, వివిధ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.రైతుల నుంచి వస్తున్న స్పందన పట్ల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శ్రీనివాస్,కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అసోసియేట్ డీన్, డాక్టర్ వేణుగోపాలరావు,పాల కేంద్రాల అధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్,తిరుపతి,పాలకేంద్రం రూట్ సూపర్వైజర్ సీతా రవి,కరీంనగర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సకారం,డాక్టర్ అంబికా,డాక్టర్ శ్రీనివాస్,ఇతర అధ్యాపకులు 71మంది విద్యార్థులు జంతు హస్బెండరీ విభాగం వైద్యులు డాక్టర్ విజయ్భాస్కర్,డాక్టర్సాంబరావు,పాలకేంద్రండైరెక్టర్లుగూళ్లనాగరాజు, కాషవేణిరాజయ్య,మర్రిఐలేష్,మర్రిబాలయ్య,పొతరవేణిరాజయ్య,సంధి రాంరెడ్డి, రవి, చంద్రయ్య, కార్యదర్శిశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషి ప్లంబింగ్ ఎలక్ట్రిషన్ పెయింటింగ్ అధ్యక్షులుగా బోయిని సంపత్



### -ఉపాధ్యక్షుడిగా కాశపాక లక్ష్మణ్,కోశాధికారిగా సుంకే సుధాకర్ లు ఎన్నిక..

చిగురుమామిడి,డిసెంబర్01(తెలంగాణ పత్రిక)స్వయంకృషి ప్లంబింగ్ ఎలక్ట్రిషన్ అండ్ పెయింటింగ్ నవాబుపేట(అండర్ సీఐటీయూ)నవాబుపేట గ్రామ శాఖ తాజా మాజీ అధ్యక్షులు బోయిన వేణు,ఉపాధ్యక్షులు కొడ ముంజ రవి,సుంకే సుధాకర్,సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఆదివారం ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా బోయిని సంపత్, ఉపాధ్యక్షులుగా కాశపాక లక్ష్మణ్,కోశాధికారిగా సుంకే సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బోయిని వేణు తెలిపారు.అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ,సంగం అభివృద్ధికి ఎల్లవేళల కృషి తోడ్పాటునిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.సంఘ సభ్యులకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా అందుబాటులో ఉండి తన వంతు సహాయం చేస్తానని చెప్పారు.నూతన అధ్యక్షుడు సంపత్ కు సభ్యులందరు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బోయిని సంజీవ్, కాశపాక చిన్న సంపత్,కాశపాక చిన్న సంపత్, కాశపాక శంకర్, బోయిని మహేందర్, బోయినీ అజయ్,అన్న బోయిన ప్రేమ చందర్, బోయిని దేవేందర్, బోయిన్ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుంది

### -పేదలకు న్యాయం జరిగేదాకా బిజెపి పోరాటం ఆగదు



హుజురాబాద్ డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాక్షస పాలన కొనసాగుతుందని, పేద ప్రజలకు న్యాయం చేసే ఏ ఒక్క పని కూడా చేయకుండా గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అమలు చేయకుండా, రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ని గద్దె దించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బైక్ ర్యాలీ మరియు బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా మూడో తారీకు ఉదయం వీణవంక మండలం మామిడాలపెల్లి గ్రామం నుండి జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి, మాచినపల్లి, కోరపెల్లి, బిజిగిరిషరీఫ్, నాగంపేట నుండి ఇల్లంతకుంట మండలం ప్రవేశిస్తుందని ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ కార్యకర్త ఈ బైక్ ర్యాలీలో పాల్గొవాలని బినాయకులు కోరారు. కార్యక్రమంలో సభ్యత జమ్మికుంట మండల ఇంచార్జ్ ఆకుల రాజేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గాజుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ మండల్ ఎంపిడిఓ గా యు. కృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 01:తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల్ ఫుల్ అడిషనల్ చార్జ్ ఎంపిడిఓ గా యు. కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు,లింగాపూర్ ఎంపిడిఓగా ఉన్న రామేశ్వర్ గుండెపోటుతో మర్ణించారు,వారి స్థానం లో సిర్పూర్ యు ఎంపిడిఓ యు. కృష్ణరావు ను లింగాపూర్ ఫుల్ అడిషనల్ ఛార్జ్ నియమించారని వారు అన్నారు.



## ఈ నెల 4 న ముఖ్యమంత్రి బహిరంగ సభ

కాంగ్రెస్మండలఅధ్యక్షులుఇప్పశ్రీనివాస్రెడ్డి చొప్పదండి,తెలంగాణ పత్రిక, డిసెంబర్ 01 ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 4 వ తేదీన పెద్దపల్లి పట్టణంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కోరారు.కాంగ్రెస్ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించి చొప్పదండి మండలం నుండి అధిక సంఖ్యలో జనసమీకరణ చేసి బహిరంగ సభకు తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రైతులను బెదిరిస్తున్న వ్యవసాయ సహకార సంఘం దళారులు

### -తేమ శాతం లేదునీ లోడు నీకు పంపిస్తున్నలేకుంటే సంచికి 10కిలోలు తరుగు తీయమంటావా అంటూ హెచ్చరిక



తెలంగాణ పత్రిక డిసెంబర్ 1: గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో గుండ అనిల్ అను రైతు ఆవేదన చెందుతూ రైతులను ఇబ్బంది పెడుతున్న వ్యవసాయ సహకార సంఘం రైస్ మిల్లరు యజమానులు, రైతు ఎండ,వాన అనకుండా ఆరుకాలం కష్టపడి సాగుచేసి పంట పండించినంక వరి ధాన్యం కుప్పలు పోసి, వర్షం పడితే ధాన్యం నీటిమయం అయితది అనే ఉద్దేశంతో కష్టం వృధా అయితుంది అని నిద్ర ఆగారం లేకుండా ఎండ పెట్టి వచ్చిన పంట కొనుగోలు అయ్యేవరకు ఆగులు బుగులుతూ బతుకుతున్న రైతులు 40 కిలోల సంచి తూకం వేస్తే 2,200 తరుగు తీస్తారు నా పంట 156 సంచులకి ఒక్కొక్క సంచికి 2 కిలోల 200 తరుగు చొప్పున 156 సంచులకు మూడు క్వింటాళ్ల 400 కిలోలు మొత్తం తరుగు తీశారు దానికి ఒప్పుకున్న తర్వాత రెండు మూడు సార్లు వచ్చి వడ్లు క్షుణంగా పరీక్షించి వడ్లు మంచిగానే ఉన్నాయి. జోకి తీసుకుపోయిన తర్వాత మరుసటి రోజు ఫోన్ చేసి మ్యా నారు తేమశాతం ఎక్కువ ఉంది సంచికి పది కిలోలు తక్కువ వస్తుంది అని ఫోన్ చేసి చెప్పారు, సారు నాకు మ్యానరు తెలియదు నాకు తీసుకపోయినా కాడికి 62 కింటలు వడ్లకు డబ్బులు రావాలి అంటే రైతును బెదిరిస్తూ నీ వడ్లు నీకు రిటర్న్ పంపిస్తున్నాం అన్ని బెదిరిస్తున్నారు రైతు తల పట్టుకొని ఆవేదన ఎవరికి చెప్పాలి ఎవరు మమ్మల్ని పట్టించుకుంటారు కలెక్టర్ చెప్పేటివి ఒక్క మాట కూడా నిజాలు చేస్తలేరు దళారులు అని రైతు ఆవేదన చెందాడు

## ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డు అందుకున్న డాక్టర్ బాలు..

### -74 సార్లు రక్తదానం మరియు తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహిస్తున్నందుకు గాను..



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో గల సమావేశ మందిరంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగతంగా 74 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహించడం,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ 17 సంవత్సరాలుగా రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కాను ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డు 2024 ను ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమే అని సకాలంలో రక్తం దొరకక చాలామంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని రక్తదానానికి యువత ముందుకు రావాలని ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రాజెక్టు అధికారి సుధాకర్,నాగరాజులకు, రక్తదాతలకు,మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ప్రజా పాలన విజయోత్సవాల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### -విద్యాధికారి జయరాములు ఆధ్వర్యంలో



పెబ్బేరు డిసెంబర్01 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండలంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయరాములు ఆధ్వర్యంలో పెబ్బేరు మండల వనరుల కేంద్రం నందు వ్యాసరచన పోటీలను ఆదివారం నిర్వహించారు.ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను 40 విద్యార్థులకు నిర్వహించారు.ఇంగ్లీష్ మీడియంలో వ్యాసరచన పోటీలో విజేతలైన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థిని హాసిని,తెలుగు మీడియంలో రంగాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని రజియా బేగం విజేతలుగా నిలిచారు.విజేతలకు సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయరాములు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కష్టపడి చదవడం అలవర్చుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలనుంచుకొని ఆ దిశగా నిరంతరం సాధన చేయాలని సూచించారు. క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అన్నారు. సెల్ ఫోన్లతో సమయాన్ని వృధా చేయవద్దని సూచించారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులుశ్రీనివాసులు,గోపాల్నాయక్,కమలాకర్,సాయికుమార్,శ్వేత,ఫరీదా, విద్యార్థులు పాల్గొన్నారు

## చలో కలెక్టర్ కార్యాలయం పాదయాత్రను జయప్రదం చేయండి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్



తెలంగాణ పత్రిక : పానుగల్ మండలం ప్రతినిధి డిసెంబర్ 1ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రేమద్దుల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేమద్దుల గ్రామంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థుల సంబంధించిన పాఠశాలలో 160 మంది విద్యార్థులు తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం లకు సంబంధించి విద్యార్థులను ఒకటే క్లాస్ రూమ్లో విద్యాబోధన జరగడం వల్ల విద్యార్థులకు పాఠాలు అర్థం కావడం లేదు బిల్డింగును ఏర్పాటు చేయాలని అప్పటి ఎమ్మెల్యే గారిని కోరగా మన ఊరి మనబడి ప్రణాళికలో బిల్డింగును సాంక్షన్ చేయడం జరిగింది. ఆ బిల్డింగు క్వాలిటీ తక్కువగా నాసిరికంగా ఉందని భవిష్యత్తుకు ఉపయోగపడాలని. పనులను నిలిపివేసి నాణ్యతతో నిర్మించాలని డిమాండ్ చేస్తూ అప్పటి ఎమ్మెల్యే గారికి. గత సంవత్సరం డిసెంబర్ లో కలెక్టర్ గారికి వివిధ దశల్లో ఎస్ఎఫ్ఐ గా వినతి పత్రాలు అందజేయడం జరిగింది. సంవత్సరం గడుస్తా ఉన్న పాఠశాల బిల్డింగును ప్రారంభించకపోవడం. నూతన బిల్డింగును. కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని డిమాండ్ చేస్తూ రేపు జరిగే కలెక్టర్ పాదయాత్ర కార్యక్రమాన్ని. విద్యార్థులు యువకులు, మేధావులు రాజకీయ నేతలు ప్రజలు అందరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ అజయ్, శివ, దినేష్

## నూతన కానిస్టేబుళ్లు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 01 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం లో నూతన కానిస్టేబుళ్లువిధుల్లో అప్రమత్తంగా ఉండాలని సీఐ అశోక్ న రా చిం చా ర ు. ఆ ది వా ర ం బాన్సువాడ పోలీస్ స్టేషన్లో ట్రెయినింగ్ పూర్తి చేసుకొని నూతనంగా వచ్చిన 13 మంది కానిస్టేబుళ్లు రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా కానిస్టేబుళ్లను సీఐ అభినందించారు.



# ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలి..



-మాల మహానాడు డిమాండ్..
-మాల మహానాడు సింహ గర్జనకు తరలిన నాయకులు..

హుజురాబాద్ డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను మానుకోవాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులో జరిగే మాల మహానాడు సింహ గర్జనకువందలాదిగా నియోజకవర్గం నుండి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగానే కాకుండా, దళితుల ఐక్యత కోసం మాల మహానాడు కృషి చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్లు వేసి కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇప్పుడు మాలలకు అన్యాయం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇకనైనా వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోకపోతే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మాలల ఐక్యతతోనే ఎస్సీ వర్గీకరణకు చరమగీతం పాడాలని అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం అన్యాయం అన్నారు .రాజకీయ దురుద్దేశంతోనే మాల, మాదిగలను విడదీస్తున్నారని మండిపడ్డారు. మాలలంతా ఐక్యతతో ముందుకు సాగకపోతే మనుగడ కష్టంగా మారుతుందన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వర్గీకరణ పై పునరాలోచించుకోవాలని, తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరు స్వామి, రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, మాల మహానాడు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పాక సతీశ్, భోగం దశరథం, తొగరు బుచ్చయ్య, జూపాక శ్రీనివాస్, కాయిత రాములు, వేముల పుష్పలత, సొల్లు సునీత, తోగరు బిక్షపతి, బత్తుల సమ్మన్న, కోడిగుటి ప్రవీణ్, సిరిమల రాజు, కత్తరమల సదానందం, పోతుల సంజీవ్,ఎడ్ల బక్కయ్య,ఎడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవగాహనతోనే హెచ్ఐవి దూరం"





-అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1,
వరల్డ్ ఎయిడ్స్ డే 2024 సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి తదుపరి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మనము ఈ వ్యాధిని దూరం చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఒకప్పుడు ఈ వ్యాధి అంటే చాలామంది భయపడే వారిని అలాగే ఆత్మహత్యలు కూడా చేసుకునే వారిని కానీ ప్రస్తుతం ఆధునిక చికిత్స ద్వారా హెచ్ఐవి సోకిన వారికి క్రమంగా మందులు వాడితే ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరిలాగే జీవించే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే మనము రాబోయే రోజుల్లో హెచ్ఐవి నిర్మూలించే అవకాశం ఉందని తెలియజేశారు.వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరి నియంత్రణ సంస్థ వివిధ కళాశాల మరియు పాఠశాలలో వ్యాసరచన పోటీలు, పోస్టర్లు తయారీ అలాగే రంగోలి పోటీల నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే హెచ్ఐవి నిర్మూలన కోసం పనిచేసే ఆరోగ్య సిబ్బందిని మరియు స్వచ్ఛంద సంస్థల సిబ్బందిని ప్రశంస పత్రాలతో తో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాధిక గారు ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డా ఫరీదా,గారు, ఏ ఆర్ టి నోడలు ఆఫీసర్ డాక్టర్ శరత్ , ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ, డిపిఓ పద్మజ, డి పిఎం సుధాకర్, జిల్లా ఎయిడ్స్ నివారణ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది,(సేవసంగం, వై ఆర్ జి కేర్ , వర్ద్, పాజిటివ్ నెట్ వర్క్, సాయి చారిటబుల్ ట్రస్ట్, హెల్పింగ్ హ్యాండ్స్ )మరియు వివిధ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్స్ (ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , సౌత్ క్యాంపస్ తెలంగాణ యూనివర్సిటీ , పిజిఆర్ స్ఫూర్తి, ఇది కళాశాల, గంజి స్కూల్ , ప్రభుత్వ పాఠశాల దేవునిపల్లి )పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం



-ఎంపీ సురేష్ శెట్కార్
- ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ.

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01,
ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ,ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. కామారెడ్డి జయశంకర్ కాలనీ లోగల ఓంకారేశ్వరాలయంలో వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథితులుగా వారు హాజరై మాట్లాడారు. ఓంకారేశ్వరాలయంలో షబ్బీర్ అలీ ఎంపీ సురేష్ శెట్కార్ లుప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మనిషి ఎంత డబ్బు సంపాదించిన తన ఆరోగ్యం కోసం, మనశ్శాంతి కోసం ఆలయాలకు వెళ్లాలన్నారు.కామారెడ్డి నియోజకవర్గంలోని హిందూ ఆలయాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా ఓంకారేశ్వర ఆలయానికి తన వంతు సహాయం అందించానని గుర్తు చేశారు. వీరశైవ లింగాయత్ సమాజ్ అభివృద్ధికి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ ఓంకారేశ్వర ఆలయం కు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ అయిన తర్వాత ఓంకారేశ్వర ఆలయం కు మొదటిసారి గా రావడం జరిగిందని ఎంపీ షెట్కర్ అన్నారు. ఓంకారేశ్వర్ ఆలయం కు వీరశైవ లింగాయత్ సమాజం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సురేష్ శెట్కర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు కపిల ప్రభాకర్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ లకు శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గడ్డం హిందూ ప్రియ, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కౌన్సిలర్ , వీరశైవ లింగాయత్ సమాజ్ కార్యదర్శి శివరాములు ఉపాధ్యక్షులు పట్నం శెట్టి శ్రీనివాస్, మదం శెట్టి ఆంజనేయులు, కోశాధికారి ఇంద్రశేఖర్, పటేల్ రాజు, సంగమేశ్వర్, మారుతి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవతోనే.. నిజమైన సంతృప్తి..

-ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన
-ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక):సమాజ సేవతోనే ఆత్మసంతృప్తిని ఇస్తుందని ఎస్బిఐ జిఎం ప్రకాష్ చంద్ర భరోర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీలో ఆదివారం ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్ జనరల్ సెక్రటరీ ఆంజనేయ ప్రసాద్, సెక్రటరీ జనరల్ కృష్ణంరాజు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ నర్ర సంతోష్ చందర్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ప్రకాష్ చంద్ర బారోర్ మాట్లాడుతూ ఎంత పెద్ద ఉద్యోగం చేసిన సమాజ సేవ చేస్తేనే ఆత్మ సంతృప్తి చెందుతుందని , నిరంతర పోటీ జీవితంలో పడి ఆరోగ్యాలను మరచిపోతున్నాం అని, ఎంత డబ్బు ఉన్న సరైన ఆరోగ్యం ఉంటేనే ముందుకు సాగడం జరుగుతుందని ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం బసవ తారకం, అపోలో కార్పొరేట్ ఆసుపత్రుల ద్వార ఉచిత అరోగ్య శిబిరం నిర్వహించం ఈ క్యాంపులో ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్ కి సంబంధించిన దాదాపు 500 మంది సాధారణ వైద్యంతోపాటు బీపీ షుగర్, క్యాన్సర్, కార్డియాలజీ టెస్టు, కంటి ఆసుపత్రి సేవలు ఉపయోగించుకున్నారని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 40 మంది పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన లంబాడ నృత్య ప్రదర్శనకు బహుమతి ప్రదానం చేశారు. సొంత ఊరిలో వైద్య శిబిరం నిర్వహణపై ఏవో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంతోష్ ని అభినందించారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల త్యాగం వెలకట్టలేదని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు జనరల్ మేనేజర్ ప్రకాష్ భారోర్, డిజీఎం జీతేంద్ర కుమార్, డీజీఎం (బివో) వివేక్ చంద్ర జైస్వాల్, రీజినల్ మేనేజర్లు అరుణ జ్యోతి , వెంకటేశ్వర్లు, ఏజీఎంలు రాజ్ కిరణ్ రమణ చీఫ్ మేనేజర్లు మైపాల్ కృష్ణారెడ్డి బ్యాంక్ అధికారులు, డాక్టర్లు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్



హుజురాబాద్ డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారము ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లే పెల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ భాద్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, శ్రీరాముల కిషన్ , ఆర్ ప్రభాకర్, పంజల కుమార స్వామి లకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశ్ నియామకంలో పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫివి రాజ్ కుమార్,సీనియర్ న్యాయవాదులు జనార్ధన్ గౌడ్,డివి రమణ,శ్రీనివాస్ గౌడ్,విలాస్ రావ్, పర్శరాములు, అభినందలు తెలిపారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలో ఉండాలి





నస్పూర్, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక): నస్పూర్ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలో ఉండాలని మంచిర్యాల డిఈఓ యాదయ్య తెలిపారు. ఆదివారం నస్పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము సంధర్భంగా పునరుత్పాదక వనరుల శక్తి అనే అంశం పై నస్పూర్ ఎంఆర్సీలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభ పాటవాలను పరీక్షించాడానికి పోటీలు నిర్వహిస్తారని, అందరు క్రమశిక్షణతో చదివి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దామోదర్ రావు, మండల నోడల్ అధికారి రామన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది తదితరు పాల్గొన్నారు. విజేతలు గా మొదటి బహుమతి జడ్పాహెచ్ఎస్ తీగల పహాడ్ పాఠశాల విద్యార్థి రిషిత్, రెండవ బహుమతి జడ్పిహెచ్ఎస్ నస్పూర్ స్కూల్ విద్యార్థి శ్రీసస్య, మూడవ బహుమతి కేజీబీవీ స్కూల్ విద్యార్థి హసీని లకు బహుమతులు డిఈఓ అందించారు. బహుమతులు అందిస్తున్న డిఈఓ యాదయ్య బదీలిపై వెళ్తున్న వారికి ఘన సన్మానం నస్పూర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదీలిపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ముత్యాల సంపత్, కర్రె రమణ, సిరంగి చంద్రప్రకాష్ లు బదీలిపై ములుగు, భూపాలపల్లి జిల్లాలకు వెళ్తున్న సందర్భంగా వారికి, సింగరేణిలో విధులు నిర్వహించి రిటైర్మెంట్ ఐన ఇరుకుల రాములు, అపరాధ శ్రీనివాస్ లను వాకర్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ రవి, కుసి తిరుపతి, జక్కుల, రాజేందర్, గట్టు సదానందం, తదితరులు కుమార్ వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# డీఈఓ గారు ఎంఈఓ లను పట్టించుకోండి





తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: తెలంగాణ స్టూడెంట్ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావూరం శ్రీకాంత్ కామారెడ్డి జిల్లా జుక్కల్ కాంసెన్సీ మద్నూర్ మండల పరిధిలోగల పెద్ద ఎక్లరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించడం జరిగింది ఈ ఉన్నత పాఠశాలలో అరకొరగా వసతులు నాణ్యమైన భోజనం మాకు కరువైపోయిందని విద్యార్థుల మొర సరైనటువంటి వాష్రూమ్స్ లేవని పడిపోయిన రేకుల షెడ్ లోని వంట వండుతున్నారని అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా వచ్చినటువంటి రూపాయలను సరైనటువంటి పూర్తి పనులకు వినియోగించలేదని విద్యార్థి సంగం నాయకుల దృష్టికి రావడంతో గురువారం రోజున తెలంగాణ స్టూడెంట్ పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావరం శ్రీకాంత్ మధ్యన భోజనాన్ని పరిశీలించాలని వెళ్తే ఆ పాఠశాలలో ఉన్నటువంటి ఎం నాగయ్య అనే ఉపాధ్యాయులు మా ఎంఈఓ గారి పర్మిషన్ లేనిదే ఏ విద్యార్థి సంఘం నాయకులకు మేం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసే అవకాశం ఇవ్వమని చెప్పారని ఓ పత్రిక ప్రకటనలో మావురం శ్రీకాంత్ విద్యార్థి సంఘం నాయకులు తీవ్ర ఆవేదనను మండల విద్యాశాఖ అధికారిపై వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ గౌడ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1,
ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామ మాజీ ఎంపీటీసి, ఎమ్మెల్యే మదన్ మోహన్ అనుచరుడు శ్రీధర్ గౌడ్ శనివారం హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో మరణించగా అయన వైద్యానికి అయిన మొత్తం ఖర్చులు ఎమ్మెల్యే చెల్లించి భౌతిక కయాన్ని కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది. ఆదివారం కళ్యాణి గ్రామంలో అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ శ్రీధర్ గౌడ్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. శ్రీధర్ గౌడ్ భౌతిక కాయాం దగ్గర భావోద్వేగం గురి అయిన ఎమ్మెల్యే కన్నీరు పెట్టుకున్నారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ శ్రీధర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న శ్రీధర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. చాలా సంవత్సరాలనుండి నుండి తనతో చాలా దగ్గరగా పని చేసాడని, మంచి నాయకున్ని కోల్పోయినందుకు చాలా బాధగా ఉందని ఎమ్మెల్యే బావోదవేగాన్ని తెలియచేసారు.

# సోషల్ మీడియా పోస్టులతో కించపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):– జిల్లాలోని నెన్నెల మండలం కోనంపేట గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న మహిళ పై సోషల్ మీడియాలో, వాట్సాప్ స్టేటస్ లో అనుచిత వ్యాఖ్యలు పెట్టి, కించపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నెన్నెల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నెన్నెల మండలం కోనంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న ఆమె గురించి కోనంపేట గ్రామానికి చెందిన ఎన్కె 24 యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ రామటెంకి శ్రీనివాస్ సదరు ఉపాధ్యాయురాలుగా గురించి తప్పుడు సమాచారాన్ని ఎన్కె 24 ఛానల్ ద్వారా ఆ ఉపాధ్యాయురాలును అవమానపరిచే విధంగా వార్తను ప్రసారం చేసి, తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేర్చి, అదే వార్తను వాట్సాప్ స్టేటస్ లలో పెట్టి, ఆమెను అవమానించాడని ఉపాధ్యాయురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, డిసెంబర్ 1 డిపి ఈవో మల్కాజిగిరి సూచనల మేరకు ఏ ఈ ఎస్ మల్కాజ్గిరి పర్యవేక్షణలో, నిన్న రాత్రి అనగా %ణ%: 30.11.2024 ఉప్పల్, సిబ్బందితో కలిసి ఒరిస్సా బార్డర్‌లో నుంచి అక్రమంగా తీసుక వచ్చి హైదారాబాద్‌లో ఉప్పల్ మల్లాపూర్ లో అమ్మకానికి తీసుక వస్తున్న గంజాయిని అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తి ని పట్టుకున్నారు %హా%1: ఆనంద్ నహక్ తండ్రి బహాన్ నహక్, రెసిడెన్స్ చర్లపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వద్ద నుంచి (1.280) కిలోల గంజాయి బజాజ్ %జు 110శ% బైక్‌లి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను ఒరిస్సా బార్డర్ నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు.

# విద్యార్థినిలకు వ్యాచరచన పోటీలు నిర్వహణ కలెక్టర్ రాహుల్

## -మొదటి రోజు విజయవంతంగా ప్రజా పాలన





ప్రజావిజయోత్సవాలు విద్యా దినోత్సవం మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01: తెలంగాణ పత్రిక జిల్లా కేంద్రమైన మెదక్ లో ధ్యాన్ చంద్ చౌరస్తా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాలలో ప్రజా పాలన విద్యా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్రుత్యామ్నాయ ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన వ్యాచరచన పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మొదటి రోజులో భాగంగా ధ్యాన్ చంద్ చౌరస్తా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, సంబంధిత ఉపాధ్యాయులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు విద్యా దినోత్సవం 21 మండలాల్లో పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై విద్యార్థినులకు వ్యాచరచన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మెమొంటో ప్రశంసా పత్రాలతో సత్కరించడం జరిగిందన్నారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచన శక్తి అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యమని కలెక్టర్ అభివర్ణించారు.ప్రజా ప్రభుత్వంలో విద్యా శాఖకు సంవత్సర కాలంలో చేసిన ప్రభుత్వ చర్యలను తెలిపి వాటిని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పన, ఉచిత విద్యుత్, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, పండిట్స్ పీఈటీలు అప్ గ్రేడేషన్, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలో 562 పాఠశాలల్లో 20 కోట్ల రూపాయల వ్యయంతో మౌలిక వసతులు మెరుగు పరచడం జరిగిందని చెప్పారు, మండల విద్యాశాఖ అధికారి నియామకం గతంలో ముగ్గురు మాత్రమే ఉన్న మండల విద్యాశాఖ అధికారులు ఇప్పుడు ప్రతి మండలానికి ఒకరు చొప్పున 21 మండలాల్లో వీరిని నియమించడం జరిగిందన్నారు, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నియామకాల్లో భాగంగా, 617 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, 1681 మంది ఉపాధ్యాయులకు బదిలీలు జరగగా డీఎస్సీ -2024 ద్వారా 270 మంది కొత్త ఉపాధ్యాయులు నియామకాలు జరిగాయన్నారు.ఉచిత ఏకరూప దుస్తులు 78,288 మంది విద్యార్థులకు రెండు జతలు ఉచిత యాక రూపు దుస్తులు పంపిణీ చేశామన్నారు.

ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా 8 లక్షల 2928మందివిద్యార్థులకు6,61,355ఉచితపాఠ్యపుస్తకాలు,1,29,12 5 ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు, పాఠశాల నిర్వహణ గ్రాంట్ లో భాగంగా 1,51,98 వేల రూపాయలు మూడు నెలలకు గ్రాండ్ రూపంలో మంజూరు చేశారని చెప్పారు. డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంపుదల లో భాగంగా డైట్ చార్జీలు గతంలో ఉన్న దానికంటే 40 శాతం అధికంగా పెంచడం జరిగిందన్నారు. కాస్మెటిక్స్ చార్జీలు గతంలో కంటే 250 శాతం పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు ఈకార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 1. కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని మండల నాయకులు అందరూ కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఆయన పోలీస్ విధి నిర్వహణలో ఉంటూ తెలంగాణ ఉద్యమం కోసం మరణించడం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాన్ని ఆత్మ బలిదానం చేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ ఇన్చార్జి డాక్టర్ సాయిలు ముదిరాజ్. బాన్సువాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి గణేష్ నిజామాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కప్ప గణేష్ నిజామాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు హంగర్గ స్వరూప గంగాధర్ కొత్తపల్లి అధ్యక్షులు కోటగిరి సుదర్శన్ ఏక్లాస్ పూర్ అక్కసాయిలు రాంపూర్ అధ్యక్షులు కొండాపూర్ సాయిలు మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ ఎంపీటీసీ కొట్ట మనోహర్ మాజీ ఏఎంసి చైర్మన్ అబ్దుల్ హమీద్ బర్ల మధు బర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# పోచారం దగ్గర పది పైసలు తీసుకున్న రుజువు చేయండి నా తల నరికి పాదాల పెడతా

## -కోటాది రూపాయలు సంపాదించుకుంది ఎవరు?
## -ఇదంతా నియోజకవర్గం ప్రజలకు తెలియదా?
## -శాసనసభాపతిగా పదవి ఇచ్చిన కేసీఆర్ను మోసం చేసింది ఎవరు?
## -కష్టకాలంలో కెసిఆర్ వెనుక ఉండకుండా.. పార్టీ ఫిరాయించింది ఎవరు?



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం ద్రోణవల్లి సతీష్ సమావేశం నిర్వహించారు.30 ఏళ్ల కాలం పాటు తన భార్య పిల్లలను పట్టించుకోకుండా బాన్సువాడ ఎమ్మెల్యేగా పోచారం శ్రీనివాస్ రెడ్డి విజయానికి కృషి చేస్తే.. పలుమార్లు నియోజకవర్గం లో జరిగిన సభల్లో తనకు కుడి భుజం రాముడికి లక్ష్మణుడు ఏ విధంగా అండగా ఉన్నాడో,తనకు కూడా ద్రోణవల్లి సతీష్ ఉన్నాడు అంటూ,గొప్పగా చెప్పిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఇప్పుడు తన తనయుడుపోచారం భాస్కర్ రెడ్డి తను పోచారం కు దూరమైతే తాను రావణున్ని అయ్యానా? అంటూ మాజీ జెడ్పిటిస సభ్యులు ఉమ్మడి జిల్లాల సీనియర్ నాయకులు ద్రోణవల్లి సతీష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఇటీవల మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి,ద్రోణవల్లి సతీష్ పై చేసిన వ్యాఖ్యలపై ఆదివారం ఆయన తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ద్రోణవల్లి సతీష్ మాట్లాడుతూ... తనపై లేనిపోని ఆరోపణలు పోచారం భాస్కర్ రెడ్డి చేయడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన ప్రశ్నించారు.పోచారం గెలుపు కోసం 30 ఏళ్ల పాటు ఆస్తులు అమ్ముకొని,విజయానికి కృషి చేస్తే,ఇప్పుడు పార్టీకి దూరమైతే తనపై నిందలు మోపడం ఎంతవరకు సమంజసం అంటూ ద్రోణవల్లి సతీష్ ప్రశ్నించారు.రోజుకు 40 వేల రూపాయలు ఖర్చు పెడుతూ హంగామా చేస్తున్నానని ఆ డబ్బులు పోచారం ఇచ్చినవే అంటూ పోచారం భాస్కర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ద్రోణవల్లి సతీష్ తప్పు పట్టారు. 30 ఏళ్ల కాలంలో తాను పోచారం శ్రీనివాస్ రెడ్డి వద్ద ఒక్క పది రూపాయలు తీసుకున్నట్లు రుజువు చేస్తే తన తలను నరికి పాదాల వద్ద పెడతానని సతీష్ సవాల్ చేశారు. తన తండ్రి పేరు చెప్పి కోట్లు సంపాదించుకున్నారు అని పోచారం భాస్కర్ రెడ్డి తనపై ఆరోపణలు చేయడం పట్ల సతీష్ తీవ్రంగా స్పందించారు.30 ఏళ్ల కాలం పాటు పోచారం విజయానికి తాను,తన వంతుగా కృషి చేశానే తప్ప,ఏ రోజైనా ఒక్క పది రూపాయలు కూడా తీసుకోలేదని సతీష్ వెల్లడించారు.తనకున్న భూములు అమ్మి,నిర్మల్ జిల్లా భైంసా వద్ద 32 ఎకరాలు భూమి కొనుగోలు చేసుకుని బతుకుతుంటే... 72 ఎకరాలు భూమి కొన్నాడు అంటూ పోచారం భాస్కర్ రెడ్డి ప్రచారం చేయడం పై తీవ్రంగా స్పందించారు.దమ్ము ఉంటే తెలంగాణ తిరుమల దేవస్థానం దగ్గరికి వస్తావో, భైరవపూర్ లోని పాండంగా వితలేశ్వర ఆలయం దగ్గరికి వస్తావో ..రా? 1994లో మీ ఆస్తులు ఎన్ని ఇప్పుడు మీ ఆస్తులన్నీ నేను లెక్కలతో చెప్తాను? దమ్ముంటే తాను ఎక్కడైనా అక్రమంగా సంపాదించుకున్న ఆస్తి ఉన్నట్టు రుజువు చేస్తే ఆస్తి అంతా బీర్కూర్ ప్రజలకు పంచి పెడతానని,పోచారం భాస్కర్ రెడ్డికి సవాల్ చేశారు.ఇసుక మాఫియా చేసింది ఎవరు? ఇసుక అక్రమ దందా చేసి కోట్లు దండుకున్నది ఎవరన్నది? నియోజకవర్గ ప్రజలకు తెలుసు తాను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు అంటూ సతీష్,పరోక్షంగా పోచారం భాస్కర్ రెడ్డి పై ఆరోపణలు చేశారు. తనను బీర్కూర్లో మండలంలో తిరగకుండా చూస్తావా? దమ్ముంటే రా బీర్కూర్ మండల్ మే కాదు ఉమ్మడి జిల్లా అంతా తిరుగుతా? బెదిరిస్తావా? చంపుతావా? రా నేను సిద్ధంగా ఉన్నాను అంటూ సవాల్ చేశారు. 30 ఏళ్ల పాటు తన తండ్రి వద్ద ఉండి మండలాన్ని అప్పగిస్తేఆస్తులుసంపాదించుకొని చివరి సమయంలో పెద్ద మనుషులు వదిలి వెళ్లడం పట్ల ఆయన ఎంత బాధ కలిగిందో అని పోచారం భాస్కర్ రెడ్డి చెప్పడం పట్ల ద్రోణవల్లి సతీష్ స్పందించారు. తాను 30 ఏళ్ల కాలం పాటు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్ని పార్టీలు మారినా తాను కూడా పార్టీని మార్చు పోచారం శ్రీనివాస్ రెడ్డి విజయానికి కృషి చేస్తే ఇప్పుడు తనపై నిందలు మోపుతున్నారని ద్రోణవల్లి సతీష్ ఆరోపించారు. చెరువులలో,ప్రాజెక్టులలో గత ప్రభుత్వంలో గంగపుత్రులకు ఉచితంగా ఇచ్చిన చేప పిల్లల విడుదల్లో ఎవరు ఎంత కుంభకోణానికి పాల్పడ్డారు గంగపుత్రులందరికీ తెలుసుందని సతీష్ ఆరోపించారు.తానే కాదు తనతో పాటు మండల సర్పంచులు ఇంతమంది పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి గ్రామాల అభివృద్ధికి అప్పుచేసి అభివృద్ధి చేస్తే ఇప్పటివరకు బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పులపాలై ఇబ్బందులు పడుతుంటే తమను ఆదుకోవలసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పట్టించుకోవడం లేదంటూ సతీష్ ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డికి గత గులాబీ ప్రభుత్వంలో కేసీఆర్ వ్యవసాయ శాఖ మంత్రిగా, అంతేకాకుండా అత్యున్నతమైన శాసనసభ సభాపతిగా పదవి ఇస్తే కష్ట కాలంలో కేసీఆర్ వెనుక ఉండవలసిన పోచారం,కేసీఆర్ను నమ్మించి మోసం చేసి కాంగ్రెస్ లోకి చేరిన విషయాన్ని ద్రోణవల్లి సతీష్ గుర్తు చేశారు.నమ్మిన వ్యక్తికే ద్రోహం చేసిన ఘనత మీదేనని సతీష్ ఆరోపించారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి,తనయులపై ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా బాన్సువాడ లో జరిగిన రోడ్ షోలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమి వ్యాఖ్యలు చేశారు ఒక్కసారి గుర్తుంచుకోండి అంటూ పోచారం భాస్కర్ రెడ్డికి చురకలు వేశారు. ఇలాంటి ఘనత ఉన్న మీరు నాపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా? అంటూ సతీష్ తీవ్రంగా మండిపడ్డారు.బాన్సువాడ నియోజకవర్గంలో అరాచకాలు సృష్టిస్తుంది ఎవరు? అందరికీ తెలుసునని సతీష్ విమర్శించారు. స్థాయికి తగ్గ మాట్లాడేది తప్ప మించి మాట్లాడితే సహించేది లేదంటూ సతీష్ హెచ్చరించారు.ఇసుక మాఫియా,మొరం మాఫియా చేసింది నేనా..మీరా ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోండి.తాను పోచారం శ్రీనివాస్ రెడ్డి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నట్లు రుజువు చేయగలవా? తాను ఎన్ని ఖర్చు పెట్టాలో లెక్కలతో చూపుతానంటూ సతీష్ వెల్లడించారు.ఎవరు ఎలాంటి వారు తెలుసుకోవడానికి పచ్చిబట్టలతో తెలంగాణ తిరుమల దేవస్థానం ఆలయానికి రా అక్కడ భగవంతుని ప్రమాణంగా ఎవరు ఏం చేశారో? తెచ్చుకుందాం? ఎప్పుడు వస్తావు చెప్పు, తాను సిద్ధంగా ఉన్నానని భాస్కర్ రెడ్డికి సవాల్ చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ గా ఎంపికైన శ్యామలకు పదవి రాకుండా అడ్డుకున్నానని ఆరోపించడం పోచారం భాస్కర్ రెడ్డి కి తగదు అంటూ సతీష్ తీవ్రంగా మండిపడ్డారు.శ్యామలకు,తాను ఎన్ని రకాలుగా ఆదుకున్నానో ఒక్కసారి ఆమె వద్దకు వెళ్లి అడిగి తెలుసుకో పోచారం భాస్కర్ రెడ్డి.నోరు ఉందని తన తండ్రి ఎమ్మెల్యే అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరు సహించరు అంటూ సతీష్ మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్లో జగన్ అరాచక పాలనకు స్వస్తి పలికిన విషయాన్ని ఒక్కసారి గుర్తు తెచ్చుకో...పదవులు,అధికారం శాశ్వతం కాదు. ప్రజలకు మీర చేయండి. అప్పుడే ప్రజలు గుర్తిస్తారు అంటూ పోచారం భాస్కర్ రెడ్డికి హితవు పలికారు. మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు రాంబాబు,మాజీ సర్పంచ్ మారుతి,పుల్లెం బాబు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు స్వరూప శ్రీనివాస్,గంగపుత్ర సంఘం సీనియర్ నాయకులు నర్రా సాయిలు గ్రామాల తాజా మాజీ సర్పంచులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



## -బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

మందమర్రి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):-ఇటీవల ట్రైనింగ్ పూర్తిచేసుకుని నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న పోలీస్ కానిస్టేబుల్ లు అంకితభావంతో తమ విధులను నిర్వర్తించాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఉత్తర్వుల మేరకు మందమర్రి సర్కిల్ కు కేటాయించబడిన 23 మంది పోలీస్ కానిస్టేబుల్ లకు ఆదివారం మందమర్రి సర్కిల్ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ లు విధులు నిర్వర్తించే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని, శాంతిభద్రతలు నిర్వహించడంలో తమదైన పాత్ర నిర్వహించాలని, ప్రజల రక్షణే పోలీసుల కర్తవ్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హాకి పోటీలకు సైనిక్ విద్యార్థి ఎంపిక




చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 01 రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి పి. దుర్గరాజు హుజరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యు - 14 హాకి క్రీడా పోటీలలో పాల్గొని జాతీయ స్థాయిలో మధ్యప్రదేశ్ లోని భోపాల్ నిర్వహించే హాకి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కె సి రావు తెలిపారు.

# ప్రజల రక్షణే.... పోలీసుల కర్తవ్యంగా పని చేయాలి





## -బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):-ఇటీవల ట్రైనింగ్ పూర్తిచేసుకుని నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న పోలీస్ కానిస్టేబుల్ లు అంకితభావంతో తమ విధులను నిర్వర్తిస్తూ, ప్రజల రక్షణే పోలీసుల కర్తవ్యంగా పని చేయాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి రూరల్ సర్కిల్, బెల్లంపల్లి 1టౌన్ పోలీస్ స్టేషన్ లకు కేటాయించబడిన 26 మంది పోలీస్ కానిస్టేబుల్ లకు ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ లు విధులు నిర్వర్తించే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని, శాంతిభద్రతలు నిర్వహించడంలో తమదైన పాత్ర నిర్వహించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్, బెల్లంపల్లి 1టౌన్ సిఐ దేవయ్య, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్, తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్, నెన్నెల ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కోసం ఆవేదన

## -బిల్డింగ్ ఉన్నవారికి ఇచ్చారు
## -గవర్నమెంట్ జాబ్ ఉన్నవారికి ఇచ్చారు.
## -ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు.



సిరిసిల్ల డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా సిరిసిల్ల పట్టణంలో సర్దార్ నగర్ లో ఇంటి నెంబర్ 12 -9-113 ఇంటిలో అద్దెకు ఉంటున్న అద్దేపల్లి చెన్నకేశవరావు (నాయుడు) ఇద్దరు కొడుకులు ఇద్దరు కోడళ్ళు ఒక బిడ్డ భార్య సిరిసిల్ల పాత బస్టాండ్ లో చాయ్ బండి నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ కు అర్హుడు అని మంజూరు చేసి రషీద్ నెంబర్ 19091 రషీద్ నెంబర్ ఇచ్చారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన డ్రాలో పేరు తీయగా రెండో డ్రలో ఇస్తాము అన్నారు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేరు చెన్నకేశవ నాయుడు మాట్లాడుతూ జాగలు భూములు బంగ్లాలు ఉన్నవాళ్లకి డ్రాలో పేర్లు వచ్చాయి గవర్నమెంట్ ఉద్యోగాలు ఉన్న వారికి కూడా డ్రా లో పేర్లు వచ్చాయి అని చెప్పుకొచ్చారు కలెక్టర్ ఆఫీసులో ప్రజావాణిలో కూడా ఎన్నోసార్లు దరఖాస్తు ఇచ్చానని బాధితులు అని ఆవేదన పడుతున్న బాధితుడు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో యాక్సిడెంట్ కేసు నమోదు

ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్సిడెంట్ కేసు క్రైమ్ నెంబర్ 1532/2024 %ఖ/ం 106 (1) 125 (ఖ%) బి ఎన్ ఎస్ ఉప్పల్ పి ఎస్ ఉప్పల్ లో నమోదు చేయబడింది, ఆదివారం ఉదయము 10:00 గంటలకు షానగల అంజయ్య తండ్రి లేట్ కిస్తయ్య, వయస్సు 45, వృత్తి లేబర్, కుల బి సి -ఏ (మంగలి ప్) రెసిడెన్స్ స్ట్రీట్ నం. 08, సాయి వికాస్ స్కూల్ సమీపంలో, రామంతపూర్, ఎన్/ఓ పశ్చిమ వీ, నగరం ఎం, సూర్యపేట జిల్లా, ఫోన్ నంబర్ 9010941083, దీనిలో అతను 18 సంవత్సరాల క్రితం తన కుటుంబంతో కలిసి హైదరాబాద్కు వచ్చాడని, పై చిరునామాలో కూలీగా పనిచేస్తు అద్దెకు ఉంటున్నానని

## కస్తూర్బాలో ఆసక్తి ఉన్న వాచ్మెన్ ఉమెన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

వెల్దుర్తి డిసెంబర్ 01: తెలంగాణ పత్రిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వెల్దుర్తి లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ ఉమెన్ స్కావెంజర్ లకు పోస్టులు భర్తీకి వెల్దుర్తి మండల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడం అయినది ఆసక్తి ఉన్న మహిళలు తమ వివరాలు సమర్పించడానికి చివరి తేదీ ఈ నెల ఏడవ తేదీన అన్ని అర్హతలు తదితర వివరాల




కోసం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వెల్దుర్తి లో సంప్రదించగలరని వెల్దుర్తి కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## సహకారం సంఘం ఆధ్వర్యంలో రైతు పండుగ





భీమారం డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక ):రైతు పండుగ సందర్భంగా జిల్లా సహకార కార్యాలయము మంచిర్యాల నందు సహకార సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ గురించి, సంఘాల ద్వార రైతులకు చెల్లించిన రుణాల గురించి రైతు సంక్షేమ ప్రభుత్వమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార సిబ్బంది పాల్గున్నారు.

## హై స్కూల్లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

దుబ్బాక ప్రతినిధి,నవంబర్01(తెలంగాణ పత్రిక)ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనంలోకలుసుకున్నారు.తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 వరకు చదివిన 28 మంది పూర్వవిద్యార్థులు ఆదివారం దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ హై స్కూల్లో కలుసుకున్నారు.నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపిన రోజులను నెమరు వేసుకున్నారు. అప్పటి గురువులైన బాలకిష్టయ్య , లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సరళ టీచర్లను ఆహ్వానించి శాలువాతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈకార్యక్రమంలో 1994-95 బ్యాచ్ విద్యార్థులు తీపి రెడ్డి మధుసూదన్ రెడ్డి, పాపగారి శ్రీనివాస్,కండ్లకొయ్య యాదగిరి , తీపిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



## పంతు నాయక్ సేవలు చిరస్మరణీయం...

### - మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

ఆమనగల్లు డిసెంబరు 1(తెలంగాణ పత్రిక)ఆమనగల్ మాజీ ఎంపీపీ గిరిజనుల ముద్దుబిడ్డ పంతు నాయక్ సేవలు చిరస్మరణీయమని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. గిరిజన జాతి కోసం తన జాతి అభ్యున్నతి కోసం ఎంతగానో పోరాడిన మహనీయుడు పంతు నాయక్ అన్నారు. అలాంటి పంతు నాయక్ తమ మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోవచ్చు కానీ ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నాయని తెలిపారు. ఇవాళ ఆయన వర్ధంతి సందర్భంగా మైసిగండిలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్, పంతు



నాయక్ కుమారుడు భాస్కర్ నాయక్, నాయకులు కృష్ణ, గోపాల్, రాజ్ కుమార్, అంజి, జగన్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో జన కళ్యాణ్ దీవాస్ కార్యక్రమం

### -ముఖ్య అతిధిగా పాల్గొన్న బి ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు

అబ్దులపూర్ మెట్ డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు అబ్దులపూర్ మెట్టు మండలం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు నల్ల పరమేష్ అధ్యక్షతన ఆర్.కె నగర్,తట్టి అన్నారం వార్డ్ 16,17,18 లో జన కళ్యాణ్ దీవాస్,సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు మాట్లాడుతు జన కళ్యాణ్ దీవాస్,సభ్యత్వం నియోజకవర్గం వ్యాప్తంగా విజయవంతం చేయలన్నారు.తదినంతరం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు నల్ల పరమేష్,పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా గట్టు నర్సింహా కి ఆర్ కె నగర్ 17 వార్డ్ అధ్యక్షులుగా గుండెల సోమన్న కి నియామక పత్రాలు అందజేసారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగల క్రిష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్,అసెంబ్లీ కోశాధికారి బంగరిగళ్ళ మహేందర్,అబ్దులపూర్ మెట్టు మండల






అధ్యక్షులు అల్వాలా అజయ్,గట్టు నర్సింహా,సోమన్న,రవివర్మ,మహేష్,సుక్క చేర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచాల గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

మంచాల డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):-మంచాల మండలం మంచాల గ్రామంలోని మంచాల సూపర్ స్టార్స్ ఆర్గనైజర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మంచాల మాజీ ఎంపిటిసి సభ్యులు నరేందర్ రెడ్డి ఆదివారం రోజు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఇలాంటి శారీరక ఎదుగుదల తోడ్పడే క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ ముందుకు సాగాలని,ఈ సందర్భంగా యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల సురేష్,శ్రీశైలం యాదవ్,శివ మాధవ యాదవ్,గ్రామస్తులు



వినయ్,రాజేష్,యాదగిరి,మహేష్ క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహాగర్జన సభ కు తరిలిన భీమారం మాల నాయకులు

భీమారం డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలోని మాల సంఘం సభ్యులు ఆదివారం హైదరాబాద్ లో గల పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జన సభకు భీమారం మండలంలోని అన్నీ గ్రామాలకు చెందిన మాల సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా భీమారం మండల మాల సంఘం అధ్యక్షుడు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ, సుప్రీం కోర్ట్ నుంచి వెలువడిన తీర్పు తమ సంఘానికి మేలు చేసేలా లేదని తక్షణమే ఆ తీర్పు వెనక్కి తీసుకొని అన్నీ రంగాల్లో మాల సంఘానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నముల్ల, అశోక్ కందుగుల రమేష్, సూరమల్ల లచ్చయ్య, కందుకుల రాఘవులు, భీమారం, కొత్తపల్లి, దాంపూర్, మద్దికల్, నుండి పెద్ద ఎత్తున కుల సంఘం పెద్దలు, నాయకులు హైదరాబాదుకు తరలి



వెళ్లారు.

## మిట్ట ఆంజనేయ స్వామి ఆలయానికి సౌండ్ సెట్ వితరణ

పెబ్బేరు, నవంబర్,01( తెలంగాణ పత్రిక)పెబ్బేరు పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి ఆలయానికి పెబ్బేరుకు చెందిన స్వామి భక్తులు వల్లభ్ రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి యాభై వేల విలువ చేస్తే సౌండ్ సిస్టమ్ సెట్టును వితరణగా అందజేశారు. గత కొంత కాలంగా ఆలయంలో లేక భక్తులకు భక్తి గీతాలకు ఇబ్బందులు ఉండేవని ఆలయ అర్చకులు నవీన్ కుమార్ చార్యులు తెలిపారు. భక్తుల కోర్కెల మెరకు వల్లప్ రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి దంపతులు స్పందించి ఆలయానికి సౌండ్ సిస్టమ్ సెట్ వితరణ చేసినందుకు ఆలయ కమిటీ తరపున వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. కార్యక్రమంలో గౌని బూచరెడ్డి, లక్మికాంతా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బసాల వెంకటేశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి,



పురుషోత్తం రెడ్డి, మేకల ఎల్లయ్య, రాజశేఖర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతు సంబరాల

### -చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 01 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదు ఇప్పటివరకు నాలుగు విడతలలో మాఫీ చేసినప్పటికీ రుణమాఫీ అందరికీ వర్తించలేదు ఎలక్షన్లో సమయంలో పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్క రైతుకు మాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు నిబంధనల పేరిట చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏటువంటి నిబంధనలు పెట్టకుండా పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్క రైతుకు మాఫీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా కంటే రైతులకు బోనస్ మేలని చెప్పడం రైతు భరోసా ఎత్తి వేసే ప్రయత్నం చేస్తున్నారు ఇప్పటికి వానాకాలం రైతు భోరోసా కూడా ఇవ్వలేదు నిన్న జరిగినటువంటి రైతు పండుగ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా గురించి మాట్లాడకపోవడం ఇది నిజమనే సంకేతం ప్రజల్లోకి వెళుతుంది కౌలు రైతులకు ఎకరానికి 15000,రైతు కూలీలకు 12000 సంవత్సరానికి ఇస్తామని అమలు చేయలేదు భూమి లేని రైతులకు రైతు బీమా,అదేవిధంగా జాతీయ ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి



అనుసంధానం చేస్తామన్నారు నకిలీ విత్తనాలు,పురుగుమందుల విషయంలో నష్టపోయిన రైతులకు అమ్మిన వారి దగ్గర నుండి పరిహారం చెల్లించే విధంగా చేస్తామని అన్నారు అదేవిధంగా పోడు భూములకు మరియు అసైన్ భూములకు క్రయ,విక్రయాలు జరిగే విధంగా చేసి యాజమాన్య హక్కులు కల్పించే విధంగా చేస్తాం ధరణి పోర్టల్ రద్దుచేసి దాని స్థానంలో సరికొత్త రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు ధరణి వల్ల చాలామంది రైతులు నష్టపోయారని చేపిన సీఎం రేవంత్ రెడ్డి కొత్త చట్టం ఎందుకు తీసుకురావడం లేదు అదేవిధంగా పంటల బీమా పథకం పెట్టి ప్రేమియం కూడా ప్రభుత్వమే చెల్లించి నష్టపోయిన రైతులకు అందిస్తామన్న హామీ ఏమైంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోలేదు ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని చెప్పి.ఈ సంవత్సర కాలంలో ఎన్ని ఎకరాలకు నీరు అందించారో చెప్పాలి మరియు రైతు కమిషన్,నూతన వ్యవసాయ విధానం హామీ ఏమైంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ రైతుబిడ్డ డిక్లరేషన్ ఇచ్చిన ప్రతి ఒక్క హామిని నెరవేర్చాలి అలా చేయకుండా రైతు సంబరాల పేరిట ప్రజాధనాన్ని వృథా చేయవద్దని డిమాండ్ చేస్తున్నాను.

## ఎస్సీ వర్గీకరణ అంటే మాలలకు భయం ఎందుకు

### - వర్గీకరణకు వ్యతిరేకిస్తే మాలలు అంబేద్కర్ వారసులు ఎలా అవుతారు

### - షాద్ నగర్ నియోజకవర్గ దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ



తెలంగాణా పత్రిక షాద్ నగర్ డిసెంబర్ 2 ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చు అని ఆనాడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచారు అని షాద్నగర్ నియోజవర్గ దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ గుర్తు చేశారు. అసలు ఎస్సీ వర్గీకరణ అంటే మాల సోదరులకు భయం ఎందుకు సమాధానం చెప్పాలి అన్నారు.. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రకారంగా పెద్ద రాష్ట్రాలు చిన్న రాష్ట్రాలుగా విడిపోవచ్చునని ఆనాడే రాజ్యాంగంలో పొందు పరిచారు రాజ్యాంగం ప్రకారంగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా రాజ్యాంగంలో ఉన్నది అని తెలిసి కూడా.రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్న నా మాల సోదరులారా అంబేద్కర్ వారసులు ఎలా అవుతారు.. రాజ్యాంగం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాల పేర్లతో విద్యా రంగాలలో. ఉద్యోగారంగాలలో రాజకీయ రంగాలలో అనుభవిస్తూ 59 ఉపకులాల పేర్ల తో దోచుకొని అనుభవిస్తున్నారని గుర్తు చేశారు.. ఇది గమనించిన సుప్రీంకోర్టు న్యాయ వ్యవస్థ మాదిగలకు .మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల వారిగా అమలు చేసుకోవచ్చు అని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. ఉదాహరణకు ఒక తల్లికి నలుగురు కొడుకులు తల్లి చేసిన ఒక్క రొట్టె నలుగురు కొడుకు లారా సమానంగా తినండి అని చెప్పింది. . అందులో నలుగురిలో ఒక్కరు ఆ ముగ్గురి దగ్గర నుండి బలంగా ఉన్న అన్న తమ్ముళ్లలో ఒక్కడు . ప్రతిరోజు రోజు లాక్కొని మొత్తం తింటున్నాడు మిగిలిన ముగ్గురు అన్నదమ్ములు ఆకలితో బక్క చిక్కిపోయారు.. . ఆ తల్లి గమనించి నాలుగు భాగాలుగా విభజించి సమానంగా నలుగురు కొడుకులకు సమానంగా పెట్టింది అని గుర్తు చేశారు.. . నా మాల సోదరులు మరి మాకు ఒక్కరికే ఆ ఒక్క రొట్టె మాకే కావాలని అనుకున్న సంగతి కూడా గుర్తు చేశారు.. అందుకోసమే ఎస్సీ లో ఉన్న 59 ఉపక్కులాలకు సనంమానంగా ఎస్సీ రిజర్వేషన్లు పంచాలని ఉద్దేశంతో సుప్రీమ్ కోర్టు తీర్పునిచ్చిన సంగతి కూడా గుర్తు. ఎస్సీ వర్గీకరణకు ఎన్ని అడ్డ కాలు వేసిన ఎస్సీ వర్గీకరణ మాత్రం రాజ్యాంగం స్ఫూర్తితో. సుప్రీంకోర్టు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో పెడతారని మాదిగలకు పూర్తి నమ్మకం ఉందని . షాద్ నగర్ నియోజకవర్గం దళిత నేత ఎర్రోళ్ల జగన్ మాదిగ గుర్తు చేశారు.

## 2కె రన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు భాగంగా ఆదివారం జె ఎన్ ఎస్ స్టేడియం లో 2కె రన్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తో కలిసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏడాది ప్రజా పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించేందుకు ఈ విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి కీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాలు అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ తొమ్మిది రోజులు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆదివారం 2కె రన్ ప్రారంభించడం ద్వారా క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని



ప్రోత్సహించడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా తొమ్మిదిలో రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.డి.ఓ. అశోక్, డి.బ్ల్యూ.ఓ. జయంతి క్రీడాధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై అశోక్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక): మద్యం సేవించి వాహనాలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మన్మద్ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి విలువైన ప్రాణాలను కోల్పోవడంతో పాటు తమనే నమ్ముకున్న కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాహనదారులకు హెచ్చరించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని, అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు



పట్టుబడితే వాహన యజమానులపై కేసును నమోదు చేస్తామని తెలిపారు. విధిగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# అనుమానాస్పదంగా మహిళ మృతి...

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 1( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్డు లక్ష్మీ నగర్ లో నివాస ఉంటున్నటువంటి బత్తుల అనూష(30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది, అనూష మృతికి కారణం ఎవరనేది ఇంకా తెలియాల్సి ఉంది అక్కడి స్థానికులు భర్తపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# టేక్మాల్ లో ఘనంగా ప్రజాపాలన వారోత్సవాలు

**- విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**
**- పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ సుజాత.**
**- బహుమతులు అందజేసిన మండల విద్యాధికారి సుజాత**

టేక్మాల్ ప్రతినిధి డిసెంబర్ 01: తెలంగాణ పత్రిక ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కావస్తున్న శుభ సందర్భంగా తొమ్మిది రోజులపాటు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి సుజాత, మండల స్థాయి వ్యాసరచన పోటీ విజేతల కు ప్రథమ బహుమతి విజేత ఎస్ వి. శ్రీజ, 10 వ తరగతి తెలంగాణ మోడల్ స్కూల్, ద్వితీయ బహుమతి విజేత ఈయన 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కూసంగి, తృతీయ బహుమతి విజేత బి. సంగీత కస్తూర్బా గాంధీ పాఠశాల టేక్మాల్ , వ్యచారిసిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎంఈఓ సుజాత చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 40 పెంచి, కోట్ల రూపాయలతో పేద విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా



ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ఏర్పాటు చేస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అంటూ, పేద విద్యార్థిని విద్యార్థులు చదువులకు ఎంతో ప్రోత్సాహకాలు అందిస్తూ, గతం లాగా కాకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా చదువుకుని తమ అద్భుతమైన విద్యా భవిష్యత్తుకు బాటలు పరుచుకునే విధంగా చదువుకునే ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి చదువుకున్న పాఠశాలకు విద్యా బోధన నేర్పిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యతో పాటు ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విట్టల్ నాయక్, మండల విద్యాధికారి పి.సుజాత, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ బాలమణి, ఉపాధ్యాయులు సాంసన్ రెడ్డి, రమేష్ గౌడ్, మల్లికార్జున్, మౌలానా, సి ఆర్ పి సిబ్బంది శ్రీకాంత్ గౌడ్, ధర్మ నాయక్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మండలంలో ఎన్ కౌంటర్...

**- మొత్తం 7 మంది సభ్యులు**

తెలంగాణ పత్రిక డిశంబర్ 1,(ములుగుజిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం. చల్పక గ్రామ సరిహద్దులో భారీ ఎన్కౌంటర్ జరిగినది, ఇందులో ఏడుగురు మావోహిస్టులు చనిపోవడం జరిగింది, వారి పేర్లు .1,కుర్సం మంగు ఏ భద్రు ఏ పాపన్న %యూజవీ%, సెక్రటరీ.యెల్లందు - నర్సంపేట %ూజ, ూఖ%47 రైఫిల్2. ఈగోలపు మల్లయ్య ఏమధు, దేవీసీమ్, కార్యదర్శి ఏటూరునాగారం మహదేవ్‌పూర్ ఏసీ, ఏకే-47 రైఫిల్,3.ముస్సాకి దేవల్ ఏ కరుణాకర్,ఏసీమ్,4.ముస్సాకి జమున, ఏసీమ్,5.జైసింగ్, పార్టీ సభ్యుడు,6.కిషోర్, పార్టీ సభ్యుడు, 7.కామేష్, పార్టీ సభ్యుడు,జిల్లా యస్. పి, శభరీష్, ఓ. యస్ డి. రవిందర్, సి అర్ పి ఫ్ బేటాలియం సిబంది, పాల్గొని, చనిపోయిన, మావోహిస్టు లను గుర్తించి, ఏటూరు నాగారం ఏరియా హాస్పటలకు తరలించిన్నారు,





# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ యాదవ్ శ్రద్ధాంజలి పాటించారు

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక) ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఆదివారం సిఐటియు మండల పారిశుద్ధ కార్మికుల అధ్యక్షులు నారాపురం నరసయ్య ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ యాదవ్ ఆకస్మిక మృతి చెందడంతో శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు మౌనం పాటించారు. పరిశుద్ధ కార్మికులు నరేష్ ,దేవయ్య ,లక్ష్మి ,ఎల్లవ్వ పోశవ్వ, నరసవ్వ, బిక్షపతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బాల్య మిత్రులకు శాలువ సన్మానం...

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక, 1 డిసెంబర్ బాల్యమిత్రులకు 1991-1992 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వం ఫౌండేషన్ ఆధ్వర్యంలోఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో తోటి బాల్యమిత్రులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా విద్యా కమిటీ చైర్మన్ బచ్చు అశోక్, నిత్యాన్న సత్రం కోఆప్షన్ సభ్యులు, జిల్లా కార్యదర్శి తోట వేణుగోపాల్, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి చకిలం మధు, నూతనంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని అలాగే గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేటి సాయిలు తదితరుల ను ఫౌండేషన్ అధ్యక్షులు శనిగరపు బాలరాజు ఆధ్వర్యంలో బాల్యమిత్రులు శాలువాలతో సత్కరించి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు

# కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లలో పర్యటించిన రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

ఏటూరునాగారం డిసెంబర్1తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఏనుగుల రాకేష్ రెడ్డి కామెంట్స్:- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా విద్యా శాఖ మంత్రి లేరు. భవిష్యత్ తరాలకు పునాదులు వేసే విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి కి ఇంకా కొత్తగా ముఖ్యమంత్రి అయిన మురిపెం పోలేదు. పాలన పైన పట్టు కోల్పోయి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చెయ్యాలని కుట్ర చేస్తుంది. అందులో భాగంగానే నిరుపేద విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో వరుస మరణాలు, ఆహార విషతుల్యం జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుంది.చలికాలం పిల్లలకు దుప్పట్లు ఇవ్వాలన్న సోయి లేదు. అందుకే మా వంతుగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసాము.హాస్టల్ ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డార్మెటరీ లో విద్యార్థులు ప్రశాంతంగా నిద్రించే పరిస్థితి లేదు.డార్మెటరి, వంటశాలలు, మరుగుదొడ్లు మాత్రం హృదయవిదారకంగా ఉన్నాయ్.కెసిఆర్ నాయకత్వం లో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామన్న రేవంత్ రెడ్డి రాజకీయ పంతంతో విద్యార్థుల భవిష్యత్ తో ఆటలాడుతున్నాడు. తినే అన్నంలో పురుగుల వస్తున్నాయని చదువుకునే పిల్లలు పల్లెం లు పట్టుకొని రోడ్డెక్కి ఆర్తనాదాలు చేసే దుస్థితి దాపురించింది.దేశంలో ఎక్కడా లేని విధంగా పది నెలల్లోనే 49 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 1200 మందికి పైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవడం విచారకరం.రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలు పరిష్కారం చెయ్యాలి. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు తల్లిదండ్రులను



వదిలి హాస్టల్ లో ఉంటున్న పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన ప్రభుత్వ ఇంత కర్కశంగా వ్యవహరించడం దారుణం.తల్లి పాత్రలో ఉన్న జిల్లా మంత్రులు కొండా సురేఖ సీతక్క రాజకీయ ప్రకటనలు చేస్తూ పిల్లల, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నారు. బడే నాగజ్యోతి మాట్లాడుతూగిరిజన, ఆదివాసీ బిడ్డలు సొంత ఇల్లుగా భావించే ఆశ్రమ పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం పగబట్టింది. సీతక్క రాష్ట్రం మొత్తం తిరిగే సమయం ఉంది కానీ తనను గెలిపించుకున్న సొంత ములుగు లో గురుకుల లను సందర్శించె సమయం లేదు.హై క్వాలిటీ వీడియోల మీద దృష్టి పెట్టే మంత్రి సీతమ్మ మా ఆదివాసీ బిడ్డల జీవితాలను, కష్టాలను ప్రపంచానికి చూపించి తాను ఎమ్మెల్యే అయి మంత్రి కూడా అయింది. కానీ, మా అధివాసి ప్రాంతం ఏడాది అయినా ఎక్కడి గొంగడి అక్కడే ఉంది.కనీసం ఆశ్రమ పాఠశాలలను, గురుకులాలను అయినా బాగుచేసే దృష్టి లేదు.

# ఇంటి సామాను తరలింపు పేరుతో కలప, ఫర్నిచర్ అక్రమ రవాణా



**- గ్రామస్తుల అప్రమత్తతతో వాహనాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు**
**- అంతా సక్రమమే అంటున్న అటవీ శాఖ రేంజర్ అధికారి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక):- జిల్లాలోని నెన్నెల మండలానికి చెందిన లేడీ ఫారెస్ట్ బీట్ అధికారిని భర్త ఇంటి సామాను తరలింపు చేస్తూ, పాత సామాన్ల కింద కొత్తగా చేసిన టేకు ఫర్నిచర్‌ను దాచిపెట్టి, జిల్లాలోని ఆవుడం గ్రామం నుంచి గద్దె రాగిడికి తరలిస్తుండగా గ్రామస్తులు ఆ వాహనాన్ని అడ్డుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. సామాగ్రిని తరలిస్తున్న క్రమంలో జిల్లాలోని మందమర్రి మండలం మామిడి గట్టు మార్గమధ్యంలో గ్రామస్తులు తమ వంతు సామజిక బాధ్యతగా, అనుమానంతో వాహనాన్ని నిలిపి, వివరాలు అడగగా, వాహనంలో కొత్త టేకు వస్తువులు ఉన్నమాట నిజమే, కానీ వీటికి సంబంధిత ధ్రువపత్రాలు ఉన్నాయంటూ బుకాయించే ప్రయత్నం చేశారు. వారి మాటలకు అనుమానం వచ్చిన గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు, పాత్రికేయులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని, వాహనాన్ని తనిఖీ చేసి, దానిని స్వాధీనం చేసుకొని, వాహనాన్ని మంచిర్యాల పట్టణం హమాలివాడలో ఉన్న ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఫారెస్ట్ అధికారులు, ఇది అక్రమమైన రవాణాగా తేలితే వాహనాన్ని, కలపను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. అనంతరం రేంజర్ అధికారిని ఈ విషయమై సంప్రదించగా, అంత సక్రమంగా ఉందని తెలిపారు.



## ప్రజల అప్రమత్తతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట...

ప్రజలు అప్రమత్తంగా ఉండటం వలన అక్రమ రవాణా అడ్డుకట్ట వెయ్యవచ్చునని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అధికారులకు సమాచారం అందించడంలో స్థానికులు చురుకైన పాత్ర పోషించారని, ఇలాంటి చర్యలు కొనసాగి, ప్రకృతి సంపదను రక్షించడంలో అందరి సహకారం అవసరమని అధికారులు గ్రామస్తులను అభినందించారు.

## ప్రజల్లో తొలగని అనుమానం...

కలప అక్రమ రవాణా అనుమానంతో వాహనాన్ని ఆపి, ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పితే, అధికారులు అంతా సక్రమంగానే ఉందని చెప్పినప్పటికీ ప్రజల్లో నెలకొన్న అనుమానం ఇంకా తొలగిపోలేదు. గతంలో సదరు ఫారెస్ట్ అధికారిని స్థానికంగా విధులు నిర్వహించిన సమయంలో గ్రామస్తులను అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేసి, దొంగ కేసులు బనాయించిందని బాహాటంగానే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ పైఅధికారుల అండదండలతో ఆమె ఆడింది ఆట, పాడింది పాటగా కొనసాగిందని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఒకటే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు కావడంతో రవాణాలో ఏదైనా అక్రమం ఉన్న, వారిని వారు కాపాడుకుంటారని, గ్రామస్తులు గుసగుసలాడుకుంటున్నారు. ఏది ఏమైనా గ్రామస్తులు కలిసికట్టుగా ఉండి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేలా, ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు సహకారం అందిస్తే, ప్రకృతి సంపదను, ప్రజా సంపదను కాపాడిన వారమవుతారనడంలో ఎలాంటి సందేహం లేదు.

# బండతిమ్మాపూర్ కు నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ లీవర్ కోకాకోలా బేవరేజస్ కంపెనీ ప్రారంభోత్సవానికి సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ఆదివారం బండ తిమ్మాపూర్ కంపెనీలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై కంపెనీ ప్రతినిధులతో చర్చించారు.అలాగే పోలీస్ బందోబస్తు పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెలీప్యాడ్ ను పర్యవేక్షించారు. సీఎం పర్యటనకు నియోజకవర్గం



నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# చదువుతోనే ఎదుగుదల జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01: తెలంగాణ పత్రిక ప్రజా పాలన, ప్రజా విజయోత్సవం లో భాగంగా ఆదివారం మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరైనారు. వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. బుక్ ఫేర్ ను సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ. మనిషికి చదువు వల్లనే జ్ఞానం వస్తుందని, చదువుతూనే ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. క్రమశిక్షణ గల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండలన్నారు. అన్ని రకాల అవకాశాలు అందుపుచ్చుకొని ఉన్నత మార్గాలకు



వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.